# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

11.11.2025 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 138 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789




# ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు



## కారులో పేలుడు పదార్థాలను రిమోట్‌తో పేల్చివేత

### 8మంది మృతి.. పలువురికి గాయాలు

ఢిల్లీలో రెడ్ అలర్ట్ ప్రకటించిన పోలీసులు

ముమ్మరంగా గాలింపు చర్యలు

దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్ 1 వద్ద పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా 24 మంది గాయపడ్డారు.

4, 5

ఎర్రకోట వద్ద పేలుడు ఘటన ఆరా తీసిన ప్రధాన మోడీ

### అన్ని కోణాల్లో దర్యాప్తు సాగుతోంది

కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెల్లడి



### స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్

- గడువులోగా విచారించని స్పీకర్ గడ్డం ప్రసాద్
- మరోమారు సుప్రీం గడప తొక్కిన బీఆర్ఎస్

03



ఔషధ తయారీ సంస్థలకు

### కేంద్రం అల్టిమేటం

- కోల్డ్ రిఫ్ మరణాలతో కేంద్రం అప్రమత్తం
- జనవరి 1 నాటికి అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలని ఆదేశం

04




# నేడు జూబ్లీహిల్స్ పోలింగ్

## ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం

- పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
- పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది
- డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ

**హైదరాబాద్, నవంబర్ 10:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తైనట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. యూసఫ్‌గూడలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం డీఆర్‌సీ నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంల తరలింపు ప్రక్రియ సాగిందన్నారు. ఈ ఉప ఎన్నిక కోసం తొలిసారి డ్రోన్ల ద్వారా సెక్యూరిటీ మానిటరింగ్ చేయ-ంబోతున్నామని, అభ్యర్థులు ఎక్కువ ఉన్నందునే సాయంత్రం ఆరు గంటల దాకా పోలింగ్ పొడిగించామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నేడు (మంగళవారం) ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనున్నది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు ఉన్నారు.

మిగతా 2 లో

### మద్యం.. డబ్బుల పంపిణీ

- ఆధారాలతో ఈసీకి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్
- చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే హరీష్ రావు

03





# అందెశ్రీ అస్తమయం

## తిరిగిరాని లోకాలకు తెలంగాణ గొంతుక

- తెల్లవారుజామున అస్వస్థత..
- పీఎం, సీఎం సహా సినీ, రాజకీయ ప్రముఖుల సంతాపం
- కేసీఆర్, చంద్రబాబు విచారం
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు సీఎం ఆదేశం



03

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (64) కన్నుమూశారు. ఆయన హైదరాబాద్‌లోని నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అందెశ్రీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు ఆసుపత్రి నుంచి లాలాపేటలోని ఇంటికి తరలించారు. అనంతరం స్థానిక జీహెచ్‌ఎంసీ ఇండోర్ స్టేడియంలో అభిమానుల సందర్శనార్థం ఉంచారు. అందెశ్రీకి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దుతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో అధునాతనంగా రూపుదిద్దుకోబోతోందని అన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా ఆధునీకరణ పూర్తవుతుందన్నారు.

### అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

- శంషాబాద్ ఎయిర్‌పోర్టులా ఆధునీకరణ
- రూ.715 కోట్లతో రైల్వేస్టేషన్ పనులు
- 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఏర్పాటు
- ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

03

### ఢిల్లీ సమీపంలో భారీగా ఆయుధాల స్వాధీనం

- పలువురు ఉగ్రవాదుల అరెస్ట్.. వారిలో నలుగురు డాక్టర్లు

04





### యూపీ స్కూళ్లలో వందేమాతరం తప్పనిసరి

- పిల్లలకు దేశభక్తి అలవాటు చేయాలన్న యోగి

వివరాలు 3వ పేజీలో

### ప్రజా ప్రభుత్వంలో మైనార్టీలకు పెద్దపీట

- విద్యారంగానికి పునాదులు వేసిన మౌలానా
- ఆజాద్ జయంతి సందర్భంగా స్మరించుకున్న రేవంత్

03



(ఫైల్ ఫోటో)

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా...
2 కరీంనగర్ మంగళవారం 11 నవంబర్ 2025

# మాయమైన మనిషి అందెశ్రీ



## మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు

### అందెశ్రీ మృతిపై ప్రధాని మోడీ సంతాపం

**న్యూఢిల్లీ, నవంబర్ 10:** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంతాపం తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని స్పందిస్తూ.. అందెశ్రీ మృతి మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటన్నారు. ప్రజల పోరాటాలకు, ఆకాంక్షలకు అందెశ్రీ గొంతుకగా నిలిచారని అన్నారు. అందెశ్రీ కుటుంబసభ్యులకు, అభిమానులకు ప్రధాని మోడీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. 'అందెశ్రీ మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు. ఆయన ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఒక గొప్ప కవి, మేధావి అయిన ఆయన, ప్రజల పోరాటాలకు, ఆకాంక్షలకు, అకుంఠిత స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు. ఆయన పదాలకు హృదయాలను కదిలించే శక్తి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకం చేసే శక్తి, ప్రజల సాంఘిక హృదయస్పందనకు రూపం ఇచ్చే శక్తి ఉన్నాయి. ఆయన సామాజిక స్పృహను, సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన విధానం అద్వితీయం. వారి కుటుంబసభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఓం శాంతి' అంటూ ప్రధాన మోడీ తెలుగులో ట్వీట్ చేశారు. కాగా.. ప్రముఖ కవి అందెశ్రీ సోమవారం ఉదయం కన్నుమూశారు. ఇంట్లో కుప్పకూలి పడిపోయిన ఆయనను కుటుంబసభ్యులు గాంధీ ఆస్పత్రికి తరలించగా.. ఆయన అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. అందెశ్రీ మృతిపట్ల రాజకీయ నేతలు, సాహితీ వేత్తలు, ప్రముఖులు సంతాపం తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తదితరులు సంతాపం తెలియజేశారు.

## గ్రూప్-2 అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్

### నేటి నుంచి తెలుగువర్సిటీలో ప్రక్రియ

**హైదరాబాద్, నవంబర్ 10:** గ్రూప్-2 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాలను టీజీపీఎస్సీ పరిశీలించనుంది. మంగళవారం నుంచి హైదరాబాద్ నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనుంది. ఈ పక్రియ నవంబర్ 26 వరకు కొనసాగనుంది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరిశీలన జరుగనుందని టీజీపీఎస్సీ వెల్లడించింది. ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు 2 జిరాక్స్ సెట్లు కూడా తమతోపాటు తీసుకురావాల్సి ఉంటుంది. ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్ల జాబితాను టీజీపీఎస్సీ ఇప్పటికే లిలిలి.బిఋబఇ.ఐనీల.తిని వెబ్‌సైట్‌లో ఉంచింది. వెరిఫికేషన్‌కు ఏ రోజు, ఏ షెడ్యూల్‌లో హాజరు కావాలనే పూర్తి వివరాలను అందుబాటులో ఉంచినట్లు కమిషన్ కార్యదర్శి ప్రియాంక వెల్లడించారు. అభ్యర్థులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం హాజరు కావాలని సూచించారు. కాగా, కమిషన్ పేర్కొన్న తేదీలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకాని అభ్యర్థుల అభ్యర్థిత్వం తదుపరి పక్రియకు పరిగణించబడదని స్పష్టం చేశారు. వెరిఫికేషన్‌కు హాజరైన వారికి సంబంధించి ఏవైనా పెండింగ్‌లో ఉన్న పత్రాలు ఉంటే, వాటిని నవంబర్ 29(రిజర్వ్‌డే) 5గంటల తర్వాత అంగీకరించబడవని వెల్లడించారు.

## డీప్‌ఫేక్ సమస్యలపై సీజేఐ ఆందోళన

### అప్రమత్తంగా ఉండాలని న్యాయవాదులకు హెచ్చరిక



**న్యూఢిల్లీ, నవంబర్ 10:** ఆధునిక సాంకేతిక యుగంలో చాలా మంది డీప్‌ఫేక్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాయిస్ క్లోనింగ్, డీప్‌ఫేక్, చాట్‌బాట్ ఫిషింగ్ వంటి టూల్స్, యాప్స్‌ను ఉపయోగించి దీని ద్వారా సైబర్ నేరగాళ్లు తేలికగా మోసాలకు పాల్పడుతున్నారు. ఈ డీప్‌ఫేక్ ఫొటోలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ సైతం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏఐ దుర్వినియోగం న్యాయవ్యవస్థపై కూడా పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎందరో న్యాయమూర్తులు, న్యాయవాదుల మార్ఫింగ్ చిత్రాలు కూడా తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఏఐ దుర్వినియోగం విషయంలో న్యాయవాదులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాధారణ ఏఐకి, జెన్ ఏఐకి మధ్య చాలా వ్యత్యాసముందని..జెన్ ఏఐని న్యాయవ్యవస్థలోకి వస్తే అది ఉనికిలో లేని చట్టాలను కూడా రూపొందిస్తుందని న్యాయవాది కార్తికేయ రావల్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీని వల్ల న్యాయ వ్యవస్థలో అస్పష్టత నెలకొంటుందని.. కాబట్టి న్యాయ సంస్థలలో జనరేటివ్ ఏఐ వినియోగాన్ని నియంత్రించడానికి మార్గదర్శకాలను రూపొందించేలా ఆదేశాలు జారీ చేయాలని సుప్రీం కోర్టును కోరారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బి.ఆర్. గవాయ్ ధర్మాసనం సోషల్ మీడియాలో తమ డీప్ ఫేక్ ఫొటోలు కూడా ఉండడం చూసి ఆందోళనకు గురైనట్లు పేర్కొంది. ఈ కేసుపై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఏఐ అనేది మనిషి మెదడు లాగా ఆలోచించి, నేర్చుకుని, సమస్యలు పరిష్కరించే టెక్నాలజీ. కానీ జనరేటివ్ ఏఐ కేవలం మనం అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడమే కాకుండా కొత్త విషయాలను సృష్టిస్తుంది. దానికి ఒక్క మాట చెప్పగానే ఎటువంటి సమాచారం ఇవ్వకపోయినా కథలు రాస్తుంది. ఫొటోలు, వీడియోలు రూపొందిస్తుంది. పాటలు కంపోజ్ చేస్తుంది. ఎటువంటి కొత్త విషయాలనైనా సొంతంగా సృష్టించగలుగుతుంది.

- తిరిగిరాని లోకాలకు తెలంగాణ గొంతుక
- తెల్లవారు జామున కన్నుమూత
- రేవంత్, కేసీఆర్, చంద్రబాబు విచారం
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు సీఎం ఆదేశం





**హైదరాబాద్,నవంబర్10:** మనిషిన్నవాడు మాయమై పోయాడు. మానవ్వం ఉన్న చోటుకు తిరిగి రాకుండా పోయారు. పల్లె అన్నీ నేర్పిందన్న ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి లాలాగూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించింది. 1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో అంటే ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో ఉన్న రేబర్తిలో అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లన్న. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. 'మాయమై పోతున్నడమ్మ మనిషన్నవాడు' అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అశు కవిత్వం చెప్పడంలో దిట్ట అయిన అందెశ్రీ.. ప్రజాకవి, ప్రకృతి కవిగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ప్రజలను ఉత్తేజితులను చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'తోపాటు ఎన్నో పాటలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 2006లో గంగ సినిమాకు నంది పురస్కారం అందుకున్నారు. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కరం, లోక్‌నాయక్ పురస్కారం అందుకున్నారు.అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామన్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ సీఎం సంతాపం వ్యక్తం చేశారు. కవి,రచయిత అందెశ్రీ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అందెశ్రీ మృతి పట్ల స్పీకర్ ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతి పట్ల భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతిపట్ల భారత రాష్ట్ర సమితి నేతలు కేటీఆర్, హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీకి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

### ఆస్పత్రికి తీసుకుని వచ్చేసరికే మృతి..

కవి అందెశ్రీ రణపై గాంధీ వైద్యులు వివరణ ఇచ్చారు. అస్వస్థతకు గురైన ప్రముఖ కవి, రచయిత అందెశ్రీని సోమవారం ఉదయం 7.20 గంటలకు గాంధీ ఆసుపత్రికి తీసుకువచ్చారని వైద్యుడు సునీల్ కుమార్ తెలిపారు. అప్పటికే ఆయన గుండెపోటుతో చనిపోయారని చెప్పారు. 'మా దగ్గరికి వచ్చేటప్పటికే ఆయన చనిపోయి 5 లేదా 6 గంటలు అయినట్లు ఉంది. అందెశ్రీకి 15 సంవత్సరాలుగా రక్తపోటు ఉంది. దీనికి సంబంధించిన మందులను నెలరోజులుగా ఆయన వాడటం లేదని తెలిసింది. 3 రోజులుగా ఆయాసంతో బాధపడుతున్నారు. రాత్రి భోజనం చేశాక మామూలుగానే పడుకున్నారు. ఉదయం వెళ్లి చూస్తే కిందపడి ఉన్నారని కుటుంబ సభ్యులు చెప్పారని సునీల్ కుమార్ తెలిపారు.

### భౌతిక కాయం వద్ద కిషన్ రెడ్డి నివాళి

అందెశ్రీ మరణం తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి తీరని లోటని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీతో పాల్గొనే అవకాశం తనకు వచ్చిందని గుర్తుచేశారు. తనతో పాటు పోరుయాత్రలో చాలా సభల్లో ఆయన పాల్గొనేవారని చెప్పుకొచ్చారు. చాలాసార్లు తమ ఇంటికి వచ్చి సమకాలీన అంశాలు, రాజకీయాల పై చర్చించామని గుర్తుచేశారు. అలాగే అందెశ్రీ తనకు సలహాలు కూడా ఇచ్చేవారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అందెశ్రీ నివాసానికి కిషన్‌రెడ్డి వెళ్లి ఆయన పార్థివదేహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అందెశ్రీతో తనకు ఉన్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. 'మాయమైపోతున్నడమ్మ మనిషన్న వాడు, జయ జయహే తెలంగాణ' వంటి అద్భుతమైన పాటలను తెలంగాణ ఉద్యమ సమయంలో రాశారని పేర్కొన్నారు. అందెశ్రీ మృతిని తెలంగాణ సమాజం, కవులు, కళాకారులు జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పుకొచ్చారు. అనేక విషయాలను ముక్కుసూటిగా చెప్పే గొప్ప వ్యక్తిత్వం అందెశ్రీదని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నదులపై పరిశోధన చేసి పుస్తకం రాయాలనే సంకల్పంతో ఆయన అనేక పరిశోధనలు చేశారని వివరించారు. దురదృష్టవశాత్తూ ఆ పుస్తకం పూర్తి కాకుండానే వారు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంటే అందెశ్రీకి ఎంతో అభిమానం ఉందని తెలిపారు. చాలా పేదరికం నుంచి, గ్రామీణ ప్రాంతాల నుంచి ఆయన వచ్చారని వివరించారు.








# నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

**బీహార్‌లో రాహుల్ ఓట్ చోరీ పనిచేసేనా?**

- పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
- పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది
- డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ




**హైదరాబాద్, నవంబర్ 10:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు ఉన్నారు. 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నాలుగు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలింపు పక్రియ మొదలైంది. సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం కల్లా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు తరలించనున్నారు. 3 వేల మంది పోలింగ్ సిబ్బంది, 2 వేల మంది పోలీసులతో కలిపి మొత్తం 5 వేల మంది పోలీసులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విధుల్లో ఉన్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ఈసారి డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ జరుగనుంది. 103 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి.లయ్యాయి. సమస్యత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేయనున్నారు. 45 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 230 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేశారు. ఎంసీసీ నిబంధనలు అతిక్రమించిన 27 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. కాగా.. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉపఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపినాథ్ భార్య మాగంటి సునీత బరిలో ఉండగా.. కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పోటీలో ఉన్నారు. మూడు ప్రధాన పార్టీల నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎలాగైన ఉప ఎన్నికలో గెలవాలని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తీవ్రంగా కృషి చేశాయి. మరి జూబ్లీహిల్స్ ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారో చూడాలి.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం 11 నవంబర్ 2025 కరీంనగర్


# అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్



- శంషాబాద్ ఎయిర్‌పోర్టులా ఆధునీకరణ
- రూ.715 కోట్లతో రైల్వేస్టేషన్ పనులు
- 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఏర్పాటు
- ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం
- 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు
- ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 10:** శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దుతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో అధునాతనంగా రూపుదిద్దుకోబోఓతోందని అన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా ఆధునీకరణ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం.. మీడియాతో ఆయన మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను మెట్రో మార్గంతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. రూ.715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్నాయి. స్టేషన్‌ను 1.65 లక్షల చ.మీ మేర కొత్తగా నిర్మిస్తున్నాం. ఈ స్టేషన్‌కు నిత్యం 1.97లక్షల ప్రయాణికులు వస్తుంటారు. 2.70లక్షల మంది ప్రయాణికుల అవసరాలకు తగినట్లు నిర్మిస్తున్నాం. నడుస్తున్న రైళ్ల, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు చేయాల్సి వస్తోంది. ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఉంటాయి. రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆధునిక సికింద్రాబాద్ స్టేషన్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాంఅని కిషన్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పునర్నిర్మిస్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు. దక్షిణ భారత దేశంలోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఆయన పేర్కొంటూ.. అమృత్ భారత్ పథకం కింద రూ. 714 కోట్లతో ఈ స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నామని, ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 1,97,000 మంది ప్రయాణికులు రోజువారీగా ఈ స్టేషన్‌కు వస్తున్నారని, ప్రతి గంటకు సుమారు 23 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ.. పనుల వేగం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నూతన నిర్మాణాలలో భాగంగా సౌత్ మెయిన్ బిల్డింగ్, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, ట్రావెలర్ తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. సౌత్ సైడ్ బ్లాక్ నిర్మాణం రాబోయే నాలుగు నెలల్లో పూర్తి అవుతుందని, మొత్తం పునర్నిర్మాణ పనులను 13 నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ స్టేషన్‌ను 3 ఎకరాల విస్తీర్ణంలో 3 వేల మంది కూర్చునే విధంగా నిర్మిస్తున్నామని.. ఇది శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరిగా అత్యాధునికంగా ఉండనుందని ఆయన పేర్కొన్నారు. నవీకరించబడిన స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు అందుబాటులోకి రానున్నాయి. అంతేకాకుండా, రెండు సబ్ స్టేషన్లు, అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ సిస్టమ్, 5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్, 5 లక్షల లీటర్ల సీవేజ్ ట్రీట్‌మెంట్ ఎ÷-లాంట్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. రోజుకు 2,70,000 మంది ప్రయాణికులు వచ్చినా సేవలు అందించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

# జూబ్లీహిల్స్‌లో మద్యం.. డబ్బుల పంపిణీ

- ఆధారాలతో ఈసీకి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్
- చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, నవంబర్ 10:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా మద్యాన్ని ప్రవహింపజేస్తూ, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. లక్షకు పైగా చీరలు, మిక్సీ గ్రైండర్లను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. వీటన్నింటికీ సంబంధించిన ఫొటోలు, వీడియో ఆధారాలను ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించామని తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి డబ్బులు పంపిణీ చేయడంపై హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో సీఈవో సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంతమంది పోలీసులు, ఇతర అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారిపోయారని విమర్శించారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా జూబ్లీహిల్స్ ఓటర్లు తెలివైన వారు అని.. తగిన రీతిలో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని విషయాలను ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలను ఈసీకి అందజేసి.. ఆయా బూత్‌ల్లో కేంద్ర బలగాలను పెట్టాలని కోరామన్నారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లను నియమించి, లోపలికి వెళ్లే ఓటర్ల ఐడెంటిటీని గుర్తించాలని.. ఆ తర్వాతే వారిని పోలింగ్ బూత్‌లోకి అనుమతించాలని కోరామని తెలిపారు. ఓటర్ ఐడీ గుర్తించకుండా ఓటర్లను పోలింగ్ బూత్‌లకు పంపించకూడదని సూచించారు. మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఈసీని కోరామని హరీశ్‌రావు తెలిపారు. చాలావరకు ఫేక్ ఓటర్ ఐడీలను తయారుచేశారని.. దానికి సంబంధించిన వీడియోను ఎన్నికల ప్రధాన అధికారికి సమర్పించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం, ఫేఖ్ ఐడీ కార్డుల వివరాలను ఎలక్షన్ అబ్జర్వర్లకు కూడా అందజేశామని పేర్కొన్నారు. తొత్తులుగా మారిన అధికారులపై తప్పకుండా చర్యలు చేపడతామని సీఈవో హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేండ్లలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై రివ్యూ పెట్టలేదని.. ఇవాళ వాటిపై రివ్యూ పెట్టడం ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. మొదటి అసెంబ్లీలోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆయన గుర్తుచేశారు. వాళ్లు అధికారంలోకి వచ్చాక ఎన్నోసార్లు కేబినెట్ సమావేశం జరిగిందని.. అసెంబ్లీ జరిగిందని తెలిపారు. కానీ ఈ ఆరు గ్యారంటీలపై ఏనాడూ రివ్యూ చేయలేదని అన్నారు. ఇప్పుడు ఆరు గ్యారంటీలపై రివ్యూ చేయడం జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేయడం కోసమే అని అన్నారు. జూబ్లీహిల్స్‌లో ఓటమి భయంతోనే సీఎం రేవంత్ రెడ్డి మోకాళ్లపై తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దివాలాకోరు రాజకీయాలు ప్రజలకు అర్థమయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని డ్రామాలు ఆడినా కాంగ్రెస్‌ను ఓడించాలని జూబ్లీహిల్స్ ఓటర్లు ముందే నిర్ణయించుకున్నారని వ్యాఖ్యానించారు.

# ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు

- కారులో పేలుడు పదార్థాలను రిమోట్‌తో పేల్చివేత
- 8మంది మృతి.. పలువురికి గాయాలు
- ఢిల్లీలో రెడ్ అలర్ట్ ప్రకటించిన పోలీసులు
- ముమ్మరంగా గాలింపు చర్యలు



**న్యూఢిల్లీ, నవంబర్ 10:** దేశ రాజధాని దిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్ 1 వద్ద పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా 24 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. పేలుడు ధాటికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. సోమవారం సాయంత్రం 6.55 గంటలకు పేలుడు సమాచారం అందినట్లు అగ్నిమాపక శాఖ ప్రకటించింది. ప్రమాదం అనంతరం ఏడు అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. పేలుడు నేపథ్యంలో దిల్లీలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. దిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సహా క్లూస్ టీమ్ ఘటనా స్థలికి చేరుకున్నాయి. ప్రమాదం అనంతరం స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. పేలుడు ధాటికి చుట్టుపక్కనే ఉన్న పలు కార్లు, ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. కారులో ఉంచిన పేలుడు పదార్థాలను దూరం నుంచి ఎవరైనా రిమోట్ కంట్రోల్ సాయంతో పేల్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ప్రతి సోమవారం దిల్లీలోని పర్యాటక ప్రదేశాలు, మార్కెట్లకు సెలవు కావడంతో ప్రమాదం తీవ్రత తక్కువగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ పేలుడు జరిగినప్పుడు నేను గురుద్వారా వద్ద ఉన్నాను. భారీ శబ్దం వినిపించింది. అదేంటో మాకు అర్థంకాలేదు. అంత పెద్దగా వినిపించింది. ఆ వాహనానికి సమీపంలో ఉన్న మరికొన్ని వాహనాలూ పూర్తిగా దగ్ధమయ్యాయఅని ఓ ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. 7 ఫైరిరజన్ల సహాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఫోర్స్ కూడా ఘటనా స్థలికి చేరుకుంది. పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. దిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది.

# ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం

## గడువులోగా విచారించని స్పీకర్

## మరోమారు సుప్రీం గడప తొక్కిన బీఆర్ఎస్



**న్యూఢిల్లీ, నవంబర్ 10:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు చే సింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై జూలై 31న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని బీఆర్ఎస్ తన పిటిషన్‌లో గుర్తుచేసింది. అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. దీంతో ఇంకా ఫిరాయింపు నేతలు ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని చెప్పింది. అందుకే మరోసారి అత్యున్నత స్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పింది. ఈ విషయంలో ప్రొసీడింగ్స్ ఆలస్యం చేస్తే.. వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు గతంలోనే చెప్పిందని బీఆర్ఎస్ తెలిపింది. ఇంకా ప్రొసీడింగ్స్ ఎవిడెన్స్ స్టేజిలోనే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ తరఫు న్యాయవాదులు తెలిపారు. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి రిటైర్ అయ్యేంతవరకు ఈ పక్రియను సాగదీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ వాదనలు విన్న సీజేఐ.. నవంబర్ 24తో సుప్రీంకోర్టు ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. వచ్చే సోమవారం ఈ కేసు విచారణ జరుపుతామని తెలిపారు.

# యూపీ స్కూళ్లలో వందేమాతరం తప్పనిసరి

## పిల్లలకు దేశభక్తి అలవాటు చేయాలన్న యోగి




**లక్నో, నవంబర్ 10:** ఉత్తర్ ప్రదేశ్‌లో యోగి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో ఇకమీదట వందేమాతరం గేయాన్ని తప్పనిసరిగా ఆలపించాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ సోమవారం తెలిపారు. ఈ మేరకు గోరఖ్‌పుర్‌లో 'ఏక్తా యాత్ర పేరిట నిర్వహించిన సామూహిక వందేమాతరం కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ఇలా ప్రతీ పాఠశాలలో జాతీయ గేయాన్ని పాడటం ద్వారా.. పిల్లలకు చిన్ననాటి నుంచే దేశభక్తితో పాటు జాతీయ గేయంపై గౌరవభావం వంటివి అలవడతాయన్నారు. వందేమాతరంను వ్యతిరేకించే వారు దేశ ఐక్యత, సమగ్రతను అవమానించినట్టేనని ఈ సందర్భంగా యోగి అన్నారు. దేశంలో నివసించే ప్రతి పౌరుడూ విధేయతగా, ఐక్యత కోసం పనిచేయాలని కాంక్షిస్తున్నట్టు ఆయన చెప్పారు. కులం, ప్రాంతం, భాషల పేరుతో సమాజాన్ని విభజించే వంటి అంశాలను గుర్తించి ఎప్పటికప్పుడు వాటిని వ్యతిరేకించాలని యోగి సూచించారు. ఇలాంటి విభజనలు కొత్త జిన్నాలను సృష్టించే కుట్రలో భాగమని అని ఆయన చెప్పుకొచ్చారు. దేశంలో నూతన జిన్నాలకు తెరలేపకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ఎందరికో స్ఫూర్తి రగిలించిన 'వందేమాతరం' గేయాన్ని 1875 నవంబర్ 7న బంకిం చంద్ర ఛటర్జీ రచించారు. ఇది తొలిసారిగా 'ఆనంద్‌మఠ్' నవలలో ప్రచురితమైంది. ఈ గేయానికి 2025 నవంబర్ 7 నాటికి 150 వసంతాలు పూర్తయ్యాయి. దీనిని ఏడాది పాటు దేశవ్యాప్తంగా ఓ ప్రత్యేక కార్యక్రమంగా నిర్వహించాలని ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పీఎం నరేంద్రమోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. 'వందేమాతరం' అనే పదం ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడం సహా.. నూతన భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందని మోదీ పేర్కొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో మైనార్టీలకు పెద్దపీట

## విద్యారంగానికి పునాదులు వేసిన మౌలానా

## ఆజాద్ జయంతి సందర్భంగా స్మరించుకున్న రేవంత్



**హైదరాబాద్, నవంబర్ 10:** భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా పని చేసి దేశ విద్యా రంగానికి పునాదులు వేసిన ఘనత మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. మౌలానా జయంతి సందర్భంగా విద్యారంగ ప్రగతికి ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. మహనీయుడి జయంతి రోజునే నవంబరు 11న జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని చెప్పారు. సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్‌గా, వయోజన అక్షరాస్యత, సార్వత్రిక ప్రాథమిక విద్య, 14 సంవత్సరాల్లోపు బాలబాలికలందరికీ నిర్బంధ ఉచిత విద్య, వృత్తి శిక్షణలతో పాటు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు వంటి విభిన్న విధానాలతో దేశంలో విద్యారంగాభివృద్ధికి ఆజాద్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. మౌలానా ఆజాద్ స్ఫూర్తితో విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. అందులో భాగంగానే గ్రామీణ, నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన ఉచిత విద్య అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు వివరించారు. ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేశామని తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ఉపాధ్యాయులు, లెక్చర్ల నియామకంతో రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పాటుపడుతున్నామని పేర్కొన్నారు. జాతీయోద్యమంలో పాల్గొనడంతో పాటు అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షునిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించారని సీఎం కొనియాడారు. ఖిలాఫత్ ఉద్యమములో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకముగా పోరాడారని గుర్తు చేశారు. జాతీయోద్యమములో హిందూ ముస్లిం ఐక్యతను కోరుకొని దేశ విభజనను వ్యతిరేకించాడని తెలిపారు. స్వాతంత్ర్యం÷-ర అనంతరం మైనారిటీలకు గొంతుకగా నిలిచారని పేర్కొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలూ..






సంపాదకీయం

# బీహార్‌లో రాహుల్ ఓట్ చోరీ పనిచేసేనా?

బీహార్ ఎన్నికలు ఓ రకంగా బిజెపికన్నా రాహుల్‌కే ప్రతిష్టాత్మకంగా భావించాలి. ఓట్ చోరీ పేరుతో మన ఎన్నికల వ్యవస్థను అప్రతిష్టపాలు చేసిన వ్యక్తిగా రాహుల్ చరిత్రలో నిలిచపోయారు. ఆయన మోడీ పాలన పై చేస్తున్న విమర్శలను సహేతుకంగా తీసుకోవచ్చు. కానీ ఓట్ చోరీ పేరుతో వ్యవస్థను బద్నాం చేస్తూ వచ్చారు. ఆయన అమెరికా వెళ్లి వచ్చినప్పుడల్లా ఏదో అంశం మీద రచ్చచేస్తూనే ఉన్నారు. పంజాబ్‌లో రైతులను రెచ్చగొడుతూనే వచ్చారు. అధికార లేమితో కాంగ్రెస్ నానాయాగీ చేస్తోందని చెప్పుకోవచ్చు. అలాగే తమ యూపిఎ పాలనలో అక్రమాలపై నోరు మెదపడం లేదు. బీహార్‌లో కాంగ్రెస్ ఎన్నటికీ విజయం సాధించే అవకాశం లేదు. బీహార్‌లో తొలిద ముగిసింది. రెండోదశ మంగళవారం ఎన్నికలు జరుగబోతు న్నాయి. ఈ క్రమంలో తమదే అధికారం అని చెబుతున్న రాహుల్, ఓడిపోతే ఓట్‌చోరీతో మరింత యాగీ చేయాలన్న బలమైన వ్యూహంతో ఉన్నారు. ఇకపోతే ఇప్పటికే 9సార్లు సిఎంగా గెలిచిన నితీశ్ కుమార్‌కు ఓ రకంగా ఇవి చివరి ఎన్నికలని భావించాలి. గెలిస్తే పదోసారి సిఎంగా ప్రమాణం చేస్తారా లేదా అన్నది చూడాలి. 2020 అసెంబ్లీ ఎన్నికలలో జనతాదళ్ ఓట్ల వాటా 15 శాతంగా ఉన్నది. నితీశ్ మళ్లీ అధికారానికి రావడానికి ఇది విశేషంగా తోడ్పడింది. 2005 నుంచి ప్రతి ఎన్నికల్లోను రెండు వర్గాలు నితీశ్‌కు పూర్తి మద్దతునిస్తున్నాయి. మహిళలు, బాగా వెనుకబడిన కులాలవారు నితీశ్‌కు మద్దతునిస్తున్నారు. మహిళా ఓటర్ల శక్తిని జాతీయ రాజకీయ పక్షాలు కనుగొనక ముందే నితీశ్‌కుమార్ మహిళా ఓటర్ల ఆదరాభిమానాలను బాగా చూరగొన్నారు. మృదుభాషిగా పేరున్న నితీశ్ తన ప్రత్యర్థిగా మారిన స్నేహితుడు, పల్లెటూరి మనిషిలా వ్యవహరించే లాలూప్రసాద్‌కు పూర్తిగా భిన్నమైన వ్యక్తి. ఈ కారణంగానే మహిళా ఓటర్లను నితీశ్ ఆకట్టుకున్నారు. అచంచలమైన కుల సంబంధిత విధేయతలతో పాటు మహిళా ఓటర్ల మద్దతు నితీశ్ విజయాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. 2005లో నితీశ్ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు చదువుకుంటున్న బాలికలు అందరికీ ఉచిత సైకిళ్లు పంపిణీ చేశారు. ఆనాడు లబ్ది పొందిన బాలికలు ఇప్పుడు వయోజన ఓటర్లుగా ఉన్నారు. ఆ మహిళా ఓటర్లే నితీశ్ నాయకత్వానికి, అధికార ప్రాభవానికి వెన్నుదన్నుగా ఉన్నారని చెప్పకతప్పదు. ఈ కారణంగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నితీశ్‌ను ఎన్‌డిఎ పక్షాన ఉంచుకునేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. తనను వ్యతిరేకించిన వారిని క్షమించే అలవాటు లేని మోదీ, ఒకప్పుడు నితీశ్ తనను తీవ్రంగా వ్యతిరేకించారన్న వాస్తవాన్ని పూర్తిగా విస్మరించడం వెనక బీహార్ ప్రయోజనాలే ముఖ్యమని గుర్తించారని చెప్పకతప్పదు. బిహార్‌లో బీజేపీ ఎదుగుదలకు నితీశ్‌తో పొత్తు తప్పనిసరని ప్రధానమంత్రి గ్రహించారు. మరోమారు బీహార్‌లో ఎన్‌డిఎ విజయం సాధిస్తే.. సమీప భవిష్యత్తులో బిహార్‌లో కూడా ఏక్‌నాథ్ షిండే లాంటి తిరుగుబాటు సంభవించే అవకాశం లేకపోలేదు. అయినా ప్రస్తుతానికి మాత్రం బీజేపీ ఎన్నికల విజయాలకు నితీశ్‌కుమార్ ఆవశ్యకత అమితంగా ఉన్నది. లాలూప్రసాద్ యాదవ్‌తో ఉన్న రాజకీయ అనుబంధాన్ని తెగతెంపులు చేసుకుని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనత పార్టీతో నితీశ్ జతకట్టంలో ఆయన స్వార్థం కూడా ఉంది. నిరంతరాయంగా బీహార్ సిఎంగా నిలిచిపోవాలన్న ఆయన కాంక్షను కాదనలేం. రాజకీయ సౌలభ్యం కోసమే ఆయన మళ్లీ మోదీతో చేయి కలిపారు. అలాగని బీజేపీకి నితీశ్ కుమార్ పట్ల ప్రత్యేక ప్రేమ ఏమీ లేదు. 2013లో ప్రధానమంత్రి పదవికి అవసరమైన అర్హతలు నరేంద్ర మోదీకి లేనేలేవని తొట్టతొలుత నిరసన తెలిపిన నేత నితీశ్‌కుమార్. ఈ విషయాన్ని బీజేపీ మరచిపోయి ఉండదు. అయితే బిహార్‌లో ఎన్డీఏకు సమర్థంగా నేతృత్వం వహించగల నాయకుడు మరొకరు లేరన్న వాస్తవమూ బీజేపీకి బాగా తెలుసు. నితీశ్‌కు ప్రత్యామ్నాయంగా మరెవ్వరూ లేనందునే బీజేపీ ఆయనను ముఖ్యమంత్రిగా కొనసాగనిస్తోంది. వయసు మీదపడడంతో నితీశ్ కుమార్ కూడా తప్పిని పరిస్థితుల్లో మోదీయే సర్వం అయిన ఢిల్లీ దర్బార్‌కు విధేయుడుగా ఉంటూ వస్తున్నారు. అయితే మారుతున్న కలానుగుణంగా బిహార్ ఓటర్లలో అత్యధికులు సైతం మౌలిక మార్పులు కోరుకుంటున్నారు. మరి ప్రశాంత్ కిశోర్ నాయకత్వంలోని జన్ సురాజ్ పార్టీకి వారు ఓటు వేస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. తేజస్వి యాదవ్ కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. ఇకపోతే బీహార్ ఓటర్ల సవర్ణ రచ్చ కూడా చర్చకు దారితీస్తోంది. ఎంఐఎం కూడా ముస్లిం డామినేట్ ఉన్న ప్రాంతాల్లో బరిలోకి దిగింది. ఈ క్రమంలో బీహార్ ఎన్నికలు ఎవరికి మొగ్గు చూపుతాయి, ప్రజలు ఆలోచన ఏ విధంగా ఉందన్నది కూడా అంతుచిక్కడం లేదు. ఇప్పటికే బిహార్ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయడంలో నితీశ్ రికార్డు సృష్టించారు. ఇప్పటికి మొత్తం తొమ్మిది సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ బిహార్‌కు ఆయన నాయకత్వం తప్పనిసరి అని పలువురు, ముఖ్యంగా బీజేపీ భావిస్తోంది. ఐదు సంవత్సరాల క్రితం కొత్త తరం బిహారీ రాజకీయ నాయకుడు చిరాగ్ పాశ్వాన్‌ను ప్రోత్సహించడం ద్వారా నితీశ్ స్థాయిని తగ్గించేం దుకు బీజేపీ ప్రయత్నించింది. నితీశ్ ప్రాధాన్యాన్ని తగ్గించడం ద్వారా జనతాదళ్ (యునైటెడ్) పార్టీ ఓటర్లను తనవైపు తిప్పుకోవాలన్నది బీజేపీ ఎత్తుగడ. గత శాసనసభ ఎన్నికల్లో జనతాదళ్(యు) కేవలం 43 సీట్లు మాత్రమే కైవసం చేసుకోగా బీజేపీ 74 నియోజక వర్గాలలో జయపతాక నెగురవేసింది. అయినప్పటికీ నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించేందుకు బీజేపీ సంకోచించింది. తమ సొంత అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేసేందుకు సుముఖత చూపలేదు. నితీశ్ కుమార్ అపరచాణక్యుడు. బీజేపీ ఎత్తుగడలను అర్థం చేసుకు న్నారు. ఆ పార్టీతో పొత్తును కొనసాగించడం ప్రమాదకరమని భావించారు. మహారాష్ట్రలో శివసేనను నిలువు నా చీల్చివేసిన రీతిలో బిహార్‌లో తన పార్టీని బీజేపీ చీల్చకుండా ఉంటుందా అని నితీశ్ ఆలోచించారు. అందుకే బిజెపిని తన దగ్గరే పెట్టుకుని జాగ్రత్తగా ఉంటున్నారు. అయితే ఈసారి ఆయన పదోసారి సిఎంగా బాధ్యతలు స్వీకరిస్తారా లేదా అన్నది చూడాలి. ఈక్రమంలో తేజస్వీ యాదవ్ సిఎం కావడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు కాంగ్రెస్ ఘట్‌బంధన్ కలసివస్తుందా లేదా అన్నది చూడాలి. అలాగే రాహుల్ ఓట్‌చోరీ ఆరోపణలు ఏమేరకు ఫలితం ఇస్తుందో చూడాలి.

# ఢిల్లీ సమీపంలో భారీగా ఆయుధాల స్వాధీనం

- 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాల స్వాధీనం
- హర్యానాతో కలసి కాశ్మీర్ పోలీసుల ఆపరేషన్
- పలువురు ఉగ్రవాదుల అరెస్ట్.. వారిలో నలుగురు డాక్టర్లు



**న్యూఢిల్లీ, నవంబర్ 10:** దేశ రాజధాని ఢిల్లీ సమీపంలో ఉగ్రవాదులకు సంబంధించిన ఆయుధాలు భారీఎత్తున లభ్యమయ్యాయి. హరియాణాలోని ఫరీదాబాద్‌లో 350 కిలోల అమ్మోనియం నైట్రేట్ సంబంధిత పేలుడు పదార్థాలు, ఒక రైఫిల్ సహా 20 టైమర్లను స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక పోలీస్ కమిషనర్ సతేందర్ కుమార్ గుప్తా వెల్లడించారు. ఉగ్రనిరోధక చర్యల్లో జమ్మూకశ్మీర్ పోలీసులు భారీ విజయం సాధించారు. హరియాణా పోలీసులతో కలిసి నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ ఉగ్ర మాడ్యూల్ గుట్టురట్టు చేశారు. నిషేధిత జైషే మహమ్మద్, అన్సార్ ఘజ్‌వత్-ఉల్-హింద్ ఉగ్రసంస్థలతో సంబంధం ఉన్న 8మందిని అరెస్టు చేశారు. ఇందులో ముగ్గురు వైద్యులూ ఉన్నారు. ఈ క్రమంలోనే పెద్దఎత్తున ఆయుధాలు, మం దుగుండు సామగ్రితోపాటు 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. జమ్మూకశ్మీర్ పోలీసు ప్రతినిధి వెల్లడించిన వివరాల ప్రకారం..అక్టోబరు 19న శ్రీనగర్‌లోని బన్‌పొరా నౌగామ్ ప్రాంతంలో పోలీసులు, భద్రతాబలగాలను లక్ష్యంగా చేసుకుని.. జైషే మహమ్మద్ పోస్టర్లు వెలిశాయి. ఈ వ్యవహారంపై ఉపా చట్టంతోపాటు ఆయా చట్టాల కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా.. ఉగ్రవాద భావజాలం కలిగిన విద్యార్థులు, ప్రొఫెషనల్స్‌తో కూడిన ఓ ఉగ్రవ్యవస్థ వెలుగుచూసింది. ఈ బృందానికి పాకిస్థాన్, ఇతర దేశాల నుంచి పనిచేస్తున్న హ్యాండ్లర్లతో సంబంధాలున్నాయి. సామాజిక, ధార్మిక కార్యక్రమాల ముసుగులో అవసరమైన నిధులు సేకరించారు. వ్యక్తుల్లో తీవ్రవాద భావజాలాన్ని ప్రేరేపించి ఉగ్రసంస్థల్లో చేర్పించడం, లాజిస్టిక్స్ ఏర్పాటు, ఆయుధాలు, మందుగుండు సామగ్రితోపాటు ఐఈడీల తయారీకి అవసరమైన పదార్థాల సేకరణలో పాల్గొన్నట్లు గుర్తించాం. ఈ కార్యకలాపాల సమన్వయం కోసం నిందితులు ఎన్‌క్రిప్టెడ్ ఛానెళ్లను ఉపయోగించారని పోలీసు ప్రతినిధి వెల్లడించారు. ఉగ్ర పోస్టర్లు అంటించిన డాక్టర్‌ను విచారిస్తే భారీ ఆయుధ డంప్ వెలుగులోకి.. వచ్చింది. అరెస్టైన వైద్యుల్లో జమ్మూకశ్మీర్‌లోని కుల్గాంకు చెందిన డా.ఆదిల్, పుల్వామాకు చెందిన డా.ముజమ్మిల్ అహ్మద్, లఖ్‌నవూకు చెందిన డా.షాహీన్ ఉన్నారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో డా.ముజమ్మిల్ అహ్మద్ అద్దె నివాసంలో పోలీసులు భారీ ఎత్తున పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఇతడు అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయంలో బోధకుడిగా పనిచేస్తున్నాడు. శ్రీనగర్‌లో జైషే మమహ్మద్ పోస్టర్లు వేసిన కేసులోనూ వాంటెడ్‌గా ఉన్నాడు. ఇతడిని అరెస్టు చేసినట్లు అంతకుముందు ఫరీదాబాద్ కమిషనర్ సతేందర్ కుమార్ గుప్తా వెల్లడించారు. మరోవైపు.. షాహీన్ కారులో ఓ ఏకే-47 రైఫిల్ లభ్యమైంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా జమ్మూకశ్మీర్ లోని ఆయా ప్రాంతాలతోపాటు హరియాణాలోని ఫరీదాబాద్, ఉత్తర్‌ప్రదేశ్‌లోని సహారన్‌పుర్‌లో స్థానిక పోలీసులతో కలిసి సోదాలు నిర్వహించాం. ఈ క్రమంలోనే మరికొంతమంది నిందితుల పాత్ర బయటపడింది. వారినీ అరెస్టు చేస్తాం. ఇప్పటివరకు ఓ చైనీస్ స్టార్, బెరెట్టా పిస్టల్స్, ఏకే 56, ఏకే క్రింకోవ్ రైఫిళ్లు, 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాలు స్వాధీనం చేసుకున్నాం. నిధులకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని జమ్మూకశ్మీర్ పోలీసు ప్రతినిధి తెలిపారు. వీటితో పాటు మూడు మ్యాగజైన్లు, పిస్టల్, వాకీటాకీ సెట్‌ను స్వాధీనపరచుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. శ్రీనగర్‌లో అక్టోబర్ 27న జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు మద్దతుగా పలు పోస్టర్లు వెలిశాయి. వీటిని కశ్మీర్‌కు చెందిన వైద్యుడు ఆదిల్ అహ్మద్ రాథర్ వేసినట్టు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు పసిగట్టారు. సదరు వ్యక్తి ఉత్తర్ ప్రదేశ్ సహారాన్‌పుర్‌లోని ఓ ఆస్పత్రిలో వైద్యుడిగా సేవలందిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. అతణ్ని గతవారం అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. నిందితుడు గతేడాది అక్టోబర్ ముందు వరకూ అనంత్‌నాగ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో విధులు నిర్వర్తించాడని, అక్కడ అతని లాకర్‌ను తనిఖీ చేయగా ఒక రైఫిల్ దొరికిందని తెలిపారు. అతను ఇచ్చిన సమాచారం ప్రకారమే ఫరిదాబాద్‌లో ఈ రికవరీ జరిగినట్టు వెల్లడించారు. నిందితుడు రాథర్ చెప్పిన ప్రకారం.. ముజామ్మిల్ షకీల్ అనే మరో డాక్టర్ వద్ద కూడా పేలుడు పదార్థాలు, ఆయుధ సామాగ్రి నిల్వ ఉన్నట్టు తేలింది. దీంతో పుల్వామాకు చెందిన షీకల్‌నూ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇతడు ఫరిదాబాద్‌లోని ఆల్-ఫలాహ్ ఆస్పత్రిలో పనిచేస్తున్నాడు. ఈ ఘటనకు సంబంధించి ఓ మహిళా వైద్యురాలి కారులో ఒక రైఫిల్, పిస్టల్ బయటపడ్డాయి. ఆమె మందుగుండు సామాగ్రిని నిల్వచేసేందుకు వినియోగించిన కారును స్వాధీనం చేసుకున్న దర్యాప్తు అధికారులు.. ఆమెపై విచారణ చేపట్టారు.

# ఔషధ తయారీలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలు

## కోల్డ్ రిఫ్ మరణాలతో కేంద్రం అప్రమత్తం

## తయారీ కంపెనీలకు అల్టిమేటమ్

**న్యూఢిల్లీ, నవంబర్ 10:** జనవరి ఒకటి నాటికి అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలని ఔషధ తయారీ సంస్థలను కేంద్రం ఆదేశించింది. ఔషధ తయారీసంస్థలు.. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా కఠినమైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నట్లు నిర్ధరించుకోవాలి. 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్‌లో 20 మందికి పైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల ఆయా రాష్ట్రల్లో పలువురు చిన్నారులు మృతి చెందిన ఘటన కలకలం సృష్టించిన నేపథ్యంలో సోమవారం ఔషధ తయారీదారులకు కేంద్ర ప్రభుత్వం అల్టిమేటం ఇచ్చింది. లేకపోతే కంపెనీలు మూసుకోవాల్సిందేనని హెచ్చరించింది. ఈ మేరకు సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఆదేశాలు జారీచేసింది. జనవరి ఒకటి నాటికి ఔషధ తయారీసంస్థలు గ్లోబల్ గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్ కు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేసింది. ఈ తేదీలో ఎలాంటి పొడిగింపులు ఉండవని తేల్చిచెప్పింది. భారత్‌లో తయారైన కొన్ని దగ్గుమందుల వల్ల స్వదేశంతో పాటు విదేశాల్లో పిల్లల మరణాలు సంభవించిన సంగతి తెలిసిందే. భారత్ నుంచి ఎగుమతి అయిన ఈ మందుల వల్ల గాంబియా, ఉజ్బెకిస్థాన్, కామెరూన్ వంటి దేశాల్లో చిన్నారులు మృతి చెందిన ఘటనలు వెలుగుచూశాయి. ప్రభుత్వ నిబంధనల అమలులో నిర్లక్ష్యం, పాత తయారీ విధానాలు అనుసరిస్తోందంటూ భారత్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి వస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఈ దగ్గు మందును తమిళనాడు లోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా.. సిరప్‌లో 48.6 శాతం అత్యంత విషపూరితమైన డైఇథైలిన్ గ్లైకాల్ ఉందని తేలినట్లు విచారణాధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. దగ్గుమందు తయారీ విషయంలో సరైన పర్యవేక్షణ లేదని, సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో విషపూరితమైన సిరప్ మార్కెట్లోకి ప్రవేశించిందని, ఆ నిర్లక్ష్యం పిల్లల మరణాలకు దారితీసిందని దర్యాప్తులో భాగంగా గుర్తించారు. సరైన తయారీ పద్ధతులు అవలంబించడం లేదని, 300కు పైగా ఉల్లంఘనలను రికార్డు చేసినట్లు చెప్పారు. శ్రేసన్ ఫార్మా అనుమతులను తమిళనాడు ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే.

# మరోమారు పెరిగిన బంగారం ధరలు

## 24 క్యారెట్ల బంగారం ధర 1, 23, 220కి చేరిక

**హైదరాబాద్, నవంబర్ 10:** ఇటీవలి కాలంలో వరుసగా తగ్గుతూ వస్తున్న బంగారం ధర సోమవారం మళ్లీ పెరిగింది. తీసుకుంది. 10వతేదీ ఉదయం 9 గంటల తర్వాత బంగారం ధర భారీగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 23, 220కి చేరింది. గతంతో పోల్చుకుంటే దాదాపు రూ.1200 పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 11, 950కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే దాదాపు రూ.1100 పెరిగింది.ఇటీవల ధర బాగా తగ్గడంతో కొనుగోళ్లు పెరగడమే ఈ పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఇక, ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 23, 370కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 13, 100కి చేరుకుంది.ఇక వెండి ధరల్లో కూడా భారీ పెరుగుదల నమోదైంది. కేజీకి 2,500 రూపాయల మేర వెండి ధర పెరిగింది.




# 40 రోజుల పాటు నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు

## షట్‌డౌన్ నుంచి బయటపడే దశలో అమెరికా

**వాషింగ్టన్, నవంబర్ 10:** అమెరికాలో నెలకొన్న ప్రభుత్వ షట్‌డౌన్ మేఘాలు వీడిపోనున్నాయి. దీనికి అనుకూలంగా ఆ దేశ సెనెట్ ఓటింగ్ జరిగింది. కొందరు డెమోక్రాట్లు కూడా అనుకూలంగా ఓటు వేయడంతో 40 రోజుల పాటు నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు తిరిగి ప్రారంభం కానున్నాయి. అమెరికా ప్రభుత్వానికి నిధుల విడుదలకు సంబంధించిన బిల్లులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కాంగ్రెస్‌కు మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో మొదలైన షట్‌డౌన్ ఆదివారం నాటికి 40వ రోజుకు చేరుకుంది. దేశవ్యాప్తంగా విమాన సేవలకు అంతరాయం కలగడంతో ఈ ప్రతిష్టంభనను తొలగించడానికి సెనెటర్లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా షట్‌డౌన్ ముగించే దిశగా తొలిఅడుగు పడింది. ట్రంప్, రిపబ్లికన్లు ప్రతిపాదించిన ఓ డీల్‌కు కొందరు డెమోక్రాట్లు సానుకూలంగా స్పందించారు. చివరి నిమిషంలో టెక్సాస్ సెనెటర్ జాన్ కార్నిన్ ఓటుతో తీర్మానానికి అనుకూలంగా 60 ఓట్లు వచ్చాయి. సెనెట్‌లో రిపబ్లికన్ సభ్యుల సంఖ్య 53 కాగా.. డెమోక్రాట్ల సంఖ్య 45, ఇద్దరు స్వతంత్రులు ఉన్నారు. అక్కడ బిల్లు ఆమోదం పొందాలంటే 60 ఓట్లు రావాలి. ఇప్పుడు కనీసం ఎనిమిది మంది డెమోక్రాట్లు మద్దతు ఇచ్చారు. అమెరికాలో షట్‌డౌన్ మొదలైతే ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. 1981 నుంచి అక్కడి ప్రభుత్వం 15 సార్లు మూతపడింది. 2018-19 మధ్య దాదాపు 35 రోజులపాటు మూతపడగా.. అప్పటికి అదే సుదీర్ఘ షట్‌డౌన్. ట్రంప్ హయాంలో ప్రభుత్వ సేవలు నిలిచిపోవడం ఇది మూడోసారి. ఇప్పుడు తాజా షట్‌డౌన్‌కు తెరపడే దిశగా అడుగులు పడ్డాయి.

# దక్షిణాఫ్రికాలు జీ20 సదస్సు బహిష్కరణ

## అమెరికా ప్రకటనపై మండిపడ్డ సౌతాఫ్రికా ప్రభుత్వం

**వాషింగ్టన్, నవంబర్ 10:** దక్షిణాఫ్రికాలో నిర్వహించనున్న జీ20 సదస్సును బహిష్కరిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం సంచలనంగా మారింది. అమెరికా తరఫున ఒక్క అధికారి కూడా జీ20 సదస్సుకు హాజరు కాబోరని ట్రంప్ ప్రకటించడంపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం మండిపడింది. ట్రంప్, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో చేసిన విమర్శలపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం, పాలక పార్టీ ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. 'అమెరికా నాయకులు చేసిన ప్రకటనలు పూర్తిగా అవాస్తవాలు. వారిది సామ్రాజ్యవాద జోక్యం. దక్షిణాఫ్రికాలో జాతి వివక్ష లేదు. వర్ణవివక్ష సృష్టించిన అసమతుల్యతలను పరిష్కరించడానికే దక్షిణాఫ్రికా చట్టాలు పని చేస్తాయి. సామ్రాజ్యవాద సరసాలను మేము సరదాగా తీసుకోము. అమెరికా పాల్గొనకపోయినా సమ్మిట్ కొనసాగుతుంది. ట్రంప్ వాదనలు, కట్టుకథలను మేము తిరస్కరిస్తున్నాము. మా సార్వభౌమాధికారం పట్ల ట్రంప్ యంత్రాంగానికి ఎలాంటి గౌరవమూ లేదు. వారు మమ్మల్ని అమెరికా ఉపదేశం అని భావిస్తున్నారు' అంటూ ఏఎన్‌సీ సెక్రటరీ జనరల్ ఫికిలే ముబాలులా విమర్శించారు. క్షిణాఫ్రికా ప్రభుత్వం శ్వేత జాతి రైతులతో క్రూరంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన ట్రంప్ జీ20 శిఖరాగ్ర సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు (÷ూనీబీబిర ం÷బిసతిఇజీ ÷ుసబీపూ బబిజీబి।ప।నిబి). నవంబర్ 22-23 తేదీల్లో దక్షిణాఫ్రికా వేదికగా ఈ సదస్సు జరగబోతోంది. ఆఫ్రికానెర్ కమ్యూనిటీ (దక్షిణాఫ్రికాలోని శ్వేతజాతి రైతులు)పై హింస, దాడులు, భూములు, పొలాల స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్న వారికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం మద్దతు ఇస్తోందని ట్రంప్ ఆరోపించారు. అలాంటి దేశంలో జీ20 సదస్సు జరగడం అవమానకరమని, ఆ సదస్సుకు అమెరికా తరఫు నుంచి ఎవరూ హాజరుకాబోరని ట్రంప్ స్పష్టం చేశారు.

# మోకాళ్ల నొప్పులు ఉన్నవారు పాటించాల్సిన చిట్కాలు..

## తీసుకోవాల్సిన ఆహారాలు ఇవే..!



వయస్సు మీద పడుతున్న కొద్దీ శరీరంలో మినరల్స్ శాతం తగ్గుతుంది. ముఖ్యంగా క్యాల్షియం, ఫాస్ఫరస్, మాంగనీస్ వంటి మినరల్స్‌తోపాటు విటమిన్ డి కూడా తగ్గుతుంది. దీంతో సహజంగానే ఎముకలు బలహీనంగా మారుతాయి. దీని ప్రభావం మోకాళ్లలో, కీళ్లలో ముందుగా కనిపిస్తుంది. దీని వల్ల ఆయా భాగాల్లో నొప్పులు వస్తుంటాయి. అయితే వయస్సు మీద పడకపోయినా కొందరికి యుక్త వయస్సులో అయినా సరే పలు ఇతర కారణాల వల్ల మోకాళ్ల నొప్పులు వస్తుంటాయి. అలాగే ఆ ప్రాంతంలో వాపులు కూడా ఉంటాయి. సాధారణంగా మోకాళ్లలో ఉండే పలు రకాల ఎముకలు లేదా నాడులు, కండరాలకు దెబ్బలు తగలడం వల్ల మోకాళ్ల నొప్పులు వస్తుంటాయి. ఈ నొప్పులు అప్పటికప్పుడు రాకపోయినా తరువాత నెమ్మదిగా వచ్చి ఇబ్బందులకు గురి చేస్తాయి. అలాగే ఆస్టియో ఆర్థరైటిస్ లేదా ఆర్థరైటిస్ సమస్య ప్రారంభంలో ఉన్నా, గౌట్ ప్రారంభంలో ఉన్నా, పలు రకాల మందులను దీర్ఘకాలికంగా ఉపయోగిస్తున్నా, శారీరక శ్రమ లేదా వ్యాయామం ఎక్కువ సేపు చేసినా, గంటల తరబడి కూర్చుని ఉన్నా మోకాళ్ల నొప్పులు వస్తుంటాయి. ఈ నొప్పులను తగ్గించేందుకు పలు ఇంటి చిట్కాలు పనిచేస్తాయి. అలాగే పలు రకాల ఆహారాలను కూడా తీసుకోవాల్సి ఉంటుంది.

### చిట్కాలు..

మోకాళ్ల నొప్పులకు శొంఠి, జీలకర్ర, పుదీనా ఆకుల మిశ్రమం అద్భుతంగా పనిచేస్తుంది. వీటిని 30 గ్రాముల చొప్పున తీసుకోవాలి. మిరియాలను 15 గ్రాముల మోతాదులో తీసుకోవాల్సి ఉంటుంది. అన్నింటినీ కలిపి మెత్తగా నూరి పొడి చేయాలి. దీన్ని పూటకు అర టీస్పూన్ చొప్పున రోజుకు రెండు పూటలా అర కప్పు నీటిలో కలిపి తీసుకోవాలి. ఇలా చేస్తుంటే కీళ్ల నొప్పులు తగ్గిపోతాయి. అలాగే ఈ నొప్పులకు వెల్లుల్లి కూడా బాగానే పనిచేస్తుంది. వెల్లుల్లి రెబ్బలను రెండు తీసుకుని కాస్త దంచి ఒక టీస్పూన్ తేనెతో కలిపి తీసుకోవాలి. వెల్లుల్లి రెబ్బలను దంచి పాలలో వేసి మరిగించి ఆ పాలను కూడా తాగవచ్చు. ఇలా చేస్తున్నా కూడా మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అదేవిధంగా ఆముదం పప్పును తింటుండం వల్ల కూడా మోకాళ్ల నొప్పులు తగ్గిపోతాయి. ఆముదం పప్పును ఒక గింజతో మొదలు పెట్టి రోజుకు ఒక గింజ చొప్పున పెంచుతూ ఏడు రోజుల పాటు తినాలి. తరువాత ఎనిమిదో రోజు నుంచి ఒక్కో గింజను తగ్గించుకుంటూ తినాలి. ఇలా చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

### ఇవి కూడా అవసరమే..

గసగసాలను నీటిలో నానబెట్టి ఆ నీళ్లను తాగుతున్నా కూడా మోకాళ్ల నొప్పులు తగ్గిపోతాయి. అర టీస్పూన్ శొంఠి పొడి, ఒక టీస్పూన్ నువ్వుల పొడి, అర టీస్పూన్ బెల్లంలను కలిపి ముద్దగా నూరి దాన్ని రోజుకు రెండు సార్లు తీసుకోవాలి. అర కప్పు శొంఠి కషాయంలో రెండు టీస్పూన్ల ఆముదం కలిపి రెండు పూటలా తీసుకోవాలి. అలాగే లేత మునగ ఆకులను నెయ్యిలో వేయించి తింటున్నా కూడా ఈ సమస్య తగ్గుతుంది. ఈత వేర్లకు చెందిన బెరడును కషాయంగా చేసి తాగుతుండాలి. దీని వల్ల కూడా సమస్య తగ్గుతుంది. మోకాళ్ల నొప్పులు ఉన్నవారు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే ఆహారాలను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఇవి మనకు ఎక్కువగా చేపలు, అవిసె గింజలు, చియా విత్తనాలు, వాల్ నట్స్‌లో ఉంటాయి. కనుక ఈ ఆహారాలను తరచూ తినాలి. అలాగే వంటల్లో ఆలివ్ ఆయిల్‌ను ఎక్కువగా ఉపయోగించాలి.

### తీసుకోవాల్సిన ఆహారాలు..

మోకాళ్ల నొప్పులు తగ్గేందుకు గాను యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉండే ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గి మోకాళ్లపై భారాన్ని తగ్గించవచ్చు. దీంతో మోకాళ్ల నొప్పులు తగ్గిపోతాయి. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, చెర్రీలు, నారింజ, నిమ్మ, పాలకూర, బ్రోకలీ, క్యాప్సికం, చిలగడదుంపలు వంటి ఆహారాలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. అలాగే పసుపును రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. పసుపు కలిపిన గోరు వెచ్చని నీళ్లను తాగుతుండాలి. లేదా పసుపును పాలలో కలిపి తాగాలి. పసుపులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. అల్లం కూడా యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. కనుక రోజూ అల్లం రసం సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తూ ఆహారాలను తింటుంటే మోకాళ్ల నొప్పులను చాలా సులభంగా తగ్గించుకోవచ్చు.





# 12వేల మంది విద్యార్థుల ఫీజు కట్టిన కేంద్ర మంత్రి


## 'మోడీ గిఫ్ట్' పేరుతో చెల్లించిన బండి సంజయ్

### చెక్కు రూపంలో కలెక్టర్లకు అందించిన కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, సిద్దిపేట, హన్మకొండ జిల్లాల బీజేపీ నేతలు

**నేటి సాక్షి, కరీంనగర్:** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుకునే విద్యార్థులందరికీ పరీక్ష ఫీజు చెల్లించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 12వేల మంది విద్యార్థులు పదో తరగతి చదువుకుంటున్నారు. వీరిలో కరీంనగర్ జిల్లాలో 4,363, సిరిసిల్ల జిల్లాలో 3948, సిద్దిపేట జిల్లాలో 1013, జగిత్యాల జిల్లాలో 1434, హన్మకొండ జిల్లాలో 690 మంది విద్యార్థులున్నారు. వీరందరి పక్షాన పరీక్ష ఫీజు మొత్తాన్ని బండి సంజయ్ చెల్లించారు. కేంద్ర మంత్రి తరపున కరీంనగర్ జిల్లాలో చదివే విద్యార్థులు పరీక్ష ఫీజు మొత్తాన్ని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, బోయినపల్లి ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో పార్టీ నేతలు కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి చెక్ రూపంలో అందజేశారు. అలాగే సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపీ ఆధ్వర్యంలో జిల్లా నేతలు ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌ను కలిసి చెక్ అందజేశారు. సిద్దిపేట జిల్లా విద్యార్థుల పక్షాన బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, జగిత్యాల, హన్మకొండ జిల్లాల విద్యార్థుల పక్షాన ఆయా జిల్లాల బీజేపీ నేతలు ఆయా కలెక్టర్లను కూలిసి పరీక్ష ఫీజు మొత్తాన్ని చెక్ రూపంలో అందజేయడం గమనార్హం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారే కావడం, వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్ష ఫీజు కూడా చెల్లించలేకపోతున్నారని తెలుసుకున్న బండి సంజయ్ ఈ మేరకు తన వేతనం నుంచి ఆ మొత్తాన్ని చెల్లిస్తానని ఇటీవల ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాశారు. అనుకున్నట్లుగానే ఆ మొత్తాన్ని చెక్ రూపంలో అందజేశారు. అతి త్వరలోనే 'మోడీ గిఫ్ట్' పేరుతో సర్కారీ స్కూళ్లలో 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే 'మోడీ కిట్స్' పేరుతో 1 నుంచి 6వ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, జామెట్రీ బాక్స్, పెన్ను, పెన్సిళ్లు, స్టీల్ వాటర్ బాటిల్‌ను పంపిణీ చేయనున్నట్లు ఇప్పటికే బండి సంజయ్ ప్రకటించిన విషయం తెలిసిందే.

# సోంపు గింజలను అంత తేలిగ్గా తీసుకోకండి..

## అవి అందించే లాభాలు తెలిస్తే రోజూ తింటారు..!



భోజనం చేసిన అనంతరం కొందరికి సోంపు గింజలను తినే అలవాటు ఉంటుంది. హోటల్స్ లేదా రెస్టారెంట్లలో ఆహారం తిన్నప్పుడు కచ్చితంగా సోంపు గింజలను ఇస్తారు. వాటిని చాలా మంది ఇష్టంగా తింటారు. అయితే భోజనం చేసిన తరువాత సోంపు గింజలను తినడం వల్ల నోటి దుర్వాసన రాకుండా అడ్డుకోవడమే కాక ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అందుకనే చాలా మంది భోజనం చేసిన తరువాత ఈ గింజలను తింటుంటారు. అయితే వాస్తవానికి సోంపు గింజలు కేవలం ఇవే కాదు, ఇంకా మనకు అనేక లాభాలను అందిస్తాయి. అయితే ఇందుకు గాను సోంపు గింజలను రోజూ తినాల్సి ఉంటుంది. ముఖ్యంగా మధ్యాహ్నం, రాత్రి భోజనం చేసిన అనంతరం ఒక టీస్పూన్ మోతాదులో సోంపు గింజలను తింటుండాలి. దీని వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. ఇవి మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయం చేస్తాయి.

### జీర్ణ సమస్యలకు..

సోంపు గింజలను తినడం వల్ల కేవలం ఆహారం సులభంగా జీర్ణమై అజీర్తి తగ్గడమే కాదు, ఇతర జీర్ణ సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఈ గింజల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. కనుక వీటిని తింటుంటే జీర్ణాశయంలోని కండరాలు ప్రశాంతంగా మారుతాయి. దీంతో పొట్టలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ ఎప్పటికప్పుడు బయటకు వెళ్తుంది. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. కడుపు ఉబ్బరం తగ్గిపోతుంది. సోంపు గింజలను తినడం వల్ల జీర్ణ రసాలు సరిగ్గా ఉత్పత్తి అవుతాయి. ఎంజైమ్‌ల పనితీరు మెరుగు పడుతుంది. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. అలాగే ఆహారంలో ఉండే పోషకాలను సైతం శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఇక ఈ గింజలను రోజూ తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఈ గింజల్లో సహజసిద్ధమైన యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. కనుక వీటిని రోజూ తింటుంటే జీర్ణాశయం, పేగుల్లో ఉండే కండరాలు బలపడతాయి. దీంతో కడుపు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ (ఐబీఎస్) అనే సమస్య తగ్గిపోతుంది.

### గుండె ఆరోగ్యానికి..

సోంపు గింజలను తినడం వల్ల నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. సోంపు గింజల్లో పొటాషియం అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ గింజలను తింటుంటే శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమ స్థాయిలో ఉంటాయి. దీని వల్ల ద్రవాలు సమతుల్యం అవుతాయి. సోడియం స్థాయిలు తగ్గుతాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ గింజల్లో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. సోంపు గింజలను తినడం వల్ల పాలిఫినాల్స్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లను సమృద్ధిగా పొందవచ్చు. ఇవి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### రోగ నిరోధక వ్యవస్థకు..

ఈ గింజల్లో విటమిన్ సి కూడా అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. విటమిన్ సి వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని సంరక్షించి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. చర్మం పొడిబారకుండా మృదువుగా మారి తేమగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. సోంపు గింజల్లో ఐరన్ అధిక మొత్తంలో లభిస్తుంది. అలాగే కాపర్‌ను కూడా పొందవచ్చు. ఇవి రెండూ ఎర్ర రక్త కణాలు, హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీని వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. నీరసం, అలసట తగ్గుతాయి. ఇలా సోంపు గింజలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే రోజూ కచ్చితంగా ఈ గింజలను తినాల్సి ఉంటుంది.

# కడుపు నొప్పిని తగ్గించే అద్భుతమైన ఇంటి చిట్కాలు.. వీటిని పాటిస్తే చాలు..!



కడుపు నొప్పి అనేది సాధారణ సమస్యే. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. జీర్ణ సమస్యలు ఉన్నప్పుడు కొన్ని సార్లు పొట్టలో అసౌకర్యం ఏర్పడి నొప్పికి దారి తీస్తుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, గుండెల్లో మంట, వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటివి కడుపు నొప్పిని కలగజేస్తాయి. కొన్ని సార్లు అజీర్తి వల్ల కూడా కడుపు నొప్పి వస్తుంది. ఆహారం సరిగ్గా జీర్ణం అవకపోతే పొట్టలో గ్యాస్ తయారై కడుపు నొప్పిని సృష్టిస్తుంది. ఇక కొన్ని సార్లు ఫుడ్ పాయిజనింగ్ అవడం, కారం, మసాలాలు అధికంగా ఉండే ఆహారాలను ఎక్కువగా తినడం, కొన్ని రకాల మందులను వాడడం వల్ల కూడా కడుపు నొప్పి వస్తుంది. ఇది సాధారణ సమస్యే. కనుక దీనికి ఇంగ్లిష్ మెడిసిన్లను వాడాల్సిన పనిలేదు. పలు ఇంటి చిట్కాలను పాటిస్తూ పలు ఆహారాలను తీసుకుంటుంటే ఈ సమస్య సులభంగా తగ్గిపోతుంది. అలాగే జీర్ణ సమస్యల నుంచి సైతం బయట పడవచ్చు.

### అల్లం, పుదీనా ఆకులు..

కడుపు నొప్పిని తగ్గించడంలో అల్లం అద్భుతంగా పనిచేస్తుంది. ఒక పాత్రలో నీటిని తీసుకుని అందులో కొద్దిగా అల్లం వేసి బాగా మరిగించాలి. అనంతరం నీళ్లను వడకట్టి గోరు వెచ్చగా ఉండగానే తాగేయాలి. రుచి కోసం అందులో కాస్త తేనెను కలుపుకోవచ్చు. అలాగే పూటకు ఒకసారి ఒక టీస్పూన్ చొప్పున అల్లం రసాన్ని భోజనానికి ముందు రోజుకు మూడు పూటలా తాగాలి. ఇలా చేస్తున్నా కూడా కడుపు నొప్పిని తగ్గించుకోవచ్చు. అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కడుపు నొప్పిని తగ్గించి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే పుదీనా ఆకులు కూడా ఈ సమస్య నుంచి బయట పడేలా చేస్తాయి. కొన్ని పుదీనా ఆకులను తీసుకుని శుభ్రంగా కడిగి నేరుగా అలాగే తినేయాలి. లేదా ఆ ఆకులను నీటిలో వేసి మరిగించి అనంతరం ఆ నీళ్లను అయినా తాగవచ్చు. లేదా పుదీనా ఆకుల నుంచి రసం తీసి కూడా తాగవచ్చు. ఇలా చేస్తున్నా కూడా ఎంతగానో ఉపశమనం లభిస్తుంది.

### నిమ్మరసం, బేకింగ్ సోడా..

కడుపు నొప్పి సమస్య ఉన్నవారు నిమ్మరసం, బేకింగ్ సోడా మిశ్రమాన్ని ప్రయత్నించాలి. ఒక గ్లాస్ నీటిని తీసుకుని అందులో అర టీస్పూన్ నిమ్మరసం, ఒక టీస్పూన్ బేకింగ్ సోడాను వేసి బాగా కలిపి తాగాలి. దీని వల్ల పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. కడుపు నొప్పి తగ్గుతుంది. అలాగే దాల్చిన చెక్క పొడి కూడా ఈ సమస్యకు బాగానే పనిచేస్తుంది. ఇందుకు గాను ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో పావు టీస్పూన్ దాల్చిన చెక్క పొడిని కలిపి తాగాలి. లేదా దాల్చిన చెక్కను వేసి మరిగించిన నీళ్లను అయినా తాగవచ్చు. దీంతో ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. అలాగే భోజనం చేసిన తరువాత సోంపు గింజలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇవి అన్ని రకాల జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి. కడుపు నొప్పి నుంచి ఉపశమనం కలిగేలా చేస్తాయి.

### లవంగాలు, జీలకర్ర..

భోజనం చేసిన అనంతరం ఒకటి లేదా రెండు లవంగాలను నోట్లో వేసుకుని బాగా నమిలి మింగాలి. లవంగాల నుంచి వచ్చే రసాన్ని మింగాల్సి ఉంటుంది. దీని వల్ల కూడా సమస్య తగ్గుతుంది. అలాగే జీలకర్రను నీటిలో వేసి మరిగించి అనంతరం ఆ నీళ్లను వడకట్టి తాగుతుండాలి. ఈ చిట్కా కూడా అద్భుతంగా పనిచేస్తుంది. దీని వల్ల గ్యాస్, అజీర్తి తగ్గుతాయి. వాటి కారణంగా వచ్చిన కడుపు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అదేవిధంగా అంజీర్ పండ్లను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. వీటిల్లో ఉండే ఫైబర్ కడుపు నొప్పిని తగ్గించేందుకు సహాయం చేస్తుంది. జీర్ణ సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. కలబంద గుజ్జును తీసుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తుంటే కడుపు నొప్పి నుంచి సులభంగా బయట పడవచ్చు. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

# కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

- సరైన తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలి
- ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నేటి సాక్షి, ఎల్లారెడ్డిపేట:** కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాగట్లపల్లిలో ఐకేపీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఇన్‌చార్జి కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంత వరకు ఎంత ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్, నీటి, విద్యుత్ సరఫరా వసతి కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు





ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు.

### మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా?

ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి బోర్డుపై పేర్లు రాయించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని, విద్యార్థులతో నిత్యం చదివించడం, రాయించాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

ఎల్లారెడ్డిపేట మండలం సింగారంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఇన్‌చార్జి కలెక్టర్ పరిశీలించారు. ఇంటి నిర్మాణం, ప్రభుత్వ ఆర్థిక సహాయంపై ఆరా తీశారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇండ్ల నిర్మాణంపై అధికారులు అవగాహనా కల్పించి, పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఇన్‌చార్జి కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, నాయబ్ తహశీల్దార్ మురళి, ఎంపీఓ రాజు తదితరులున్నారు.

## వ్యాసరచన, క్విజ్ పోటీలు



**నేటి సాక్షి, సిరిసిల్ల:** సిరిసిల్ల జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో టీ-శాట్ తెలంగాణ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోతిలాల్ మాట్లాడుతూ పోటీ పరీక్షలపై అవగాహన, ఆసక్తిని కలిగించేందుకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభ పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో ఎంపికైన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. అంతకుముందు గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, మెమొంటోలను అందించారు. వ్యాసరచన పోటీలో రాచర్ల గొల్లపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ఎల్.త్రిపుర ప్రథమ బహుమతి గెలుచుకోగా, సిరిసిల్ల గర్ల్స్ పాఠశాలకు చెందిన ఎండీ సిద్ర ద్వితీయ, నేరెళ్ల పాఠశాలకు చెందిన జీ.సాయిచరణ్ తృతీయ బహుహతి అందుకున్నాడు.

## ఎల్ఓసీ మంజూరు



**నేటి సాక్షి, వేములవాడ:** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గానికి చెందిన పుష్పకు అత్యవసర చికిత్స అవసరం ఉందని తెలుసుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు. నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి రూ.2.75 లక్షల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేయించారు.

## బాల్య వివాహం అడ్డగింత



**నేటి సాక్షి, సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలోని బాబాజీ కాలనీలో జరగాల్సిన ఓ బాల్య వివాహాన్ని ఐసీడీఎస్, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు అడ్డుకున్నారు. పెళ్లి కూతురు మైనర్ అని ఫిర్యాదు అందడంతో అధికారులు ఈ చర్య తీసుకున్నట్లు పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే.. తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఇనుకొండ లక్ష్మణ్, రాజేశ్వరి దంపతుల కుమారుడికి వేములవాడలోని ఆర్అండ్ఆర్ కాలనీ చీర్లవంచ గ్రామానికి చెందిన మేకల రమేశ్, సమ్మవ్వల కూతు-రుతో సోమవారం వివాహం జరగాల్సి ఉంది. వివాహం మరికొద్ది సేపట్లో జరుగుతుందనగా ఓ అజ్ఞాత వ్యక్తి పెళ్లికూతురు మైనర్ అని చైల్డ్ వెల్ఫేర్ సెంటర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న అధికారులు వెంటనే అప్రమత్తమై, వివాహం జరుగుతున్న ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకొని నిలిపివేశారు. అలాగే ఫంక్షన్ హాల్‌కు సైతం తాళం వేశారు.

# ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో పెట్టొద్దు

### ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ప్రజావాణికి 86 దరఖాస్తులు



**నేటి సాక్షి, సిరిసిల్ల:** ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను పెండింగ్‌లో పెట్టవద్దని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీప్రృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇన్‌చార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 86 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు. రెవెన్యూకు 30, డీఆర్డీఓకు 14, హౌసింగ్‌కు 13, డీపీఓకు 8, ఎస్డీసీ, డీఎంహెచ్ఓ, ఉపాధి కల్పన అధికారికి మూడు చొప్పున, సెస్, డీఏఓకు 2 చొప్పున, డీసీఎస్ఓ, డీఈఓ, ఏడీ సర్వే, ఎక్సైజ్, జిల్లా రిజిస్ట్రార్, డీవీహెచ్ఓ, గిరిజన సంక్షేమ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు 1 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేశ్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలి

**నేటి సాక్షి, పటాన్ చెరు:** ప్రతిఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కార్తీక మాసాన్ని పురస్క రించుకొని సోమవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జేపీ కాలోనీ శ్రీ ఉమామహేశ్వర దేవాల యంలో ఏర్పాటు చేసిన లక్ష బిల్వార్చన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శివయ్య కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే పకడ్బందీగా చేయాలి



**నేటి సాక్షి, సిరిసిల్ల:** చిన్న నీటి పారుదల వనరుల సర్వే పకడ్బందీగా చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. చిన్న నీటి పారుదల వనరుల సర్వే పై డీఆర్డీఓ, వ్యవసాయ, ఈఈ పీఆర్, నీటి పారుదల శాఖ, సెస్, సీపీఓ తదితర శాఖల డిస్ట్రిక్ట్ లెవెల్ స్టీరింగ్ కమిటీ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని చిన్న నీటి పారుదల వనరుల సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు వేల హెక్టార్ల లోపు విస్తీర్ణం ఉన్న జల వనరుల సర్వే మొబైల్ అప్లికేషన్ ద్వారా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని వెల్లడించారు. ఛార్జ్ ఆఫీసర్ గా తహసిల్దార్, ఎంపీఎస్ఓ, నీటిపారుదల శాఖ ఏఈలు సూపర్వైజర్ గా ఉంటారని, జీపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఈఓలు ఎన్యూమరేటర్లుగా కొనసాగుతారని తెలిపారు. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు ఇతర జల వనరుల వివరాలు సేకరించడంపై అందరూ ఎన్యూమరేటర్లకు ఆయా తహసీల్ కార్యాలయాల్లో తహసీల్దార్, ఎంపీఎస్ఓ, నీటిపారుదల శాఖ ఏఈలు, ఎంపీడీఓలు ఈ సర్వేపై శనివారంలోగా శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ ఇతర శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన వివరాలను సర్వే చేస్తున్న అధికారులకు అందజేయాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, సీపీఓ శ్రీనివాసాచారి, డీఆర్డీఓ శేషాద్రి, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో ప్రభుత్వ పాఠశాలకు తాళం

**నేటి సాక్షి, సూర్యాపేట:** అద్దె చెల్లించలేదని భవన యజమాని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు తాళం వేశాడు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తిలక్ నగర్‌లో సోమవారం ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వం కొంతకాలంగా అద్దె చెల్లించడం లేదని చెల్లించేంత వరకూ తాళం తీసే ప్రసక్తే లేదని తెగేసి చెప్పి యజమాని అక్కడి నుంచి వెళ్లిపోయాడు. దీంతో పాఠశాలకు వచ్చిన విద్యార్థులు ఆరు బయట చెట్ల కింద కూర్చోవాల్సి వచ్చింది. ఈ ఘటనపై మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. పాఠశాలకు సొంత భవనం లేకపోవడంతో ప్రైవేట్ భవనంలో ఏర్పాటు చేశామన్నారు. బిల్లులు ఆగిన మాట వాస్తవమేనని, త్వరలోనే చెల్లిస్తామని తెలిపారు. ఇదే విషయాన్ని డీఈఓ దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారమయ్యే వరకూ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా సమీపంలోని హైస్కూల్ భవనంలో తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.





# 14నుండి టెస్ట్ సిరీస్ ప్రారంభం

**భారత్- దక్షిణాఫ్రికా మధ్య రెండు టెస్టులు... తిరిగి జట్టులోకి రానున్న రిషబ్ పంత్**

దక్షిణాఫ్రికా జట్టు భారతదేశ పర్యటనకు వస్తోంది. ఈ టూర్‌లో భారత్, దక్షిణాఫ్రికా మధ్య 2 టెస్టులు, 3 వన్డేలు, 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడనున్నారు. దక్షిణాఫ్రికా, భారత్ సిరీస్ శుక్రవారం, నవంబర్ 14 నుంచి ప్రారంభం కానుంది. ఇరు జట్ల మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ ఈ 14న ప్రారంభం కానుంది. భారత టెస్ట్ జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో గాయం నుంచి కోలుకున్న వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ తిరిగి జట్టులోకి రానున్నాడు. అంతకుముందు పంత్‌ను దక్షిణాఫ్రికా ఏతో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఏ జట్టుకు కెప్టెన్‌గా నియమించారు. పంత్ చేరికతో బ్యాటింగ్ మరింత పటిష్టం కానుంది. భారత్, దక్షిణాఫ్రికా మధ్య టెస్ట్ సిరీస్ నవంబర్ 14న ప్రారంభమై నవంబర్ 26 వరకు జరుగుతుంది. మొదటి టెస్ట్ మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్, రెండో మ్యాచ్ గౌహతిలో జరగనుంది. భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ నవంబర్ 14 నుంచి నవంబర్ 18 వరకు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నారు. భారత కాలమానం ప్రకారం ఈ టెస్ట్ మ్యాచ్ ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ టెస్ట్ సిరీస్‌లో రెండో మ్యాచ్ నవంబర్ 22 నుంచి నవంబర్ 26 వరకు గౌహతిలోని బర్సపరా స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు మొదలవుతుంది. భారత జట్టు ఓపెనింగ్ బాధ్యతలు మరోసారి యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ భుజాలపై పడనున్నాయి. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్స్ ఇటీవల అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. స్వదేశీ పరిస్థితులలో పరుగులు చేసిన అనుభవాన్ని కలిగి ఉన్నారు. ప్రారంభ ఇన్నింగ్స్ తర్వాత, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్, వైస్-కెప్టెన్ రిషబ్ పంత్ మిడిల్ ఆర్డర్‌కు స్థిరత్వంతోపాటు, దృఢత్వాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. కోల్‌కతా స్పిన్-ఫ్రెండ్లీ పిచ్‌లను పరిగణనలోకి తీసుకుంటే, ఈ బ్యాటింగ్ లైనప్ బాగా సమతుల్యంగా పరిగణిస్తున్నారు. వీరు ప్రత్యర్థి బౌలర్లకు సవాలుగా మారవచ్చు.

## కోచ్‌లు అప్‌డేట్ కావాలి: గౌతమ్ గంభీర్




ఓపెనర్లు మినహా బ్యాటింగ్ ఆర్డర్‌కు అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అన్నాడు. టీ20ల్లో ఎన్ని పరుగులు చేశామనేది ముఖ్యం కాదని, ఎంత ప్రభావం చూపించామనేదే కీలకమని చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ఐదు టీ20ల సిరీస్‌ను టీమిండియా 2-1తో కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ విజయం నేపథ్యంలో గంభీర్.. బీసీసీఐ టీవీతో మాట్లాడాడు. ప్రపంచకప్‌కు మూడు నెలల సమయం మాత్రమే ఉందని ఆటగాళ్లంతా సిద్దంగా ఉండాలని సూచించాడు. కాలంతో పాటు టీ20 క్రికెట్ కూడా మారుతుందని, కోచ్‌లు కూడా అప్‌డేట్ కావాలని అభిప్రాయపడ్డాడు.'శ్రీలంకలో నేను హెడ్ కోచ్‌గా బాధ్యతల చేపట్టిన తొలి రోజు నుంచి ఇప్పటి వరకు ఒకే ఐడియాలజీతో ఉన్నాను. ఈ విషయంలో ఎలాంటి మార్పు లేదు. ఓపెనర్లను మినహాయిస్తే.. బ్యాటింగ్ ఆర్డర్‌కు అంతగా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదు. ఓపెనర్లు మినహా మిగతా బ్యాటింగ్ లైనప్‌లో మార్పులు ఉంటాయి. ఎందుకంటే టీ20 క్రికెట్‌లో పరుగులు ఎన్ని చేశామనేది ముఖ్యం కాదు. ఎంత ప్రభావం చూపించామనేదే కీలకం.జనాలు కొన్నిసార్లు పరుగులు, ప్రభావాన్ని వేర్వేరుగా చూడలేరు. తప్పుగా లెక్కిస్తారు. టీ20ల్లో ఫలితం మనం చూపించే ప్రభావంపైనే ఆధారపడి ఉంటుంది. 120 బంతుల గేమ్‌లో ప్రతీ బంతిపై అత్యంత ప్రభావాన్ని చూపించాలి. అందుకే మేం తొలి రోజు నుంచే అందుకు తగిన బ్యాటింగ్ ఆర్డర్‌ను ఎంచుకున్నాం. ఈ ఆటను కూడా మేం అదే విధంగా ఆడాలనుకుంటున్నాం.టీ20ల్లో మేం సగటు, స్ట్రైక్‌రేట్‌ల గురించి ఆలోచిస్తూ ఆడాలనుకోవడం లేదు. ఏ పరిస్థితిలో ఏ ఆటగాడు ఎంత ప్రభావం చూపగలడనే దాని గురించే మేం ఆలోచిస్తున్నాం. ఇది ఈ జట్టుకు చాలా ముఖ్యమైనది. నా అభిప్రాయం ప్రకారం కాలంతో పాటు టీ20 క్రికెట్ మారుతుంది. కోచ్‌లు మారకపోతే ఆటలో వెనుకబడిపోతాం. టీ20 క్రికెట్‌లో మేం కాలానికి ముందే ఉండాలనుకుంటున్నాం. మా కుర్రాళ్లు ఈ ఆలోచనకు బాగా అలవాటు పడ్డారు. వారు ఈ స్ఫూర్తిని కొనసాగిస్తున్నారు.భారత జట్టులో అద్భుతమైన ఆల్‌రౌండర్లు ఉన్నారు. ఈ రకమైన స్పిన్ ఆల్‌రౌండర్ల లగ్జరీ ఏ జట్లకు ఉంది. విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు కొన్నిసార్లు పేస్ ఆల్‌రౌండర్ల లగ్జరీ మనకు దొరకదు. కానీ విదేశీ జట్లు మన దేశానికి వచ్చినప్పుడు అక్షర్, వాషింగ్టన్ సుందర్ వంటి ఆటగాళ్లు కీలకంగా మారుతారు. వారు బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ చేయగలరు. కేవలం బ్యాటర్‌గా కూడా జట్టులో కొనసాగగలరు. ఇది జట్టుకు కలిసొచ్చే అంశం. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్‌లో ఈ ఇద్దరూ చాలా కీలకమవుతారు. వారికి ఉన్న నైపుణ్యాలతో ఎలాంటి పరిస్థితుల్లోనైనా రాణించగలరు. ఈ కారణంతోనే వాషింగ్టన్ సుందర్‌కు గత 7-8 నెలలుగా జట్టులో అవకాశం ఇవ్వడం జరిగింది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఐదో స్థానంలో అక్షర్ పటేల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. బౌలింగ్‌లోనూ రాణించగలడు. పవర్ ప్లే, మిడిల్ ఓవర్లలో కూడా బౌలింగ్ చేస్తాడు. బౌలింగ్ ఆప్షన్స్ ఎక్కువగా ఉండటం ఎప్పుడూ మంచిదే. గతంలో చాలా సార్లు ఆరో బౌలింగ్ ఆప్షన్ గురించి ఎక్కువ చర్చ జరిగేది. కానీ ఇప్పుడు మాకు 7-8 బౌలింగ్ ఆప్షన్స్ ఉన్నాయి. ఇలాంటి ప్లేయర్లు ఉండటం జట్టుకు మంచిది. వారి సంఖ్య పెరుగుతూ ఉంటే భారత క్రికెట్‌కు తిరుగుండదు.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు.

# హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీ వదిలి బ్యాటింగ్, ఫీల్డింగ్‌పై దృష్టి పెట్టాలి

### మాజీ కెప్టెన్ శాంతా రంగస్వామి వివాదాస్పద వ్యాఖ్యలు



భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో టీమిండియా చరిత్ర సృష్టించింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి, తొలిసారిగా ఐసీసీ మహిళా వన్డే వరల్డ్ కప్ 2025 టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయాన్ని యావత్ దేశం సెలబ్రేట్ చేసుకుంటున్న తరుణంలో మాజీ కెప్టెన్ శాంతా రంగస్వామి చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి తెర తీశాయి. హర్మన్‌ప్రీత్ కౌర్ ఇకపై కెప్టెన్సీ వదిలి తన బ్యాటింగ్, ఫీల్డింగ్‌పై దృష్టి పెట్టాలని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐసీసీ మహిళా వన్డే ప్రపంచ కప్ 2025లో భారత్ విజయం సాధించిన తరువాత దేశమంతా ఆనందంలో మునిగి తేలుతోంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా జట్టును అభినందించారు. ఈ ఉత్సవాల మధ్యే, భారత మాజీ కెప్టెన్ శాంతా రంగస్వామి చేసిన ఒక వ్యాఖ్య సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. హర్మన్‌ప్రీత్ కౌర్ ఇప్పుడు కెప్టెన్సీని వదిలిపెట్టి, తన బ్యాటింగ్‌పై, ఫీల్డింగ్‌పై పూర్తిగా దృష్టి సారించాలని ఆమె సూచించారు. ఈ వ్యాఖ్యలు కొత్త చర్చకు దారి తీశాయి. శాంతా రంగస్వామి వ్యాఖ్యలపై మరో మాజీ భారత కెప్టెన్ అంజుమ్ చోప్రా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్‌డిటివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె తన అభిప్రాయాన్ని బలంగా వెల్లడించారు. “ప్రతి ప్రపంచ కప్ తరువాత ఇలాంటి వ్యాఖ్యలు రావడం సాధారణమైపోయింది. గత నాలుగైదు టోర్నమెంట్లు చూడండి, జట్టు ఓడిపోయినప్పుడు హర్మన్‌ను తొలగించాలని అంటారు. జట్టు గెలిచినప్పుడు కూడా హర్మన్‌ను తొలగించాలని అంటున్నారు” అని అంజుమ్ చోప్రా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రస్తుతం టీమిండియా విజయాన్ని సెలబ్రేట్ చేసుకునే సమయం ఇది అని, ఇలాంటి మాటలతో ఆటగాళ్ల కష్టాన్ని విస్మరించకూడదని అంజుమ్ అన్నారు. అందుకే, ఈ సమయంలో తాను దీనిపై ఎటువంటి వ్యాఖ్య చేయదల్చుకోలేదని, ఎందుకంటే అది భారత విజయాన్ని పాడుచేస్తుంది అని ఆమె పేర్కొన్నారు. హర్మన్‌ప్రీత్ కౌర్, అంజుమ్ చోప్రా మధ్య కేవలం సహచర క్రీడాకారిణి/సీనియర్ సంబంధం మాత్రమే కాదు, అంతకు మించి బలమైన అనుబంధం ఉంది. ప్రపంచ కప్ గెలిచిన తర్వాత కూడా హర్మన్‌ప్రీత్ తన కెరీర్ తొలి రోజుల్లో అంజుమ్ ఇచ్చిన మద్దతును బహిరంగంగా గుర్తు చేసుకున్నారు. 2007-08లో ముంబైలో జరిగిన ఛాలెంజర్ ట్రోఫీ టోర్నమెంట్‌లో అండర్-19 ప్లేయర్‌గా ఉన్న హర్మన్‌ప్రీత్ కౌర్ ఎంత శక్తివంతంగా బంతిని కొట్టగలదో అప్పుడే తాను చూశానని అంజుమ్ గుర్తు చేసుకున్నారు. “అప్పుడే హర్మన్ ఒక ప్రత్యేకమైన ప్రతిభావంతురాలని నేను గ్రహించాను” అని ఆమె అన్నారు. “హర్మన్ మ్యాచ్ విన్నర్ కాదని నేను ఒక్క క్షణం కూడా అనుకోలేదు. అందుకే నేను ఎప్పుడూ చెబుతూనే ఉంటాను, హర్మన్ మా కెప్టెన్ అయి ఉండాలి” అని అంజుమ్ చోప్రా గట్టిగా మద్దతు పలికారు.



## సన్ రైజర్స్‌లోకి రోహిత్ శర్మ..?

ఐపీఎల్ 2026 సందడి మరికొన్ని రోజుల్లో మొదలుకాబోతుంది. నవంబర్ 15లోపు అన్ని ఫ్రాంచైజీలు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను బీసీసీఐకి సమర్పించాలి. ఈ నేపథ్యంలో ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు.. ఇప్పుడు తమ టాప్ ప్లేయర్లను ఎక్స్ఛేంజ్ చేసుకోబోతున్నట్లు వస్తున్న వార్తలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈ ఒప్పందం జరిగితే ఇది ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత హై ప్రొఫైల్ ట్రేడ్ అవుతుందంటున్నారు క్రీడా నిపుణులు.ముంబై ఇండియన్స్ ప్లేయర్ రోహిత్ శర్మ హైదరాబాద్కు.. బదులుగా స్టార్ బ్యాట్స్‌మన్ ట్రావిస్ హెడ్ ముంబై ఇండియన్స్ కు మారబోతున్నట్లు నెట్టింట్లో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. అయితే ఈ విషయంపై ఇప్పటికైతే రెండు ఫ్రాంచైజీలు.. ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన జారీ చేయలేదు. అయితే ఇదంతా ‘ఎక్స్’లో ఇండియన్ క్రికెట్ అనే అకౌంట్ నుండి వచ్చిన పోస్ట్‌తో మొదలైంది. రోహిత్ శర్మ ఆధ్వర్యంలో ముంబై ఇండియన్స్ ఐపీఎల్‌లో ఐదుసార్లు టైటిల్స్‌ని గెలుచుకుంది. హిట్‌మ్యాన్ బ్యాటింగ్‌కు వెన్నెముక లాంటివాడు.. తనకున్న అనుభవంతో ఏ జట్టునైనా టాప్‌లో ఉంచుతాడు. రోహిత్ మరియు అభిషేక్ శర్మ కలిసి ఓపెనింగ్ చేస్తే ఐపీఎల్ రికార్డులు బద్దలవుతాయని చాలా మంది క్రికెట్ ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ముంబై ఫ్యాన్స్ మాత్రం.. రోహిత్ శర్మ హైదరాబాద్ కి వెళ్తే అది తమకు పెద్ద నష్టమని బాధపడుతున్నారు. అయితే ట్రావిస్ హెడ్ కూడా చాలా దూకుడుగా ఆడగల సమర్థుడు. 2023 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్‌పై చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన హెడ్.. హైదరాబాద్ తరపున కూడా గత సీజన్‌లో బలమైన ప్రదర్శన ఇచ్చాడు. ఇక ఈ ఒప్పందం జరిగితే ట్రావిస్ హెడ్ ముంబై తదుపరి కెప్టెన్ కావొచ్చని కొంతమంది అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ట్రేడ్ చేస్తే రోహిత్ శర్మ అనుభవం, అభిషేక్ శర్మ దూకుడు కలిపి బలమైన ఓపెనింగ్ లైనప్‌ను తయారు చేసుకోవచ్చని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పటికే ఐపీఎల్ అభిమానులు డిసెంబర్ మినీ వేలం మరియు ట్రేడ్ విండో ప్రకటనల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి ఎక్స్ఛేంజ్ పుకార్లు నిజమవుతాయా లేదా కేవలం ఊహలేనా అనేది త్వరలోనే తెలియనుంది. ఐపీఎల్ 2026కి ముందు ఈ డ్రామా అభిమానుల్ని మరింత ఆకట్టుకుంటోంది.

## రిటైన్, రిలీజ్ లిస్ట్‌లపై ఫోకస్ పెట్టిన సన్‌రైజర్స్

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తీవ్రంగా నిరాశపర్చింది. వై నాట్ 300 అంటూ భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఆరెంజ్ ఆర్మీ కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండానే ఇంటి దారిపట్టింది. తమకే సాధ్యమైన విధ్వంసకర బ్యాటింగ్‌తో ఈ సీజన్‌ను ప్రారంభించిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. అనూహ్యంగా వరుస పరాజయాలతో చతికిలపడింది. చివర్లో పుంజుకొని హ్యాట్రిక్ విజయం సాధించినా టోర్నీలో ముందుడుగు వేయలేకపోయింది. మొత్తం 14 మ్యాచ్‌ల్లో 6 గెలవడంతో పాటు ఓ మ్యాచ్ రద్దవ్వడంతో 13 పాయింట్స్ సొంతం చేసుకొని 6వ స్థానంతో సరిపెట్టుకుంది. మహమ్మద్ షమీ, నితీష్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్, ట్రావిస్ హెడ్, ప్యాట్ కమిన్స్, జీషన్ అన్సారీలు తీవ్రంగా నిరాశపర్చారు. ముఖ్యంగా మహమ్మద్ షమీ, నితీష్ కుమార్ రెడ్డి, జీషన్ అన్సారీల వైఫల్యం సన్‌రైజర్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. డిసెంబర్ చివరి వారంలో ఐపీఎల్ 2026 సీజన్‌కు సంబంధించిన మినీ వేలం జరగనుంది. నవంబర్ 15లోపు రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాలను ఫ్రాంచైజీలు ప్రకటించాల్సి ఉంటుంది.ఈ క్రమంలోనే ఫ్రాంచైజీలు తమ రిటైన్, రిలీజ్ లిస్ట్‌లపై ఫోకస్ పెట్టాయి. జట్టుకు భారంగా మారిన ఆటగాళ్లను వదులుకునేందుకు సిద్ధమయ్యాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ కూడా తమకు భారంగా మారిన ఆటగాళ్లను వదిలేసే ఆటగాళ్లను వదిలేయనుంది. ముఖ్యంగా టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీతో పాటు అభినవ్ మనోహర్, జీషన్ అన్సారీ, రాహుల్ చాహర్, ఆడమ్ జంపాలను సన్‌రైజర్స్ వదులుకునే ఛాన్స్ ఉంది. ఈ ఐదుగురు ఆటగాళ్లు జట్టుకు భారంగా మారారు. రూ. 10 కోట్లు పెట్టిన కొన్న మహమ్మద్ షమీ కనీసం 10 వికెట్లు కూడా తీయలేదు. 9 మ్యాచ్‌లు ఆడి 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. రూ. 3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన రాహుల్ చాహర్, రూ. 2.40 కోట్లకు తీసుకున్న ఆడమ్ జంపాలు కూడా జట్టు అంచనాలను అందుకోలేకపోయారు. ఆడమ్ జంపా ఆరంభంలోనే గాయంతో ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. రెండు మ్యాచ్‌లు ఆడి రెండే వికెట్లు తీసాడు. పేలవ ఫామ్‌తో రాహుల్ చాహర్‌కు తుది జట్టులో ఎక్కువ అవకాశాలు రాలేదు. ఒకే ఒక్క మ్యాచ్ ఆడి ఒకే ఓవర్ బౌలింగ్ చేశాడు. జీషన్ అన్సారీ తన తొలి మ్యాచ్‌లోనే మూడు వికెట్లు తీసి సంచలన ప్రదర్శన కనబర్చినా.. ఆ తర్వాత ఆ జోరు కొనసాగించలేకపోయాడు. రూ.3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన అభినవ్ మనోహర్ కూడా తీవ్రంగా నిరాశర్చాడు. 8 మ్యాచ్‌ల్లో 12.20 స్ట్రైక్‌రేట్‌తో 61 పరుగులు చేశాడు

**సన్‌రైజర్స్ హైదరాబాద్ వదిలేసే ఆటగాళ్ల జాబితా:**

మహమ్మద్ షమీ(రూ.10 కోట్లు), రాహుల్ చాహర్(రూ.3.20 కోట్లు), ఆడమ్ జంపా(రూ.2.4 కోట్లు), జీషన్ అన్సారీ(రూ.40 లక్షలు), అభినవ్ మనోహర్(రూ.3.20 కోట్లు)

**సన్‌రైజర్స్ రిటైన్ చేసుకునే జాబితా ఇదే:**

హెన్రీచ్ క్లాసెన్(రూ. 23 కోట్లు), ప్యాట్ కమిన్స్(రూ. 18 కోట్లు), ట్రావిస్ హెడ్(రూ. 14 కోట్లు), అభిషేక్ శర్మ(రూ.14 కోట్లు), నితీష్ కుమార్ రెడ్డి(రూ.6 కోట్లు), హర్షల్ పటేల్ (రూ. 8 కోట్లు), ఇషాన్ కిషన్ (రూ. 11.25 కోట్లు), సిమర్‌జీత్ సింగ్ (రూ. 1.50 కోట్లు), అథర్వ టైడ్ (రూ.30 లక్షలు), జయదేవ్ ఉనాద్కత్(రూ.1 కోటి), కమిందు మెండీస్(రూ.75 లక్షలు), అనికేత్ వర్మ(రూ.30 లక్షలు), బ్రైడన్ కార్స్(రూ. కోటి), అనికేత్ వర్మ(రూ. 30 లక్షలు), ఇషాన్ మలింగా(రూ. 1.20 కోట్లు), సచిన్ బేబీ (రూ. 30 లక్షలు)

# C.I.N.E.M.A.



# మీ ఆతిథ్యం అదుర్స్

## ప్రభాస్‌కు ఇమాన్వీ కితాబు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఆతిథ్యం ఎలా ఉంటుందో అభిమానులు, మూవీ లవర్స్‌కు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు ప్రభాస్ ఇంటి భోజనం ఎంత ప్రత్యేకమో పలు సందర్భాల్లో షేర్ చేసుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని స్వీకరించిన వారిలో తాజాగా అతడి కోస్టార్ ఇమాన్వీ కూడా చేరిపోయింది. ప్రభాస్, ఇమాన్వీ కాంబినేషన్‌లో ఫౌజీ సినిమా వస్తోన్న విషయం తెలిసిందే. ఫౌజీ మూవీ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. షూటింగ్ బ్రేక్ టైంలో ఇమాన్వీ ప్రభాస్ ఇంట్లో పసందైన భోజనాన్ని రుచి చూసింది. సర్‌ప్రైజింగ్‌గా, సంతోషంగా అనిపించింది.. మీ ఆతిథ్యానికి నా మనస్సు, పొట్ట నిండుగా మారిపోయాయి. ప్రభాస్ గారు మీ ఆతిథ్యానికి ధన్యవాదాలు.. అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది ఇమాన్వీ. ఇప్పుడీ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ చిత్రంలో శాండల్ వుడ్ భామ, సింగర్ చైత్ర జే అచర్ కీలక పాత్రలో నటిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ రొమాంటిక్ డ్రామా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026 ఆగస్టులో విడుదల చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ చేస్తున్నాడు. దీంతోపాటు సలార్ 2, కల్కి 2, స్పిరిట్ చిత్రాలు ట్రాక్‌పై ఉన్నాయి.









# తండ్రీకొడుకుల పోటాపోటీ

ఒకప్పుడు హీరోల మధ్య పోటీ ఉండేది. ఒక హీరో చేసిన కథ, పాట,, ÷ట్ హిట్టయితే అలాంటిదే తమ హీరో కూడా చేయాలని అభిమానులు కోరుకునేవారు. అందుకు తగ్గట్టే హీరోలు, దర్శకులు ఆయా సన్నివేశాలను డిజైన్ చేసుకునేవారు. ఇప్పుడు సొంతవారి నుంచే పోటీ ఎదురవుతోంది. అటు చిరంజీవి , ఇటు రామ్‌చరణ్ తమ కొత్త చిత్రాల్లోని పాటలతో సోషల్ మీడియాను ఊపేస్తున్నారు. పోటీ మాట ఎలా ఉన్నా, మెగా అభిమానులు మాత్రం ఆనందంలో తేలియాడుతున్నారు.అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. నయనతార కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ

### పాటల డ్యాన్స్‌లతో దుమ్మురేపుతున్న చిరు, చరణ్

సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర ప్రచారంలో భాగంగా విడుదల చేసిన 'మీసాల పిల్ల సాంగ్ యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం, ఉదిత్ నారాయణ్ గాత్రానికి చిరంజీవి గ్రేస్ తోడవడంతో ఈ పాట ట్రెండ్ అవుతోంది. ఇప్పటికే 50 మిలియన్ వ్యూస్‌తో దూసుకుపోతోంది. సాంగ్‌ను ఎంజాయ్ చేస్తూ డ్యాన్స్ చేయడంలో చిరంజీవి ఆయనకు ఆయనే సాటి. తెరపై ఆ గ్రేస్ చిరులో మాత్రమే చూడగలం. తండ్రి బాటలోనే పయనిస్తూ అదరగొడుతున్నారు రామ్‌చరణ్. ఆయన కథానాయకుడిగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. జాన్వీకపూర్ కథానాయిక. ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకుడు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ నుంచి 'చికిరి.. చికిరి' అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఇందులో చరణ్ వేసిన స్టెప్ సోషల్‌మీడియాను ఊపేస్తోంది. చిన్నా, పెద్దా వయసుతో సంబంధం లేకుండా దీన్ని రీక్రియేట్ చేసి, పంచుకుంటున్నారు. అతి తక్కువ సమయంలోనే ఈ పాట 50 మిలియన్ వ్యూస్‌ను సొంతం చేసుకోవడం గమనార్హం. వచ్చే ఏడాది మార్చి 27న 'పెద్ది ప్రేక్షకుల ముందుకురానుంది.

# రవితేజ కొత్త సినిమా పోస్టర్ ఔట్

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఆర్76 తెరకెక్కుతున్నసంగతి తెలిసిందే. సుధాకర్ చెరుకూరి భారీగా ఈ సినిమాను ప్లాన్ చేసారు. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమాకి 'భర్త మహాశయులారా' టైటిల్ అనుకుంటున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే సోమవారం ఈ సినిమా టైటిల్ విడుదల చేయడానికి టైం ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ లోపే టైటిల్ సగం చెప్పి చెప్పకుండా పోస్టర్స్ లీక్ చేసారు. టైటిల్ చూస్తే.. మొత్తానికి 'భర్త మహాశయులారా' టైటిల్నే ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఓ పాట కోసం ప్రత్యేకమైన సెట్ వేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో రూపొందుతున్న అదిరిపోయే డ్యాన్స్ నంబర్ చిత్రీకరిస్తున్నారు. ఎమోషనల్ కథలతో అలరించే దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అన్ని వర్గాల ప్రేక్షకుల ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ ప్రసాద్ మూరెళ్ళ. నేషనల్ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.







# యువ హీరో శర్వానంద్ తాజా చిత్రం బైకర్

అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రం బైకర్. ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీరు బైకర్ స్పీడ్ ఎలా ఉందో చూశారు. ఇక ఇప్పుడు ప్రెప్పీ మెలోడీ టైం వచ్చేసిందంటూ.. ఫస్ట్ సింగిల్ ప్రోమో అప్‌డేట్ లుక్ విడుదల చేశారు. హెల్మెట్ పెట్టుకున్న హీరోయిన్‌తో రొమాంటిక్ మూడ్‌లో ఉన్న శర్వానంద్ స్టిల్ సాంగ్‌పై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ పాట ప్రోమోను నవంబర్ 11న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. గిబ్రాన్ మ్యాజికల్ ఆల్బమ్‌ను రెడీ చేస్తున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్.. ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్ధంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేస్తుంది. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. బైకర్‌లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో కనిపించనుండగా బ్రహ్మాజి, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.

# ప్రేమంటే మూవీ నుంచి పెళ్లి షురూ పాట




ప్రియదర్శి, ఆనంది జంటగా తెరకెక్కిన చిత్రం 'ప్రేమంటే' శ్రీ వేంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ బేనర్‌పై పుస్కూర్ రామ్‌మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించారు. రానా దగ్గుబాటి సమర్పిస్తున్నారు. ఈనెల 21న విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రం నుంచి పెళ్లి పాట 'పెళ్లి షురూ'ను హీరోయిన్ శ్రీలీల చేతుల మీదుగా విడుదల చేశారు.వివాహ వేడుకల ఉత్సాహాన్ని, సంబరాన్ని తెలిపేలా ఉన్న ఈ పాటను శ్రీమణి రాశారు. దీపక్ బ్లూ, శ్రేయా ఘోషల్ ఆలపించగా, లియోన్ జేమ్స్ సంగీతం అందించారు. ఈ పాట నూతన జంట భావోద్వేగాలను అందంగా ఆవిష్కరిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి ఎడిటర్: రాఘవేంద్ర తిరుణ్, సినిమాటోగ్రఫీ: విశ్వనాథ్ రెడ్డి.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
10 నవంబర్ 2025


# ముందుకు సాగని ఊర చెరువు మరమ్మతు పనులు

- అధికారులు వస్తారు పోతారు... పట్టించుకోరు.....
- నిధులు వచ్చిన ముందుకు సాగని పనులు....!?



**నేటి సాక్షి నారాయణపేట, నవంబర్ 10 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని మంత్రం పల్లి గ్రామంలో గల ఊర చెరువు మరమత్తు పనులకు రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఊర చెరువులో అలుగు కంప తొలగించే మ-రమ్మతులు పనుల కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని మంత్రం పల్లి గ్రామస్తులు వివరించారు. ఇట్టి పనులు మంజూరైన అధికారులు వస్తున్నారు పోతున్నారు చూస్తున్నారు తప్ప పనులు ముందుకు సాగడం లేదని మంత్రం పల్లి గ్రామస్తులు అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఊర చెరువు మ-రమ్మత్తుల పనులకు కోసం మిషన్ కాకతీయ పనుల కింద దాదాపు 10 లక్షలు మంజూరైన అధికారులు పనులు చేపట్టకపోవడంతో అట్టి నిధులు అట్టి నిధులు వాపస్ పోవడం జరిగిందని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఊర చెరువు అలుగు కంప తొలగించు మరమ్మతుల పనుల కోసం రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ఇట్టి పనులు అధికారులు ప్రారంభించిన కొందరు అడ్డుకోవడం జరిగిందని గ్రామస్తులు వివరించారు. ఊర చెరువును జిల్లా కలెక్టర్ గతంలో పరిశీలించడం జరిగింది. అయినా ఊర చెరువు పనులు ముందుకు సాగడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. మంత్రం పల్లి గ్రామంలోని ఊర చెరువుకు నిధులు వస్తున్నాయి పోతున్నాయి తప్ప ఎలాంటి పనులు కొనసాగడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి ఊర చెరువులో మరమత్తు పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఊర చెరువు పనులను ఈ నెలాఖరులో చేపట్టకపోతే మంత్రం పల్లి గ్రామస్తుల ఆధ్వర్యంలో యమునంపల్లి గ్రామ స్టేజి వద్ద రైతుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని మంత్రం పల్లి గ్రామస్తులు రైతులు హెచ్చరిస్తున్నారు.

**జిల్లా ఇరిగేషన్ డి ఇ కిరణ్ కుమార్ వివరణ...**

నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని మంత్రం పల్లి గ్రామంలో గల ఊర చెరువు మరమ్మతులు పనులపై ఇరిగేషన్ డి కిరణ్ కుమార్ తో నారాయణపేట జిల్లారిపోర్టర్ నేటి సాక్షి జిల్లా రిపోర్టర్ ఇమామ్ తో మాట్లాడుతూ మంత్రం పల్లి గ్రామంలోని ఊర చెరువు పనులను సకాలంలో పూర్తి చేస్తామని అన్నారు. గతంలో పనులు అడ్డుకున్న విషయం తెలిసిందే అన్నారు. ఇట్టి పనులను మరోసారి అడ్డుకుంటే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఉర చెరువు పనులను సకాలంలో పూర్తి చేస్తామన్నారు.

# పాఠశాలల్లో అక్షయపాత్ర వద్దు...వంటశాలల్లే ముద్దు

- ఏ ఐ టి యూసి నారాయణపేట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్.....



**నేటి సాక్షి,నారాయణపేట,నవంబర్ 10 :** ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న అక్షయపాత్ర ను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ అన్నారు. సోమవారం నాడు నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా నారాయణపేట జిల్లాలోని ఊట్కూరు నర్వ, నారాయణపేట దామరగిద్ద, మద్దూర్ మరికల్ తదితర మండలలలో మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో నల్లబ్యార్జీలతో నిరసన కార్యక్రమాలు నిర్వహించి అనం తరం మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీనవర్గాల పేద విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు మంచి భోజనాన్ని అందిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం నుండి ఎన్నో ఆలోచనలతో గతంలో ఇచ్చిన హామీలను మేరకు కార్మికుల వేతనాలు పెంచాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న అక్షయపాత్ర పథకాన్ని తొలగించాలన్నారు. ఈనెల 11న నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ఈనెల 24న రాష్ట్ర కమిషనర్ ఆఫీసర్ ముందు మధ్యాహ్న భోజన కార్మికులతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం వాళ్ళు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయా మండల కేంద్రాల్లో ఉన్న విద్యాశాఖ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు రేఖమ్మ సునీతమ్మ ఎల్లమ్మ, అనురాధ అంజమ్మ, సాహిదా బేగం, నూర్జాన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం



- అందజేస్తున్న ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :**పసి బాలుడి వైద్య ఖర్చులకోసం స్నేహితుల సహాయ సహకారాలతో బాలుడికి ఆర్థిక సహాయం అందజేశామని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి అన్నారు. బాపట్ల పట్టణం వెంగల్ విహార్ కు చెందిన ఆనంద్ దంపతులకు నాలుగు రోజులు కిందట బాబు జన్మించాడు. శ్వాసకోస సమస్యతో వైద్యశాలలో మెరుగైన చికిత్స అందించడం కోసం సుమారు 8 లక్షల ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు అన్నారు. ఈ సందర్భంగా బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ బాలుడి ఆరోగ్య సమస్యని తెలుసుకున్న ఆర్గనైజేషన్ సభ్యులు తమ దృష్టికి తీసుకురావడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సహాయం బాలుడి కుటుంబ సభ్యులకు అందించామన్నారు. జన్మించిన మూడు రోజులకే శ్వాసకోస సమస్యతో ఇబ్బంది పడుతూ మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న పసి బాలుడికి తాము అందించిన సహాయం చిన్నదేనని మరికొందరు ధాతలు ముందుకు వచ్చి బాలుడు వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కోశాధికారి జోగి సువర్ణ రాజు, భీమా కోటేశ్వరరావు, యశం రాజా రమేష్, బొగ్గవరపు శివ,కరీం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యంగుల అభివృద్ధికి కృషి - ఎం ఎల్ ఏ సంజయ్ కుమార్

- దివ్యాంగులకు ఉచిత కృత్రిమ కాలు (జైపూర్ ఫుట్) కొలతలు శిబిరంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు) జగిత్యాల టౌన్ :**జగిత్యాల ఐ ఎం ఏ భవన్ లో ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల, జగిత్యాల క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ నిజామాబాద్ వారి సహకారం తో కాలు లేని దివ్యాంగులకు ఉచిత కృత్రిమ కాలు (జైపూర్ ఫుట్) కొలతలు శిబిరంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో DSP రఘు చందర్, నిజామాబాద్ జగిత్యాల రోటరీ క్లబ్ సభ్యులు శ్యామ్,అగర్వాల్,మంచాల కృష్ణ,చారి,కొత్త ప్రతాప్,రాజు, ima అధ్యక్షులు డా. హేమంత్, కార్యదర్శి డా.శ్రీనివాస్,కోశాధికారి డా.సుధీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జగిత్యాల క్లబ్ అధ్యక్షులు ముస్కు రామ్ గోపాల్ రెడ్డి, ci కరుణకర్, మాజీ కౌన్సిలర్ కుసరి అనిల్, నాయకులు ఎల్జీ రమేష్, ఫరూక్, మహేష్, ఆపి రోటరీ క్లబ్ సభ్యులు దివ్యాంగులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరులో రోడ్డు ప్రమాదం



**నేటి సాక్షి.. చిలుకూరు మండలం :** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో మిస్ కాలేజ్ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. హుజూర్నగర్ నుండి సిమెంట్ రోడ్డు తో వెళ్తున్న సాగర్ ప్రియ కు చెందిన. TS04uc 3388 లారీ ఎదురుగా వస్తున్న TS 33T 2544 నెంబర్ గల బొలెరో వాహనాన్ని ఢీకొట్టడం తో వాహనం నుజ్జు నుజ్జు కావడంతో ఈ ప్రమాదంలో డ్రైవర్ మృతి చెందినాడు సంఘటన స్థలాన్ని చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని కోదాడ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు..

# మరికల్ పట్టణం లో ట్రాఫిక్ పోలీస్ ఏర్పాటు



**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 10:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసును సోమవారం నాడు ఏర్పాటు చేశారు. రోజురోజుకు మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో పోలీసులు పరిశీలించి ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేయడం పట్ల పలు ప్రజా సంఘాల నాయకులు చేశారు. మరికల్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న వెంకటయ్యను ట్రాఫిక్ కానిస్టేబుల్ గా నియమించడం జరిగింది.

# 20వేల ఆర్థిక సహాయం...

**రాజు కుటుంబాన్ని పరామర్శించిన పేట జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి....**



**నేటి సాక్షి,నారాయణపేట,, నవంబర్ 10:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాజు అని యువకుడు మృతి చెందడం జరిగింది మృతి చెందిన కుటుంబానికి సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది అనంతరం కుటుంబానికి మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం కింద ₹20,000 నగదును ఆయన అందజేశారు మా నుండి మీ కుటుంబానికి ఎల్లవేళలా సాయ సహకారాలు ఉంటాయన్నారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరన్న, కాంగ్రెస్ పార్టీ మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు చెన్నయ్య, పోలేమోని రామకృష్ణ,రామకృష్ణారెడ్డి ,పెంట మీద రఘు, టైసన్ రాఘవేంద్ర, బోయ రఘు, ఏ చంద్రశేఖర్, పెంట మీద కురుమయ్య, మంగలి రఘు, బోయ వెంకటేష్, రఘుపతి రెడ్డి, భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

10

మంగళవారం
10 నవంబర్ 2025


# కుక్కలు బాబోయ్..బెంబేలెత్తుతున్న స్థానికులు

- గుంపులుగా సంచరిస్తున్న శునకాలు
- చిన్నారులను, మూగ జీవులను గాయపరుస్తున్న శునకాలు
- పూర్తి స్థాయిలో నియంత్రణ చేపట్టని అధికారులు





**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్)ప్రత్యేక కథనం :** ఇంట్లో నుంచి బయటికి అడుగు పెట్టాలంటే బాబోయ్ కుక్కలు అంటూ లక్షెట్టిపేట మండలం కొమ్ముగూడెం గ్రామంలో నివసిస్తున్న స్థానికులు బెంబేలెత్తుతున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా. ఎక్కడ పడితే అక్కడ కాలనీ వీధుల్లో గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు వచ్చే పోయే వారిపై దాడులు చేయడంతో గ్రామంలో నివసిస్తున్న స్థానికులు, చిన్నారులు, వృద్ధులు, భయాందోళనలకు గురవుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఏ రోడ్లో చూసినా కుక్కలు గుంపు కనబడుతున్నాయి. ఒంటిరిగా బయటకు వెళ్లాలంటేనే గ్రామనివాసులు జంకుతున్నారు. గతంలో పంచాయతీ సిబ్బంది కుక్కల్ని పట్టడానికి వచ్చామని హడావుడి చేశారు గాని ఒక దాన్ని కూడా పట్టుకో లేదని వాపోతున్నారు. పంచాయతీ అధికారులకు, ప్రజా ప్రతినిధు లకు ఎన్నిసార్లు చెప్పినా, తమ గోడు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు కాలనీల్లో గుంపులు, గుంపులుగా ఉన్న కుక్కలను లెక్కిస్తే 100కి పైగానే ఉంటాయని వారు అంటున్నారు. ఉదయం వేళ స్కూల్ బస్సు, ఆటో కోసం విద్యార్థులు వేచి ఉంటున్న సందర్భంలో కుక్కల గుంపును చూసిన విద్యార్థులు భయపడుతున్నారు. కుక్కల దాడి నుంచి తప్పించు కోవడానికి వేగం పెంచి,వాహనాదారులు ప్రమాదాలకు గురవ ుతున్నారు. కాలనీ నుంచి ఇంటికి వెళ్లే దారిలో సోమవారం రాత్రి పది కుక్కలున్న గుంపు ఓ ద్విచక్ర వాహన చోదకుడి పైకి వచ్చాయి. చాకచక్యంగా అతడు తప్పించుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఇంట్లో ఉన్న తినుబండరాలు, నిత్యవసర సరుకులు, వస్తువులను ఎత్తుకెళ్లడంతోపాటు, గుంపులుగా సంచరిస్తూ ఇంటిదగ్గర పెంచుకుంటున్న కోళ్లు, మూగ జీవాలను ఎంచక్కా తినేస్తూ స్థానికులపై దాడులకు దిగుతూ గాయపరుస్తున్నాయి. కుక్కల నియంత్రణలో అధికారులు అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని గుంపులుగా రోడ్డుపై తిరుగుతూ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు, సైకిల్, ద్విచక్రవాహనదారులు, పాదచారులపై ఎగబడి కరుస్తున్నా.. యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. వీధికుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు ఎవరూ స్పందించకపోవడంతో రహదారుల వెంబటి వెళ్లాలంటే భయంతో వెళ్లాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కల నివారణకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కుక్కల బెడద నుంచి రక్షించాలని స్థానికులు కోరుతున్నారు. కుక్కలు గుంపులు, గుంపులుగా స్వైరవిహారం చేస్తూ విచ్చలవిడిగా దాడి చేస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. పుస్తకాల బ్యాగులతో స్కూళ్లకు నడుచుకుంటూ వెళుతున్న విద్యార్థుల వెంటపడి కరు-స్తున్నాయని తల్లిదండ్రులు వాపోతున్నారు. కుక్కల భయానికి ఇంటి నుండి చిన్నారులను, వృద్ధులను బయటకు పంపలేక, కర్ర సహాయంతో తప్ప బయటకు రాలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి సమన్వయంతో కుక్కల బెడదపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వాటిని అరికట్టాలని గ్రామ ప్రజలు అధికారు లను డిమాండ్ చేస్తున్నారు.

# గాలికుంట వ్యాధి నివారణకు ఇంజక్షన్ వేయించుకోవాలి



**నేటి సాక్షి గన్నేరువరం ( బుర్ర అంజయ్య గౌడ్) :** మండలంలోని గుండ్లపల్లి గురుకుల కొండాపూర్ గ్రామాలలో పాడి రైతులు వర్షాల వలన బాగా నష్టం వాటిల్లి జబ్బున పడినందున గాలికుంటు వైరస్ సోకిందని ప్రతి రైతు పాడి రైతు ఇంజక్షన్ ఇప్పించుకోవాలని అన్నారు జాతీయ వైద్యుల నివారణలో భాగంగా గునుకుల కొండాపూర్ గుండ్లపల్లి గ్రామాలలో విసిట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కరీంనగర్ డివి హెచ్ ఓ డాక్టర్ లింగారెడ్డి డాక్టర్ సురేందర్ వీఎస్ కె భాస్కర్ ఎల్ ఎస్ ఏ డైరీ ఫారం సందర్శించడం జరిగింది పాడి రైతుల దగ్గరకు వెళ్లి వారి సమస్యల టీకాలు వేయించుకోవాలని పాడి రైతులను కోరారు ఈ కార్యక్రమంలో జాగిరి శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ వి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రైతులు పంట మార్పిడి పద్ధతులను అవలంబించాలి

వ్యవసాయ శాఖ అధికారి రూషేంద్రమణి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పంట మార్పిడి పద్ధతులను అవలంబించాలని, వాటితో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని దామరచర్ల మండల వ్యవసాయ శాఖ అధికారి రూషేంద్రమణి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల పరిధిలోని తూర్పు తండా గ్రామంలో వ్యవసాయ అధికారి రూషేంద్రమణి వరి పొలాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వరి పంటలో కాండం కుళ్ళు, వేరు కుళ్ళు తెగుళ్లను గమనించారు. ఈ సందర్భంగా ఆమె నివరణకు ప్రోపికోనజోల్ లేదా టేబుకోనజోల్ కార్బన్డిజంంమ్యాన్కోజప్, పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు పంట మార్పిడి పద్ధతిని పాటించాలని, జిలుగు, జనుము, వంటి పచ్చి రొట్ట పంటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఆర్. పార్వతి. ఏ. సైదులు, రైతు ధనావత్ నెహ్రు, బాల మరియు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కార్తీక సోమవారం నోములు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 10 :** కార్తీక సోమవారం సందర్భంగా మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో నోములను నోచుకున్నారు శైవ దేవాలయాలని భక్తులతో కిటికీటలాడాయి మండల కేంద్రమైన చౌడేపల్లిలోని మృతుంజేశ్వర స్వామి ఆలయంలో భక్తులు మూడవ సోమవారం కాశీక నోములు నోచుకున్నారు ఆలయ ప్రధాన అర్చకుడు రాజశేఖర్ దీక్షితులు కేదారి వ్రత మహిమ తెలిపి నోములను నోయించాడు ఈ సందర్భంగా స్వామివారికి విశేష అలంకరణ చేశారు అంతేకాకుండా మహిళలు ఆలయంలో దీపారాధన వంటి కార్యక్రమాలు నిర్వహించారు శివనామస్మరణతో ఆలయం మార్మోగింది

# విద్యార్థులతో ఎమ్మెల్యే సాంబన్నఆప్యాయ ముచ్చట్లు



- విద్యార్థులతో ఎమ్మెల్యే ఆసక్తికర పరిణామాలు
- విద్యార్థుల మోములో చిరునవ్వులు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** పర్చూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్నంబొట్లవారిపాలెం గ్రామంలో ఓ వివాహ వేడుకకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏదుబాడు నుంచి అన్నంబొట్లవారిపాలెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు వస్తున్న విద్యార్థులు ఎమ్మెల్యే సాంబన్న చూసి పరుగులు తీస్తూ అక్కడికి చేరుకున్నారు. గుడ్ మార్నింగ్ సార్ అంటూ పిల్లలు సెల్యూట్ చేశారు. దీంతో ఎమ్మెల్యే ఏలూరి వేరీ గుడ్ మార్నింగ్ అంటూఒక్కొక్కరిని స్కూల్, ఊరు, తరగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడారు. ఒక్కొక్కరితో ఏ సబ్జెక్ట్ అంటే ఇష్టం ,ఏం గేమ్స్ ఆడుతారు అని తెలుసుకున్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు సారథ్యంలో విద్యలో పెను మార్పులు చేశారని అన్నారు. నూతనంగా రంగుల యూనిఫా తీసుకొచ్చారని ఎలా ఉందని అడిగారు. దీనికి వారు చాలా బాగుందని.సమాధానం ఇచ్చారు. మరికొందరు నవ్వులతో వాతావరణాన్ని హాయిగా మార్చారు. ఎమ్మెల్యే విద్యార్థుల అభిరుచులు, వారి ఇష్టమైన సబ్జెక్టులు, గేమ్స్, భవిష్యత్తులో ఏం కావాలను కుంటున్నారు అనే విషయాలను తెలుసు కున్నారు. పిల్లలు చెప్పిన సమాధానాలపై ఎమ్మెల్యే ప్రశంసలు పలికారు.చిన్నారుల ధైర్యం, మాట్లాడే తీరు, నాయకుడి ఎదుటనూ తమ అభిప్రాయాలు ధైర్యంగా చెప్పడం అక్కడి పెద్దలను ఆశ్చర్యపరిచింది. ఈ అనుహ్యమైన చర్చ కొన్ని నిమిషాలపాటు సాగి, అక్కడి వాతావరణం చిరునవ్వులు చిందించింది. తరం మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధం ఎలా ఉండాలో ఈ సమావేశం చక్కగా చూపించింది.

# విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలి



జిల్లా విద్యాశాఖాధికారి డా. ఎం గోవిందరాజు

**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 10 :** బాల్య దశ నుండి విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించేటట్టుగా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ నారాయణపేటలో పాఠశాలలో టీ శాట్, టీఎస్ జిహెచ్ఎంఏ సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయిలో విజేతలైన విద్యార్థులందరికీ వ్యాసరచన , ఉపన్యాసం క్విజ్ పోటీలలో జిల్లాస్థాయిలో ప్రతిభా పాటవా పోటీ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ డిఈఓ గారు విచ్చేసి విద్యార్థులలో అణగిమణిగి ఉన్న అంతర్గత ప్రతిభను వెలికితీయుటకు చక్కని అవకాశమని విద్యార్థులు అన్ని రంగాలలో ప్రతిభ సాధించాలని అన్నారు .మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాపరమైన అంశాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ విద్యార్థులు బాల్య దశ నుండి గొప్పగా రాణించాలని సూచించారు . ఉపన్యాసం పోటీ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం జరుగుతుంది మరియు విషయాన్ని చక్కగా వ్యక్తీకరించడానికి అవకాశం కలుగుతుందని అలాగే వ్యాసరచన మంచి దస్తూరిని విశ్లేషణాత్మకంగా రాసే అవకాశాన్ని కలిగిస్తుందని క్విజ్ కార్యక్రమం ఆలోచన కలిగించే విధంగా ఉంటుంది. ప్రతి విషయాన్ని తార్కికంగా ఆలోచించుకుంటూ అనుకున్న లక్ష్యాన్ని చేరటానికి కృషి చేయాలని విద్యార్థులు అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ విద్యాసాగర్ గారు, సీఎంఓ రాజేందర్ గారు జిల్లా మధ్యాహ్న భోజన పథకం ఇన్చార్జి యాదయ్య శెట్టి గారు సెక్టోరల్ అధికారి నాగార్జున రెడ్డి డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ భాను ప్రకాష్ గారు, గారు, టీఎస్ జిహెచ్ఎంసి జిల్లా అధ్యక్షులు నిజాముద్దీన్ గారు, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గారు, మండల విద్యాధికారులు బాలాజీ గారు, కృష్ణారెడ్డి గారు, అమీరుద్దీన్ గారు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ గారు ,దత్తురావు , రిటైర్డ్ జిహెచ్ఎం జెట్టి రమేష్ గారు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు జనార్దన్ రెడ్డి గారు, వెంకటస్వామి గారు, నరసింహ గారు, హైమావతి గారు, సూర్యచంద్ర గారు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు క్విజ్ పోటీలో రిజ్వాన్ జెడ్పిహెచ్ఎస్ కోటకొండ, వ్యాసరచనలో కీర్తన జడ్పిహెచ్ఎస్ చిన్నపొర్ల, ఉపన్యాసంలో మహేష్ జెడ్పిహెచ్ఎస్ మొగల్ మడక విద్యార్థులు ఎన్నికైనారు . రాష్ట్రస్థాయికి ఎన్నికైన విద్యార్థులు ఈ నెల 13, 14వ తేదీల్లో టీశాట్ కార్యాలయం హైదరాబాదులో పాల్గొంటారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
10 నవంబర్ 2025


# స్పెషల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

- కక్షిదారులు స్పెషల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి
- నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నేటి సాక్షి నారాయణపేట నవంబర్ 10 :** ఈ నెల 15వ తేదీన స్పెషల్ లోక్ అదాలత్ ఉన్న సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ప్రజలు, కక్షిదారులు పూర్తిగా ఈ స్పెషల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ లోక్ అదాలత్ అనేది ఇరు పక్షాల సమ్మతితో కేసులను త్వరగ, తక్కువ ఖర్చుతో పరిష్కరించే ప్రజలకు ఉపయోగకరమైన అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీ చేసుకునే అవకాశం ఉన్న కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, వైవాహిక, కుటుంబ సమస్యలు, డ్రంకన్ డ్రైవ్, మోటార్ వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం వంటి వివిధ కేసులలో రాజీ కూర్చుకోవచ్చు అని తెలిపారు. చిన్న చిన్న కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోరాదు. రాజీ అనేది శాంతికి, పరిష్కారానికి సరైన మార్గం అని పేర్కొన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ ప్రత్యేక అవకాశాన్ని ప్రతి కక్షిదారు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు, , కోర్టు డ్యూటీ కానిస్టేబుల్‌లు మరియు సంబంధిత సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. తమ కేసులు రాజీ చేసుకోవాలనుకునే వారు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాలని ఎస్పీ గారు సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుందని ఎస్పీ తెలిపారు.

# పది విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**జోగాపూర్, బండపెల్లి ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణి చేయడం జరిగింది.**

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** ప్రధాని మోదీ కానుకగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ అందిస్తున్న ఉచిత సైకిళ్లను జోగాపూర్, బండపెల్లి ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణి చేయడం జరిగింది. పదవ తరగతి చదువుతున్న కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 20వేల సైకిళ్లను పంపిణీ చేయాలని బండి సంజయ్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మోదీ కిట్ పేరుతో సహాయాన్ని అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పది వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన కోసమే ఎంపి బండి సంజయ్ ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దీంతో పాటు ఎక్కువశాతం విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి జీవనాన్ని కొనసాగించేవారు ఎక్కువ ఉన్నారని అలాంటి వారు తమ పిల్లలకు పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించాలని విద్యార్థుల పరీక్ష ఫీజు ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిర్ణయించుకున్నట్లు ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి



ఫలితాలు సాధించి సంజయ్‌కుమార్‌కు రిటర్న్‌గిఫ్ట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు , చందుర్తి మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్,మార్తా సత్తయ్య పొంచెట్టి రాకేష్,పెరుక గంగరాజు బోరుగాయ తిరుపతి అయోధ్య పర్శరాములు, మనోహర్ రెడ్డి, లక్ష్మణ్ మోతుకూపల్లె రాజశేఖర్, నాయకులు పత్తిపాక శ్రీనివాస్,రాజు బందెల వెంకటేష్,చిర్రం తిరుపతి కుసుంబ లింగారావు మేకల జలంధర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల స్మశాన వాటికను కాపాడాలని వినతి



- దళితుల స్మశాన వాటికను కాపాడాలని పిజిఆర్ఎస్ లో తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎంపీడీవో ఎన్.చంద్రశేఖర్ లకు వినతి పత్రం సమర్పించిన ప్రజా సంఘాల నాయకులు.

**నేటి సాక్షి పాములపాడు నవంబర్ 10 :** మండల కేంద్రమైన పాములపాడులోని, దళితుల స్మశాన వాటికను కాపాడాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు కలబండి. అంకన్న, సోషల్ వర్కర్ కలబండి. నాగరాజు, మాల మహానాడు జాతీయ నాయకులు అబ్రహం, బాలస్వామి లు దళితులతో కలిసి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన పిజిఆర్ ఎస్ లో తహసిల్దార్ జి. సుభద్రమ్మకు, ఎంపీడీవో-ఎన్. చంద్రశేఖర్ లకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డివిఎంసి మెంబర్-ఎల్. నాగరాజు, సోషల్ వర్కర్ కే. నాగరాజు, మాల మహానాడు నాయకులు ఎన్. అబ్రహం, కే. అంకన్న, కే. బాలస్వామి లు మాట్లాడుతూ నంద్యాల జిల్లా పాములపాడు మండల కేంద్రంలో ఉన్న సర్వేనెంబర్ 346లో విస్తరణ 1.85 సెట్ల స్థలాన్ని కాపాడాలని వారన్నారు. 2023 సంవత్సరంలో గతంలో ఈ మండలంలో పనిచేసిన తహసిల్దార్ ఇండస్మెంటు ఇవ్వడం జరిగిందిన్నారు. మళ్లీ ఇప్పుడు కబ్జాకు గురవుతుందని వెంటనే దళితుల స్మశానవాటికను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రభుత్వము ప్రతి గ్రామంలో స్మశాన వాటికలకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చుట్టూ కాంపౌండ్ వాల్స్ నిర్మించుకొవచ్చునని ఆదేశాలు జారీ చేసిన ఇంతవరకు ప్రభుత్వ అధికారులు అటువైపు అడుగులు వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో ఎకరా రెండు ఎకరాలు దళితుల స్మశాన వాటికలు ఉన్నాయని, ఆ స్మశానవాటికలకు భద్రత కరువైందని వారు అన్నారు. వెంటనే ఉపాధి హామీ అధికారులు చర్యలు తీసుకొని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే జిల్లాలో ఉన్న ఎస్సీ స్మశాన వాటికలకు కాంపౌండ్ వాల్స్ నిర్మించాలని, లేదంటే జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్-జి. రాజకుమారి గణియా కి ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాములపాడు ఎస్సీ కాలనీల ప్రజలు వ్యాసు, ఏసన్న, వెంకటేశ్వర్లు, ఈశ్వరయ్య, తిలక్, రఘు స్వర్ణ రాజు, రామదాసు, చిన్న నాగన్న, మల్లికార్జున, నాగన్న, మోషే, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పెదిరెడ్డి రామచంద్రారెడ్డి సుడిగాలి పర్యటన

- అంకుతోటపల్లిలో హరినాథరెడ్డి ఇంట్లో జరిగిన వివాహ మహోత్సవంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 10 :** రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు ఏ కొత్తకోట పంచాయతీ అంకుతోటపల్లిలో హరినాథరెడ్డి ఇంట్లో జరిగిన వివాహ మహోత్సవంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు విశ్రాంత ఉపాధ్యాయుడు శ్రీనాథరెడ్డి మ-రణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు దుర్గ సముద్రంలో మృతుడు గోవిందప్ప కుటుంబాన్ని



పరామర్శించి అదే గ్రామంలోని బెడ్ రెస్ట్ లో ఉన్న పార్టీ కార్యకర్త శంకరప్పను పరామర్శించాడు వీరితోపాటు చిట్టిరెడ్డిపల్లి చౌడేపల్లి పుదిపట్ల చింతమాకులపల్లి పెద్ద ఎల్లకుంట్ల వెంగళపల్లి దిగుపల్లి గ్రామాలలో ఆయన పర్యటించి కార్యకర్తలకు ఓదార్పును అందించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా ఉపాధ్యక్షుడు చౌడేపల్లి జడ్పిటిసి దామోదర్ రాజు రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ మండల ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్ సుధాకర్ రెడ్డి పార్టీ ఉపాధ్యక్షుడు జంగాలపల్లి వెంకటరమణ పార్టీ అధ్యక్షుడు నాగభూషణ రెడ్డి మాజీ ఎంపీపీలు కూర పర్తి అంజిబాబు రుక్మిణమ్మ ఆయా గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కుక్క నోట్లో నెలలు నిండని మృత శిశువు...

**దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలో అమానవీయ సంఘటన ఘటన సోమవారం చోటుచేసుకుంది. కవర్ లో చుట్టి పడేసిన గుర్తుతెలియని వ్యక్తులు, నెలలు నిండని ఆడ శిశువు మృతదేహం కుక్క నోట్లో కనపడి కలకలం రేపింది. వివరాలు ప్రకారం...పట్టణంలోని విద్యానగర్ కు వెళ్లే సబ్ జైల్ రోడ్ లో కుక్క ఆడ శిశు మృతదేహాన్ని నోటకరుచుకొని వెళ్తుండడంతో స్థానికులు గుర్తించి కవర్ విప్పి చూడగా బయటపడ్డ దారుణం. ఆడ శిశువు కావడంతోనే అబార్షన్ చేసి ఉంటారని, స్థానికుల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మంట కలిసిన మానవత్వం ఆడపిల్ల అయినందుకేనా అని అన్నారు. సంఘటపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, వన్ టౌన్ సీఐ నాగభూషణ రావు పోలీసులతో కలిసి ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. శిశువు మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలు నేతలు, ప్రజాసంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# డిసిసి బ్యాంక్ శాఖ ఏర్పాటు కు పరిశీలన



**నేటి సాక్షి (జిన్నారం) :** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో డిసిసి బ్యాంక్ శాఖ ఏర్పాటు చేయాలని యోచనతో జిన్నారం మున్సిపల్ టౌన్ లో పర్యటించిన డిసిసిబి ఏజీఎం వెంకటేష్, వారి సిబ్బంది. బ్యాంకు ఏర్పాటు చేయడానికి తగిన గృహ సముదాయాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్,అంతి రెడ్డిగారి శ్రీనివాస్ రెడ్డి ,నీలం మోహన్, శ్రీనివాస్ గౌడ్ ,బండి శ్రీకాంత్,బ్రహ్మేంద్ర, గోకర శ్రీధర్, పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ

**మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి చేతుల మీదుగా**



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 10 :** మండలంలోని పెద్ద ఎల్లకుంట్ల పంచాయతీ ఊటూరులో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు గ్రామంలో దశాబ్దాల తరబడి ప్రజలు ఎదుర్కొంటున్న సిమెంటు రోడ్డు నిర్మాణానికి 7 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూల చంద్రమౌళి బోయకొండ సుబ్బు ముని వెంకటప్ప సింగల్ రాయప్ప మండలంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి తీగల అనిత రెడ్డి

**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల యాదయ్య**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 10:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దమ్మ తండా లో రెస్ట్ సెల్ అధ్యక్షుడు నరసింహ నాయక్, నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా.. మాజీ జడ్పీ చైర్ పర్సన్ డాక్టర్ తీగల అనిత రెడ్డి పాల్గొని రిబ్బన్ కటింగ్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం మండల్ అధ్యక్షులు ఆవుల యాదయ్య తోపాటు పెద్దమ్మ తండా మాజీ సర్పంచ్ విట్టల్ నాయక్ చిన్న తుప్పర గ్రామ మాజీ సర్పంచ్ పోలేపల్లి శ్రీనివాస్, చిన్న తుప్పర గ్రామ శాఖ అధ్యక్షులు ఆదిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి చంద్రయ్య, సతీష్ చందర్ మరియు తదితర నాయకులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# నవంబర్-14 నుండి20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు

**సి.వి.కృష్ణారెడ్డి**



**నేటి సాక్షి పాములపాడు నవంబర్ 10 :** మండల కేంద్రమైన పాములపాడులోని, శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నవంబరు-14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సి.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ 14వ తేదీన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు- బాలల దినోత్సవం, 15వ తేదీ పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఉంటుందన్నారు. 16వ తేదీ గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని, 17, 18 తేదీలలో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహిస్తామని, 19వ తేదీ స్వర్గీయ భారతదేశపు తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 20వ తేదీన ముగింపు వేడుకలలో గ్రంథాలయాల ప్రాముఖ్యత గురించి నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. కాబట్టి ఈ కార్యక్రమాలలో మండల ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, పాఠకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# విలేకరుల పిల్లల విద్యకు రాయితీ ఇవ్వాలి

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ను కోరిన ఈ. పద్మారావు కాపు**



**నేటి సాక్షి ప్రతినిధి రంగారెడ్డి నవంబర్ 10:** రంగారెడ్డి జిల్లా కొంగరికలాన్‌లో ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన అన్వేషణ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఈ.పద్మారావు కాపు విలేకరుల పిల్లల స్కూల్ ఫీజులో రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.విలేకరులు సమాజానికి అద్దం పట్టే వృత్తిలో నిరంతరం కష్టపడి పనిచేస్తున్నారని,చాలామంది ఆర్థిక ఇబ్బందులతో పిల్లల విద్యాభ్యాసం భరించడంలో ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు.ప్రభుత్వం మరియు విద్యాశాఖ తరఫున జర్నలిస్టుల కుటుంబాలకు ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని కోరారు.కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ఈ.పద్మారావు మాట్లాడుతూ:-విద్య ప్రతి కుటుంబానికి ప్రాథమిక హక్కు.జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తారు.అలాంటి విలేకరుల పిల్లల విద్యకు చిన్న సహాయం అయినా పెద్ద ప్రోత్సాహమే అని పేర్కొన్నారు.

# ప్రజా కవి అందెశ్రీకి ఘనంగా నివాళులు

- **భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో తహశీల్దార్ చౌరస్తా వద్ద అందే శ్రీ గారికి నివాళులు**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ :(పూరెళ్ల బాపు) :** భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో తహశీల్దార్ చౌరస్తా వద్ద అందే శ్రీ గారికి నివాళులు అర్పించారు.నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ప్రజాకవి ప్రకృతి కవి గా పేరుపొందిన డా, అందెశ్రీ మరణం సాహితీ లోకానికి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని చదువు లేకపోయినా గౌరవ డాక్టరేట్ పొందటమే కాక తన పాటల ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకొచ్చిన కవి అని సాధారణ కుటుంబం నుంచి వచ్చి ఒక గొప్ప రచయితగా ఎదిగిన ఆయన జీవన ప్రస్థానం నేటితనానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో అక్కినపెల్లి కాశీ నాదం , చిట్ల గంగాధర్, ఎడమల వెంకట్ రెడ్డి, వేముల పోచామల్లు, సత్యనారాయణ, బండారి మల్లికార్జున్, తునికి అంజన్న, విఠల్ , నారెందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సిజే పై దాడికి నిరసనగా నవంబర్ 17న ఛలో ఢిల్లీ



- **కులవివక్షతను ఎదుర్కోవడానికే దళిత ఆత్మగౌరవ పోరాటం.**

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 10 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోలు గ్రామంలో మాట్లాడుతూ... విశ్వాసాలు, ధర్మాల పేరుతో చట్టాలను రాజ్యాంగ వ్యవస్థలను గౌరవించకుండా దాడులు చేస్తామంటే సహించేది లేదు.- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ. సీజే పై దాడి చేసి దళితుల ఆత్మగౌరవాన్నే కాకుండా న్యాయ వ్యవస్థ స్వతంత్రతను, గౌరవాన్ని రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారని దీనికి వివక్షతనే ప్రధాన కారణమని ఆ వివక్షతను ఎదు-ర్కోవడానికే నవంబర్ 17న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని ఈ ఢిల్లీకి యువతరం సిద్ధమై ఆత్మగౌరవ పోరాటంలో భాగం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు.మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ... భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఈ దేశ వ్యవస్థలన్ని ఎలాంటి చర్యలకు ఉపక్రమించకుండా మౌనం వహించి అంటరానితనాన్ని ప్రదర్శించాయని అన్నారు. ఈ దేశ చట్టపరమైన వ్యవస్థలకు కూడా దళితులు అంటరానివారయ్యారని మండిపడ్డారు. గవాయి దళితుడు కావడం వల్లనే వ్యవస్థలన్నీ మౌనం వహించాయని , కానీ అదే స్థానంలో ఉన్నత వర్గాలకు చెందిన న్యాయమూర్తి ఉంటే ఇప్పటికే స్పందించి శిక్షలు వేసే వారని అన్నారు. దేశానికి అత్యున్నతమైన న్యాయ వ్యవస్థ అధిపతిగా ఉన్నా కూడా ఇంత కులవివక్షత పాటించడం అత్యంత అమానుషం అని అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని..? ఇలాంటి పరిస్థితుల్లో రక్షణ ఎక్కడ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే దళితుల ఆత్మగౌరవ ఉద్యమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ చట్టప్రకారం పని చేయాలని అన్నారు. దాడులకు పాల్పడ్డ వారు దాడులను సమర్థించుకుంటుంటే ,మళ్ళీ దాడులు చేస్తామని మాట్లాడు తున్న చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని గుర్తుచేశారు. విశ్వాసాల పేరుతో దాడులకు పాల్పడితే శిక్షలు వేయకపోవడం చట్టవిరుద్ధం అని విశ్వాసాల పేరుతో, ధర్మాల పేరుతో దళితుల మీద దాడికి పాల్పడితే కేసులు పెట్టరా ? శిక్షలు వేయారా? అరెస్టులు చేయరా ? ఇదేమి న్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివక్షతను గట్టిగా ఎదుర్కోవడానికి ఈ నెల 17న మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఛలో ఢిల్లీకి పిలుపునిస్తున్నామని, రాజ్యాంగ రక్షణ కోసం ,దళితుల మీద దాడులు ఎదుర్కోవడం కోసం ఎక్కడైతే దాడి జరిగిందో అక్కడే దేశానికే ఓ సంకేతనిద్దాం మన అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని, న్యాయాన్ని కాపాడుకోవడం కోసం నవంబర్ 17న ఛలో ఢిల్లీకి దళితులు, పీడిత వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ, మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బక్కని అశోక్ మాదిగ, అనిల్ మాదిగ, జోగు నాగభూషణం మాదిగ, కల్లేపల్లి బాలరాజు మాదిగ, సుమన్ మాదిగ, సిద్ధులు మాదిగ, వరుణ్ మాదిగ, ఎర్ర నవీన్ మాదిగ, సుదర్శన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను ఆపండి పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

- **బాల్యవివాహాలను ఆపండి పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.**

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 10:** రంగారెడ్డి జిల్లా ప్రజావాణికి 29 ఫిర్యాదులు.. రెవెన్యూ శాఖ - 13, ఇతర శాఖలు 16, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 29 ఫిర్యాదులు అందాయి.ప్రజలు తమ సమస్యలను కలెక్టర్‌కు వినిపిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ:- ప్రజావాణి కార్యక్రమంలో అందిన వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే పరిష్కరించాలని,పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 13,ఇతర శాఖలకు 16, మొత్తం 29 దరఖాస్తులు అందాయని తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన కలెక్టర్,సంక్షేమ హాస్టళ్లు,గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు.జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా అవగాహన కల్పించాలి, పత్తి,వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.తరువాత కలెక్టర్ బాల్యవివాహాలను ఆపండి పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల అధికారులు, మండల తహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.



# అందెశ్రీ మరణం తెలంగాణ జాతికి తీరని లోటు



- **మాజీ మంత్రి జీవన్ రెడ్డి**
- **జగిత్యాల ఇందిరా భవన్లో అందెశ్రీ మృతికి ఘన నివాళులు.**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** ప్రజాకవి, జానపద వాగ్గేయకారుడు అందెశ్రీ మృతి పై సంతాపం వ్యక్తం చేస్తూ, జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో కాంగ్రెసు పార్టీ ఆద్వర్యంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అందెశ్రీ చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అందెశ్రీ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు.

**మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ**

అందెశ్రీ రాసిన తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ..జననీ జయ కేతనంతోపాటు ఆయన రాసిన పాటలు ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి రగిలించాయి.తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు సాహితీ వేత్తగా,

సమాజానికి మాయ మై పోతున్నాడు మనిషన్నవాడు అని పాటలో అంతరించి పోతున్న మానవ విలువలకు అద్దం పట్టేలా రాసి సమాజాన్ని నెలకొల్పారు.అందెశ్రీ రాసిన జయ జయహే గీతాన్ని సి ఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర గీతంగా ప్రకటించారు.అందెశ్రీ కి 2014 లో రాష్ట్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డ్ కోసం ప్రతిపాదించినప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. అందెశ్రీ సేవలకు గుర్తుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, పద్మశ్రీ అవార్డ్ ప్రకటింప చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని జీవన్ రెడ్డి కోరారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
10 నవంబర్ 2025


# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**రోడ్డు ప్రమాదాల స్పాట్లను గుర్తించి...వెంటనే నివారణ చర్యలు చేపట్టండి**






జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నేటిసాక్షి, నల్లగొండ :** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రోడ్డు భద్రత జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఇటీవల కాలంలో వివిధ కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయని, దీనివల్ల మనుషుల ప్రాణాలు పోయి కుటుంబాలు వీధిన పడుతున్నాయి, రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మానవ తప్పిదాల వల్ల రొడ్డు ప్రామాదాలు జరగకుండా చూడాలని, ఇందుకు వివిధ శాఖలు సమన్వయంతో వ్యక్తిగత శ్రద్ధ వహించి, పని చేయాలని, రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను గుర్తించి, ఇకపై అక్కడ ప్రమాదాలు సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ప్రత్యేకించి పోలీస్ శాఖ గుర్తించిన బ్లాక్ స్పాట్లు, సూచించిన ప్రదేశాలలో ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బి,నేషనల్ హైవే, అలాగే ఇతర శాఖలు పూర్తి సహకారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలి, స్కూల్ బస్సుల వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రతి స్కూలు వాహనానికి సైడ్ మిర్రర్లు ఏర్పాటు చేయడమే కాకుండా, బస్సులో సహాయకున్ని తప్పనిసరిగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని వారి నుండి ఇండెమినెట్ బాండును తప్పనిసరిగా తీసుకోవాలి ఆదేశించారు. ఆర్టీసీ బస్సుల ద్వారా యాక్సిడెంట్లు జరగకుండా ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలని, ప్రమాదాలను నివారించేందుకు అన్ని వాహనాలకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇటీవల వర్షాల వల్ల చిట్యాల అండర్ పాస్ వద్ద నీరు నిలిచిపోయి ట్రాఫిక్ ఏర్పడటం జరిగిందని, ఈ విషయంపై ఇరిగేషన్, నేషనల్ హై వే, ఆర్ అండ్ బి తదితర శాఖలు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇదే సమస్య ఇనుపాముల వద్ద కూడా గుర్తించడం జరిగిందని, పోలీసు అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, దానిపై కూడా తక్షణం స్పందించాలని ఆదేశించారు. మర్రిగూడా బైపాస్ వద్ద రోడ్డుపై గుంతలు పడినందున మొరం వేయించారని అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ శరాత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, జిల్లాకు సంబంధించిన వివిధ రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పోలీసు శాఖ ఎప్పటికప్పుడు గుర్తించి, సంబంధిత శాఖ అధికారులకు అధికారికంగా తెలియజేయడం జరుగుతున్నదని, వీటన్నిటినిపై తక్షణమే స్పందించి, ప్రమాదాలు నివారించాలని, చిట్యాల అండర్ పాస్ వద్ద వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల నాలుగైదు రోజులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగిందని, దీనికి శాశ్వత పరిష్కారం కనుక్కోవాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. సర్వీస్ రోడ్లు లేకుండా పెట్రోల్ బంకులు నిర్వహిస్తున్న వారికి నోటీసులు జారీ చేసి, సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేకించి ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, నల్గొండ పట్టణంలో క్లాక్ టవర్, వైఎస్ఆర్ చౌరస్తా తదితర చౌరస్తాలలో లైటింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ తో కోరారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, ఆర్ఎమ్ ఆర్టిసి. కె. జానీ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, డీఎస్పీ శివరాం రెడ్డి, పోలీస్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# ఏపీ మోడల్ బాలికల స్కూలులో ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ

- **జూపాడుబంగ్లా మండల పరిధిలోని ఏపీ మోడల్ బాలికల స్కూలులో ..ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారు ఆకస్మికంగా తనిఖీ**



**నేటి సాక్షి: జూపాడుబంగ్లా నవంబర్ 10 :** నందికొట్కూరు తాలూకా జూపాడుబంగ్లా మండల కేంద్రం లోని ఎపి. మోడల్ బాలికల స్కూల్లో నందికొట్కూరు ఎమ్మెల్యే. గిత్త. జయసూర్య పాఠశాల నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పాఠశాలలోని వంట గది, ఇతర గదులు మరియు పరిసరాల పరిశుభ్రతను విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగినది పాఠశాల పరిసరాలు, ముఖ్యంగా వంట గది అపరిశుభ్రంగా ఉన్నాయని గుర్తించారు. ఎమ్మెల్యే గారు చెప్పడం జరిగింది. అనంతరం విద్యార్థులతో సమావేశమై కలిసి భోజనం చేయడం జరిగింది. పిల్లల సమస్యలను అడిగి తెసుకున్నారు. వారి సమస్యలను విని ఆమె నివ్వెరపోయారు ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారు ప్రిన్సిపాల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు విద్యార్థులకు, సామర్థ్యానికి సరిపడా మధ్యాహ్న భోజనాలు లేకపోవడంపై అసహనం వ్యక్తము చేశారు. అనంతరం సంరక్షకురాలు గారిని వసతి గృహాలకు సంబంధించి నిర్వహణను పరిశీలించి మంచిగా పెట్టుకోవాలని సూచించడం జరిగింది. నిర్వహణ భాగంగా గతంలో జరిగిన ఒక సంఘటనపై మాట్లాడుతూ స్కూల్ సౌకర్యాలపై అందిన ఫిర్యాదుల మేరకే ఆకస్మికంగా తనిఖీ అని అన్నారు. వసతి గృహ సంరక్షణపై ఉన్నతాధికారికి ఫోన్ చేసి ఫిర్యాదు చేసి మరల ఇటువంటి సంఘటన జరగకుండా చూసుకోవాలని తెలియజేయడం జరిగింది, ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారు హెచ్చరించడమైనది. పిల్లల ఆరోగ్యంతో చెలగాట మాడరాదన్నారు. వేగవంతంగా వారి సమస్యల పరిష్కార దిశగా సిబ్బంది అడుగులు వేయాలని లేకుంటే ఉపేక్షించే లేదని చెప్పారు. ఎమ్మెల్యే గిత్త జయసూర్య హెచ్చరించడమైనది. ఈ కార్యక్రమంలో జూపాడుబంగ్లా నాయకులు గ్రామ పెద్దలు, మండల కన్వీనర్, గుండ్రెడ్డిమోహన్ రెడ్డి, జంగాల పెద్దన్న, కడియం వెంకటేశ్వర్లు, యాదవ్, పరమేశ్వర రెడ్డి, రవి కాంత్, గిరీశ్వర్ రెడ్డి, పిక్కిలి, శ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డి, నారాయణ రెడ్డి, దొరబాబు, ప్రసన్న రెడ్డి, పల్చని మహేశ్వర రెడ్డి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వం అధికారులు పాల్గొన్నారు

# ముఖ్య మంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం



ఎమ్మెల్యే. గిత్త. జయసూర్య.

**నేటి సాక్షి:జూపాడుబంగ్లా నవంబర్ 10 :** జూపాడుబంగ్లా మండల పరిధిలోని లబ్ధిదారులకు రూ. 3,90,367 /- విలువైన ముఖ్యమంత్రి సహాయనిది (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ ఎమ్మెల్యే గిత్త,1) మండ్లెం గ్రామానికి చెందిన నాగన్న గారికి 14, 848/- రూపాయలు 2) జూపాడుబంగ్లా గ్రామానికి చెందిన మోతే శేఖర్ గారికి 12,000/- రూపాయలు మరియు 3) అబ్దుల్ సత్తార్ గారికి 27,219/- రూపాయలు 4) పోతులపాడు గ్రామానికి చెందిన శేషమ్మ గారికి 25, 655/- రూపాయలు 5) తరిగోపుల గ్రామానికి చెందిన రిత్విన్ గారికి 3,10,645/- రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారు గ్రామ నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో :- జూపాడుబంగ్లా మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, జంగాల పెద్దన్న, కడియం వెంకటేశ్వర్లు యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, రవికాంత్, గిరీశ్వర్ రెడ్డి, పిక్కిలి శ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, దొరబాబు, ప్రసన్న రెడ్డి, పల్చని మహేశ్వర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు, పాల్గొన్నారు.

# జెండాలు ,తోరణాలు తొలగించడం హేయమైన చర్య

- **రావన్న ప్రజల గుండెల్లో ఉన్నారు..**
- **సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్..**



**నేటి సాక్షి పాలేరు ,నవంబర్ 10 :** అమరవీరుల స్తూపాల దగ్గర కట్టిన జెండాలు , తోరణాలు తొలిగించినంత మాత్రానా విప్లవ చరిత్ర చెరిగిపోనిదని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ అన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పిండిప్రోలు గ్రామంలో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రావన్న స్తూపం వద్ద పార్టీ కార్యకర్తలు కట్టిన జెండాలను ,తోరణాలను తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు.. ఆదివాసుల కోసం , పేదవారి కోసం అనేక పోరాటాలు సాగించిన ఆయన ను ప్రజల గుండెల్లో నుండి తీసివేయలేరని అన్నారు.. ఇలాంటి చర్యలను ప్రజాస్వామికవాదులు అందరూ ఖండించాలని పిలుపునిచ్చారు..

# మరకత శివలింగాన్ని దర్శించుకున్న హైడ్రా కమిషనర్

**రంగనాథ్ సతీమణి లావణ్య**



**శంకర్‌పల్లి: నవంబర్ 10: ( నేటి సాక్షి):** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కార్తీక సోమవారం ఉదయం బ్రహ్మ ముహూర్తమున హైడ్రా కమిషనర్ రంగనాథ్ సతీమణి లావణ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ఆలయ నిర్వాహకులు ఆమెను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్తీక సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, కమిటీ సభ్యుడు హన్మంతు, అర్చకులు సాయి శివ, ప్రమోద్, వీరేష్ ఉన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన నాయి బ్రాహ్మణ సభ్యులు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని నాయి బ్రాహ్మణుడు వీరబాబు గత కొంతకాలంగా వెరీ కోసిస్ వ్యాధితో బాధపడుతూ కుటుంబ పోషణ ఇబ్బందికరంగా ఉండటంతో, విషయం తెలుసుకున్న పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఆదివారం వీరబాబు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వీరబాబు కి నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు ఎప్పుడు అండగా ఉంటారని, ఏ కష్టం వచ్చినా మేము ఉన్నామని భరోసా ఇచ్చారు. పట్టణ నాయి బ్రాహ్మణ సభ్యులు సహకారంతో రూ. 31వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్, ఉపాధ్యాయ బిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్, గౌరవ అధ్యక్షులు హనుమంతు, పట్టణ అధ్యక్షులు నరసింహ, కార్యదర్శి సైదులు, నాగవెల్లి యాదగిరి, రవి తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ రైతులకు మూడు నెలల్లో పట్టా పాపుపుస్తకాలు ..



**నేటి సాక్షి నారాయణపేట నవంబర్ 10 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో సర్వేనెంబర్ 449లో పట్టాగలిగి సాగు చేసుకుంటున్నా రైతులకు 3నెలల్లో పట్టాపాసుపుస్తకాలు ఇవ్వనున్నట్లు డిసిసి మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీ కుంభం శివకుమార్ రెడ్డి తెలిపినట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యమోహన్ రెడ్డి గారు తెలిపారు. మరికల్ పట్టణ కేంద్రంలో సూర్యచంద్ర ఫంక్షన్ హాల్ లో జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ 1968లో అనాటి ఇందిరాగాంధీ హయాంలో మరికల్ లోని 90 కుటుంబాలకు చెందిన పేదలకు పట్టాలు ఇచ్చిందన్నారు అభుమిని నమ్ముకుని బతుకుతున్న రైతుకుటుంబాలను గత ప్రభుత్వం దౌర్జన్యంగా భూములు లాక్కోవాలని చూసిందన్నారు .ఎర్రజెండా రైతులకు అండగా నిలబడి పోరాడి భూములు సాధించుకోవడం జరిగిందన్నారు.గత ఎన్నికల్లో రైతులు టిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారన్నారు .ప్రభుత్వం మూడు నెలల్లో పట్టా పాసుపుస్తకాలు ఇవ్వడానికి ఒప్పుకున్నందున ప్రభుత్వానికి మరియు శివకుమార్ రెడ్డి గార్లకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు, కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం, భీమరాజ్ , వెంకట్రాములు,మల్లయ్య, గోవర్ధన్,సుదర్షన్, రాజామల్లేష్,టైసన్ రఘు,గోరేఖాజా మరియు భూ బాధితులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# ప్రభుత్వ ఎంపీపీ స్కూల్ కు దారి చూపెట్టండి!



- విద్యార్థులతో కలిసి, దారి చూపాలని వేడుకుంటున్న సమతా సైనిక్ దళ్ జిల్లా ఉపాధ్యక్షుడు సగినాల.సురేష్...

**నేటి సాక్షి కొత్తపల్లె నవంబర్ ఎదురుపాడు :** కొత్త పల్లి మండలంలోని, వెదురుపాడు గ్రామంలో ఉన్న "ప్రభుత్వ ఎంపిపి స్కూలుకు రాస్తా చూపించండి మహా ప్రభు" అని విద్యార్థులతో కలిసి సమతా స్థానిక దళ్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సగినాల సురేష్, మండల అధ్యక్షుడు నేరేడు పుల్లయ్య, తదితర నాయకులు ప్రభుత్వాన్ని, అధికారులను వేడుకుంటున్నారు ఈ సందర్భంగా ఎక్కడ మూడు అడుగుల రోడ్డులో స్కూలుకు పిల్లలు ఎలా పోతారని సమతా సైనిక్ దల్ సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సగినాల.సురేష్, కొత్తపల్లి మండలం అధ్యక్షుడు నేరేడు.పుల్లయ్య పగిడిమాన్.రవి, పగిడిమాన్ బాలేసు, నేరేడు.బాబు నేరేడు.వీరన్న లు ఖండించారు గత ఐదారు సంవత్సరాలగా ఈ స్కూలుకు రాస్తా లేదని విషయంపై ప్రజా సంఘాలు స్పందించి మండల అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా కూడా, అధికారుల వైఖరి నిర్లక్ష్యంతో ఉందని పాఠశాలకు ఇంతవరకు రస్తా చూప లేదన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఎదు-రుపాడు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు దారి ఏర్పాటు చేయాలని కోరారు.అధికారులు త్వరగా రస్తా ఏర్పాటు చేయకపోతే సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో, అన్ని ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమాన్ని ఉధృత చేస్తామని సగినాల.సురేష్ నేరేడు.పుల్లయ్య లు అన్నారు.

# డబుల్ రోడ్డు నిర్లక్ష్యం పై ఎమ్మెల్యే కు యువజన సంఘాల హెచ్చరిక



- మండల కేంద్రము లో యువజన సంఘాలు ప్రెస్ మీట్

**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్ :** గన్నేరువరం మండల కేంద్రము లో సోమవారం డబుల్ రోడ్డు నిర్మాణ పనుల నిర్లక్ష్యం పై పార్టీలకతీతంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ డబుల్ రోడ్డు పనుల గురించి నిర్లక్ష్యం వహిస్తే గతం లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు పట్టిన గతే ప్రస్తుతం ఎమ్మెల్యే కవ్వంపెల్లి కి పడుతుందని మండల యువజన సంఘాల నాయకులు హెచ్చరించారు.గతంలో రసమయి 10 సంవత్సరాలు పాలించి డబుల్ రోడ్డు వేయకపోవడంతో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం చేపడితే ఆ ఉద్యమం లో కవ్వంపెల్లి పాల్గొని డబుల్ రోడ్డు నిర్మాణం ప్రచార అస్త్రంగా మార్చుకుని నన్ను గెలిపిస్తే వంద రోజుల్లో ప్రారంభించి, పూర్తి చేస్తామని ప్రజలకు ఉచిత హామీలను హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చారని డబుల్ రోడ్డు సంగతి పూర్తిగా మరిచిపోయారని ఆరోపించారు.మరియు కల్వర్టు లు కుంగిపోయి వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నారని, రాకపోకలు స్తంభిస్తున్నాయని, వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారంలో ఉండి కవ్వంపెల్లి చేసింది ఏమి లేదని, నిర్లక్ష్యం వహిస్తే, వారం రోజుల్లో డబుల్ రోడ్డు పనులు ప్రారంభించక పోతే రాజీవ్ రహదారిపై గతంలో తలపెట్టిన విధంగానే యువజన సంఘాల ఆధ్వర్యంలో అన్ని పార్టీల సహకారం తో మహా ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా అభివృద్ధి పని చేసింది లేదని, ఇప్పటికైనా మండలం అభివృద్ధి పై దృష్టి పెట్టాలని లేకపోతే ప్రజల ఆగ్రహం కు గురికాక తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాలవ నాగరాజు తాడూరి వంశీధర్ రెడ్డి, సమ్మెట అనిల్, గంట గౌతమ్, సంధవేణి ప్రశాంత్, నూకల చింటూ, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కుల ధ్రువీకరణ పత్రం అందించడంలో జాప్యం ఎందుకో..?

- ధరణి ఆపరేటర్ చరవాణితో మూవీతో కాలక్షేపం..
- అప్లికేషన్ పేపర్లు సైతం గల్లంతు..
- తైలం అందితేనే సర్టిఫికెట్ల తాళం ఓపెన్..
- పైరవీలు చేసిన స్థానికేతరులకు ఇప్పటికే పలువురికి సర్టిఫికెట్ల మంజూరు..
- ఇచ్చింది వాస్తవమే ఐతే ఏంటి అంటూ తహసీల్దార్ గరం గరం..





**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** దేవుడు వరం ఇచ్చిన పూజారి కనికరించడం లేదు అనే సామెతకు నిలువెత్తు నిదర్శనం ఉంది ఆ అధికారి పనితీరు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సర్టిఫికెట్ల కోసం ప్రజలు అర్జీ పెట్టుకొని చెప్పులు అరిగేల తిరిగిన ప్రయోజనం మాత్రం శూన్యంగానే మారింది. సంబంధిత అధికారి ఆర్ ఐ ఇచ్చిన దరఖాస్తులు దర్యాప్తు చేసి సంతకాలు పెట్టిన తహసీల్దార్ నిర్లక్ష్యం వాళ్ళ నిరుపేదలకు సేవలు అందడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి పనికి తైలం అందితేనే సర్టిఫికెట్ల తాళం ఓపెన్ చేస్తామంటూ సిబ్బంది తమ చేతివటం చూపిస్తున్నారని ఆరోపించారు. సర్టిఫికెట్లకై భూమి సంబంధిత సమస్యలతో వచ్చిన ప్రజలకు ధరణి ఆపరేటర్ చరవాణితో మూవీతో కాలక్షేపంచేస్తూ దర్శనం ఇవ్వడం దీనికి నిదర్శనమని అనుకుంటున్నారు.అర్జీలు పెట్టి రోజులు గడిచిన ఎన్ని సార్లు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన ఫలితం లేకపోగా పైరవీలు చేసిన స్థానికేతరులకు ఇప్పటికే పలువురికి సర్టిఫికెట్ల మంజూరు చేశారని కనీసం ఎవ్వరు పట్టించుకున్న పాపాన పోవడం లేదని పేర్కొన్నారు. తహసీల్దార్ నిర్లక్ష్యం వాళ్ళ సిబ్బంది చేతివటంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. చివరికి తిరిగి తిరిగి అలసిన ప్రజలు కనీసం మా అప్లికేషన్ లు మాకు ఇవ్వండి అంటూ అడిగిన పేపర్లు సైతం గల్లంతు అయ్యాయని సమాధానం ఇచ్చారని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోని నిరుపేదలకు సక్రమంగా అందావలసిన సర్టిఫికెట్లు ఇప్పించాలని పలువురు కోరుతున్నారు. ఇది ఇలా ఉంటే స్థానికేతరులకు ఫిరవిలతో సర్టిఫికెట్లు అందించడం పట్ల నేటి సాక్షి ప్రతినిధి వివరణ కోరగా సర్టిఫికెట్ ఇచ్చింది వాస్తవమేనని ఐతే ఏంటి మీరు ఎవ్వరు అడగడానికి అంటూ దురుసుగా మాట్లాడటం విశేషం.

# ప్రశ్నిస్తే గొంతులు కోస్తారా-గిరిజన యువకుడుపై దాడి దారుణం

## ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్ర ఆగ్రహం




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండలం, ఎరుకల కులానికి చెందిన యువకుడు బడనపురి గోపాల్‌పై జరిగిన భౌతిక దాడి దారుణమని తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దిల గురుమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను పరిశీలించినట్లయితే, గోపాల్ ఇంటిలోకి చొరబడి కొంతమంది వ్యక్తులు దారుణంగా దాడి చేశారని, కత్తితో గొంతు కోయడానికి ప్రయత్నించి ఎడమ తొడపై, మెడపై తీవ్ర గాయాలు చేశారని ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ దాడి పూర్తిగా కుల వివక్షతో ప్రేరేపితమైందని, ఇటీవల ఇలాంటివి ఎక్కువగా జరుగుతున్నాయని ఎస్టీ కమిషన్ కు వివరించారు.ఎంపీ గురుమూర్తి ఈ ఘటనను అత్యంత దుర్మార్గమైన, అమానుషమైన చర్యగా పేర్కొన్నారు. ఈ దాడి కేవలం ఒక వ్యక్తిపై కాకుండా, సమాజంలోని గిరిజన హక్కులపై దాడిగా భావిస్తున్నామని తెలిపారు. "ప్రశ్నిస్తే గొంతులు కోస్తారా" కుల వివక్షతో ప్రేరేపితమైన ఈ చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం" అని ఎంపీ గురుమూర్తి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇటువంటి ఘటనలు తరచూ జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందని, ఇది సామాజిక సమానత్వానికి పెద్ద ముప్పుగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.జాతీయ ఎస్టీ కమిషన్‌ను , ఈ దాడి పై షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలపై అత్యాచారాల నివారణ చట్టం, 1989 ప్రకారం విచారించాలని తిరుపతి ఎంపీ విజ్ఞప్తి చేశారు. కమిషన్ వెంటనే సుమోటుగా విచారణ ప్రారంభించి, బాధితుడు గోపాల్, అతని కుటుంబ సభ్యులకు తగిన రక్షణ కల్పించడంతో పాటు తక్షణ పరిహారం చెల్లించాలని కోరారు. నిందితులను కఠినంగా శిక్షించాల్సిందిగా ఎంపీ డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు పారదర్శకంగా విచారణ జరపాలని కోరారు.

# వాసంశెట్టి నరసింహయ్యకు నివాళులర్పించిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**నేటి సాక్షి పాలేరు ,నవంబర్ 10 :** కూసుమంచి మండలం పెరిక సింగారం గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి నరసింహయ్య అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు .. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు నరసింహయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు .. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. ఈ సందర్భంగా భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 1962 నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన నరసింహయ్య మృతి కాంగ్రెస్ కి తీరని లోటు అని అన్నారు. నివాళు లర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చాట్ల పరుశురాం , బానోతు రామ్ కుమార్ , మాజీ ఎంపీపీ ఎడవల్లి ముత్తయ్య ఉన్నారు ..

# మరికల్ చౌరస్తాలో మైకుల ఏర్పాటు.

మైకులకు 1,50,000 వితరణ....



**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 10 :** మరికల్: నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తా ఐమాక్స్ లైట్ స్తంభానికి, శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మైక్ లను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా దసరాకట్ట దగ్గర ధ్వజ స్తంభానికి నూతనంగా మైకులను ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి మైకులను మరికల్ శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. మైకులకు నిధులను మరికల్ గ్రామానికి చెందిన కేశవులు అందజేయడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# దాడి చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి

ఎస్సీ సంఘాలు డిమాండ్.



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 10 :** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం కాటి పేరి గ్రామం వద్ద సొసైటీ సభ్యుల భూములలో కొంతమంది దున్నుతుండగా మాజీ ఎంపీటీసీ సభ్యుడు భాస్కర్ ప్రశ్నించగా ఆయనపై పెద్ద అబ్బోడు, వెంకటరమణ, గంగిరెడ్డి, జయశంకర్, రాజమ్మ, తదితరులు దాడికి పాల్పడి కులం పేరుతో దూషించారని. మాజీ ఎంపీటీసీ సభ్యుడు భాస్కర్ పై కులం పేరుతో దూషించి దాడికి పాల్పడిన వారిపై చట్ట ప్రకారం శిక్షించాలని ఎస్సీ సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు.

# రాజ్యాంగ హక్కుల సాధన సభ ను విజయవంతం చేద్దాం

## హలో మాల చలో ఢిల్లీ



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హలో మాలా చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నాయకులు తెలిపారు . గన్నేరువరం మండల కేంద్రంలో సోమవారం మాలల ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగే రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్లమెంటుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలని, మాలల సర్వతోముఖాభివృద్ధి కోసం జాతీయ స్థాయిలో ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 15 నుండి 20 శాతానికి పెంచడంతో పాటు, దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలని, న్యాయస్థానాలు, రాజ్యసభల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. కరెన్సీ నోట్లపై డాక్టర్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలని సూచించారు కార్యక్రమం అనంతరం కవిశ్రీ అందెశ్రీకి నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య,వెన్నె రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, నియోజకవర్గం ఇన్చార్జి లింగం పల్లి కుమార్, మండలం గౌరవ అధ్యక్షు న్యాత సుధాకర్, అధ్యక్షుడు హనుమండ్ల మల్లేశం, తుమ్మ ప్రభాకర్,న్యాత శ్రీనివాస్, రాజేందర్,నక్క అంజయ్య, సుంకరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పలకరింపులు.. పరామర్శలు..!

## పాకాల మండలం పార్టీ నేతలతో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాకాల మండలంలో పర్యటించారు. ముందుగా ఇ.పాలగుట్టపల్లి పంచాయతీ వరదప్ప నాయుడు పేటకు చెందిన పార్టీ సీనియర్ నాయకుడు రామ లింగారెడ్డి ఇటీవల ఆకస్మికంగా మరణించగా వారి కుటుంబాన్ని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పరామర్శించారు. అలాగే పెద్ద రామాపురం పంచాయతీ చిగరపల్లి హరిజనవాడకు చెందిన పార్టీ నేత సుబ్రమణ్యం తల్లి వల్లెమ్మ దశదిన కర్మక్రియలకు హాజరయ్యారు. ఆ తరువాత యనమలవారి పల్లికి చెందిన శేఖర్ అమ్మ బుజ్జమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. ఉప్పరపల్లి పంచాయతీ రామిరెడ్డి గారి ఇండ్లుకు చెందిన పార్టీ సీనియర్ నేత సుబ్రమణ్యరెడ్డి సోదరుడు నచ్చుకూరు దొరస్వామిరెడ్డి దశదిన కర్మక్రియలకు హాజరై ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అంతకు ముందు పాకాల పట్టణంకు చెందిన వైసీపీనేత సెంధిల్ కుమార్ చిన్నాన్న ఆర్ కుమరేశన్ కర్మక్రియలకు హాజరయ్యారు. ఈ పర్యటనలో ఆయా గ్రామాల్లోని పార్టీ నేతలు, పెద్దలను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆత్మీయంగా పలుకరించారు. ఆ కుటుంబాలను పరామర్శించిన వారిలో నంగా నరేష్ రెడ్డి, భాస్కర్ నాయుడు, కపిలేశ్వర్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, బాబు రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, జ్యోతిశ్వర్ రెడ్డి, మునిరత్నం రెడ్డి, గౌరీ శంకర్ రాజు ,భాను మహేష్, ప్రదీప్, సుబ్రహ్మణ్యం, విశ్వనాథం, షణ్ముగం, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- గ్రీవెన్సెస్ లో వచ్చిన ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గిత్త.జయ సూర్య



**నేటి సాక్షి జూపాడుబంగ్లా నవంబర్ 10 :** జూపాడుబంగ్లా ఎంపీడీఓ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన గ్రీవెన్సెస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమంలో ఎంపిడిఓ . గోపి కృష్ణ ఆధ్వర్యంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుండి సమస్యల వినతులను ఎమ్మెల్యే గిత్త.జయసూర్య స్వీకరించడం జరిగింది. గ్రామంలోని, సమస్యలకు ప్రతి సమస్య అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే. ఇప్పుడు వచ్చిన అర్జీ మళ్ళీ మళ్ళీ నాకు రాకూడదు అని అధికారులకు హెచ్చరించారు. మరియు ఇతర సమస్యలపై ప్రజలు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ మండల వారీగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుండి వినతిపత్రలు స్వీకరించారు. నీటి సరఫరా, రహదారులు పింఛన్లు విద్యుత్ ఆరోగ్య సదుపాయాలు వంటి కీలక సమస్యలు ను ప్రజలకు ఈ సందర్భంగా వివరించారు.ప్రతి సమస్య ను శ్రద్ధగా విని, తగిన శాఖల అధికారులతో సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే తన పాలనలో ప్రధాన లక్ష్యమని , అభివృద్ధి కి, నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రజలు తమ సమస్య లను నేరుగా చెప్పేందుకు ఈ తరహా వేదికలు ఎంతో ఉపయోగం పడుతయని, ప్రజలు ఎపుడైనా తెలియజేయండి. ప్రజల విశ్వాసం తనకు బలమని, వారి అవసరలే తన ప్రాధాన్యత లని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య చర్చించి, త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జూపాడుబంగ్లా అధికారులు రెవెన్యూ సిబ్బంది . ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలు మండల అధికారులు, జూపాడుబంగ్లా మండల నాయకులు సోషల్ మీడియా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఓంగార్డు కుటుంబానికి భరోసా

## హెూం గార్డ్స్ కి ప్రమాద భీమా, ఆరోగ్య భీమా పై అవగాహన




**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఏచ్ డి ఎఫ్ సి బ్యాంక్ బజాజ్ అల్లియన్స్ వారి ఆద్వర్యంలో వికారాబాద్ జిల్లా పోలీసు హెూం గార్డ్స్ కి ప్రమాద భీమా, ఆరోగ్య భీమా పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమలో సంబందిత బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ,ఏచ్ డి ఎఫ్ సి బ్యాంక్ లో హెూమ్ గార్డ్స్ శాలరీ అకౌంట్ కలిగి ఉండి, నెలలో కనీసం ఒకసారైనా ఏచ్ డి ఎఫ్ సి ఎటిఎం కార్డు ఉపయోగించి ఏదైనా కొనుగోలు జరిపి ఉన్నప్పుడు, అకౌంట్ హెూల్డెర్స్ ఎధైన ప్రమాదం జరిగి మరణిస్తే వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు 40 లక్షల రూపాయలు పొందవచ్చు . అధేవిధంగా బజాజ్ అల్లియన్స్ లో ప్రతి సంవత్సరం 11650 రూపాయలు హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తే కుటుంబం లోని నలుగురు (భార్య/భర్త తో పాటు ఇద్దరు పిల్లలు ) సభ్యులకు భీమా వర్తిస్తుందని, ఎధైన ప్రమాదం జరిగితే సభ్యులకు 33 లక్షల రూపాయల వరకు ఆరోగ్య భీమా వర్తిస్తుందని తెలిపారు. అధే విధంగా ప్రతి సంవత్సరం 10000 రూపాయల వరకు సభ్యులకు ఒపీడీ సదుపాయం ఉ ంటుందని చెప్పారు.ఈ సంధర్భంగా జిల్లా ఎస్పి శ్రీ కె.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలు ఎప్పుడైనా ఊహించకుండా వస్తాయని ప్రమాదాలు జరిగినప్పుడు ఇలాంటి బీమా సౌకర్యాలు కలిగి ఉండకపోతే ఆర్థికంగా మానసికంగా సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుందని అన్నారు.ప్రతి ఒక్కరు ముందు జాగ్రత్తగా భీమాని కలిగి ఉండాలని బీమా ప్రతి ఒక్కరి జీవితానికి ధీమా కలిగిస్తుందని తెలిపారు. జీవిత బీమాలు కలిగి ఉండడం వల్ల కుటుంబ యజమాని మరణిస్తే అతనిపై ఆధారపడ్డ వారికి ఆర్థిక సహాయం చేకూరుతుందని తెలిపారు. పైన తెలిపిన విధంగా ప్రతి ఒక్కరూ బ్యాంకు వాళ్ళు ఇచ్చే ఇన్సూరెన్స్ కంపెనీలు కల్పించే సదుపాయాలను దృష్టిలో ఉంచుకొని ఎవరి ప్రోద్భలం లేకుండా స్వచ్ఛందంగా భీమా చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆర్థిక క్రమశిక్షణను పాటించాలని ఎవరు కూడా ఆశపడి సులభంగా డబ్బు సంపాదించాలనే కోరికతో మట్కా,జూదం,ఆన్లైన్ గేమ్స్,లాటరీ, వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉ ండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ బి. రాములు నాయక్,ఏ ఆర్ డిఎస్పి వీరేష్, సత్యనారాయణ రావు వైస్ ప్రెసిడెంట్ ఏచ్ డి ఎఫ్ సి, పృథ్వి అంబాటి. డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ ఏచ్ డి ఎఫ్ సి, ఎం. బాలకృష్ణ మేనేజర్ ఏచ్ డి ఎఫ్ సి, ప్రకాష్ రెడ్డి రీజనల్ హెడ్ బజాజ్ అల్లియన్స్, కే పవన్ కుమార్ మేనేజర్ ఏచ్ డి ఎఫ్ సి ఆర్ ఐ అడ్మిన్, దేవిడ్ విజయ్ కుమార్, ఆర్ఎస్ఐ లు శ్రీశైలం,శివ,ఇతరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత



**నేటి సాక్షి మహబూబాబా ద్ ( భూక్యా రవి) నవంబర్ 10 :** దంతాలపల్లి మండలంలో ఖమ్మం నుండి వరంగల్ వైపు వెళ్తున్న ఏపీ 02టీసీ 2893 నంబర్ గల లారీని దంతాలపల్లి శివారులోని రాజస్థాన్ దాబా వద్ద పోలీసులు మరియు జిల్లా సివిల్ సప్లై అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో లారీలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్ భారీ మొత్తంలో గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై దంతాలపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# జిల్లా ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా..

## డా. కీసరం పరంజ్యోతి ఏకగ్రీవంగా ఎన్నిక



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా డా. కీసరం పరంజ్యోతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం చిత్తూరులో షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా సంఘ ఎన్నికలను రాష్ట్ర అధ్యక్షులు నాగిశెట్టి ధర్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడుగా డా. కీసరం పరంజ్యోతి, గౌరవ అధ్యక్షులుగా నాగరాజ, స్టేట్ అడ్వైజరీ కమిటీ మెంబర్ గా బాబు, ప్రధాన కార్యదర్శిగా చిట్టిబాబు, కోశాధికారిగా విజయ్, ఉపాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, వేలయుధం, సంయుక్త కార్యదర్శిగా పవన్ కుమార్, వెంకటేశులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆదాం, మాధవన్, వజ్రవేలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పరంజ్యోతి మాట్లాడుతూ.. ఎస్సీ ల సంక్షేమానికి చేసిన కృషికి నన్ను గుర్తించి జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా నా బాధ్యత ఎస్సీ సంక్షేమం కోసం మరింత పెరిగిందన్నారు. సంక్షేమ బాధ్యతలు తీసుకున్న ప్రతి ఒక్కరు తమకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ లో బాధ్యత తీసుకున్న ప్రతి ఒక్కరు అధ్యక్షుడు డా. పరంజ్యోతికి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ శక్తిపీఠంలో వైభవోపేతంగా సహస్ర మసచక్ర హెూమం



**నేటి సాక్షి తిరుపతి బాదూరు బాల రామచంద్రాపురం :** మండలంలోని రాయల చెరువు లో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో సోమవారం శ్రీ కాలభైరవ నవరాత్రుల ఉత్సవాలు, కుర్తాళం సిద్దేశ్వరీ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వరానందభారతీ మహాస్వామి వారి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ కాలభైరవ స్వామి కి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆనంతరం శత సహస్ర మాషచక్ర (లక్ష మినప గారెలతో) నిర్వహిస్తున్న హెూమలలో భాగముగా ఆరవ రోజు 11,116 మాషచక్ర ములతో సకల ఆపదలను, కష్టములను, న్యాయస్థాన వివాదములను తొలగించే శ్రీ వటుక భైరవ హెూమము నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు

# అన్ని సామాజిక వర్గాలకు అండగా నిలుస్తాం



- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్.., మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తాం....
- ఆత్మీయ సమావేశంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, మాజీ మంత్రి పరసారత్నం

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి:**తిరుపతిలోని టిడిపి సీనియర్ నేత పరసారత్నం నివాసంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకి ఘన స్వాగతం పలికిన ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ప్రతినిధులు, కూటమి నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగి స్తామని.., వారి బాటలో నడుస్తూ అన్ని సామాజిక వర్గాలకు అండగా నిలుస్తామని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి పరసారత్నం ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్ఫూర్తితో ప్రజాసేవే పరమా వధిగా ముందుకు సాగుతూ.. ప్రజలకు సేవలు అందిస్తున్నామని వారు తెలియజేసారు. తిరుపతిలోని మాజీ మంత్రి పరసారత్నం నివాసంలో సోమవారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతకు ముందు తిరుపతి లోని వెస్ట్ చర్చ్, సాయిబాబా గుడి వీధి ప్రాంతానికి చేరుకున్న చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళకు మాజీ మంత్రి డాక్టర్ పరసారత్నం ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాల ప్రతినిధులు, సామాజికవేత్తలు, కళాకారులు, విద్యార్థి సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు సాదర స్వాగతం పలుకారు.ముందుగా పరసారత్నం నివాసంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పుష్పాలు సమర్పించి, ఘన నివాళులు అర్పించారు. వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పలువురిని పరసారత్నం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు పరిచయం చేశారు. అనంతరం కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాల ప్రతినిధులు, సామాజికవేత్తలు, కళాకారులు, విద్యార్థి సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు చిత్తూరు ఎంపీకి పుష్పగుచ్చాలు అందించి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.తర్వాత జరిగిన ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి పరసారత్నం.. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ...తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్న తీరును ప్రశంసించారు. ప్రసాదరావు లాంటి స్నేహశీలి, సౌమ్యులు, సేవా తత్పరత, గొప్ప నైపుణ్యం ఉన్న వారిని చిత్తూరు పార్లమెంటుకు ఎంపిక చేసి, ఎంపీగా గెలిపించిన సీఎం చంద్రబాబు నాయుడుకి ఈ సందర్భంగా పరసారత్నం ధన్యవాదాలు తెలియజేశారు. దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా సేవలందించడం అన్ని సామాజిక వర్గాలు తమ అదృష్టంగా భావిస్తున్నాయన్నారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ..చిత్తూరు పార్లమెంటు పరిధిలో క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ పటిష్టంగా ఉందని తెలిపారు. మరి ముఖ్యంగా పార్టీకి కార్యకర్తలు వెన్నుముకలా ఉన్నారని.., దీనికి తోడు తాను ప్రజల్లోకి వెళ్లడం, వారి ఆశీస్సులు, సియం చంద్రబాబు అందించిన తోడ్పాటు వల్లే తన గెలుపు సాధ్యమైందన్నారు. తన పై నమ్మకం ఉంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ ఆత్మీయ సమావేశంలో ఎపి ఫౌండేషన్ సభ్యులు చింతల సతీష్ చంద్ర,,శరత్ బాబు, నీరుగట్టు నగేష్,జాతీయ టూరిజం మాజీ డైరెక్టర్ సురేంద్ర రెడ్డి, ప్రముఖ కళాకారులు రామచంద్రా రెడ్డి, పున్నక సురేష్, చెన్న కేశవ, బాలాజీ, సురేష్ ,ఈశ్వరయ్య, నందిని, భార్గవి, రాజేష్ పలు అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు పరమ శివమ్, గోపి, ప్రసాద రావు, రిటైర్డ్ జడ్జి గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు

# దళితులకు స్మశాన వాటికకు స్థలానికి కేటాయించాలి



- పారుమంచాలలో దళితులకు స్మశాన వాటికకు స్థలానికి కేటాయించాలి.
- ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు వినతి..
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం రమేష్ బాబు....

**నేటి సాక్షి:జూపాడుబంగ్లా నవంబర్ :** జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామ దళిత 300 కుటుంబాలకు స్మశాన వాటికకు స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ఐదు ఎకరాల స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించి ఆదుకోవాలని నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్త జై సూర్య గారికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు మండల నాయకులు తిరుపతయ్య లు సోమవారం వినతి పత్రం అందించారు.. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం రమేష్ బాబు మాట్లాడుతూ జూపాడు బంగ్లా మండలం పారుమంచాల గ్రామ దళితులు గత అనేక సంవత్సరాలనుండి 10 సెంట్ల స్థలంలోని దాదాపు 300 కుటుంబాల ప్రజలు స్మశాన వాటికను ఉపయోగించుకుంటూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అనేకసార్లు పిజిఆర్ఎస్లో దరఖాస్తు చేసిన స్పందించిన పరిస్థితి లేదన్నారు.. అవునా గ్రామంలో అత్యధికంగా ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ భూములు ఉన్న గ్రామం పారమంచాలని అలాంటి గ్రామంలో స్మశాన వాటికకు స్థలం లేకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు.. తక్షణమే మీరైనా స్పందించి స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా స్మశాన వాటికకు స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు..

# దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు

- ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు
- జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** చట్టపరంగా విచారించి నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ అర్జీదారులకు భరోసా కల్పించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల వినతులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినతులను చట్టపరంగా విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు.జిల్లా ఎస్పీ జూమ్ ద్వారా జిల్లాలోని పోలీస్ అధికారులతో వర్చువల్ విధానంలో మాట్లాడారు. వచ్చిన అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకుని, వారి సమక్షంలోనే సంబంధిత పోలీస్ అధికారులతో వర్చువల్ విధానంలో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్టపరంగా విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. భార్యాభర్తలకు సంబంధించిన వివాదాలు వస్తే వీలైనంత వరకు ఇరువురికి కౌన్సెలింగ్ నిర్వహించి వారి మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకొని వారి ద్వారా కూడా కౌన్సెలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు తెలిపారు.జిల్లా ఎస్పీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ హెూంగార్డు పోస్టులు మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ముందుగా డబ్బులు తీసుకుని ప్రజలను మోసంచేసే



దళారుల మాటలు నమ్మి ఎవరూ మోసపోవద్దని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పూర్తిగా ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతాయని పేర్కొన్నారు. ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియా లేదా అనధికారిక ప్రకటనలను నమ్మకూడదని, ప్రజలు జాగ్రత్తగా ఉండి ఇలాంటి మోసగాళ్ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.కుటుంబ వివాదాలు, ఉద్యోగాల పేరిట మోసాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు, స్థల లాలకు సంబంధించిన వివాదాలు మరియు ఇతర పలు సమస్యల పరిష్కారం కోసం మొత్తం 62 మంది అర్జీలు స్వీకరించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ ఇన్స్పెక్టర్ యు. శ్రీనివాసరావు, మహిళా ఎస్ఐ రాజ్యలక్ష్మి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, అలాగే వర్చువల్ విధానంలో జిల్లాలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కి పెళ్లి ఆహ్వానం

ఆహ్వానం పత్రిక అందజేసిన మాజీ ఎమ్మెల్యే తోపు దుర్తి ప్రకాష్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చంద్రగిరి నియోజకవర్గం ఇంచార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి వెడ్డింగ్ ఇన్విటేషన్ అందజేసిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు.తన సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కూతురి ఈ నెల నవంబర్ 23 న వివాహానికి రావాలంటూ చంద్రగిరి నియోజకవర్గం ఇంచార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గారిని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు ఆహ్వానించారు. ఆయన ని కలిసిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వెడ్డింగ్ ఇన్విటేషన్ అందజేశారు. కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్న కోరారు

## వివిధ పార్టీలో నుంచి బిజెపి లో చేరికలు

మహేశ్వరం మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ ఆధ్వర్యంలో చేరికలు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 10 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో మాజీ ఎంపీపీ కుండే వెంకటేశ్ ఆధ్వర్యంలో.. వివిధ పార్టీల నుంచి బిజెపి పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ... పెద్దపులి నాగారం గ్రామంలో మారుతున్న రాజకీయాల పట్ల ఎంతో అనుభవం ఉన్నప్పటికీ చాలామందిని దూరం పెట్టడం జరుగుతుందని పార్టీలలో తగిన గుర్తింపు లేకే ప్రతి ఒక్కరూ నిరాశకి గురవుతున్నారని తగిన గుర్తింపు ఉండాలంటే నరేంద్ర మోడీ నాయకత్వంలో.. అది సాధ్యమని గమనించి ప్రతి ఒక్కరూ బిజెపి పార్టీలో చేరుతున్నట్టుగా వెంకటేష్ తెలియజేశారు

## నూతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా ..

బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ డి స్వర్ణకుమారి.



**నేటి సాక్షి వికారాబాద్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ డి స్వర్ణ కుమారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సివిల్ సర్జన్ ప్రమోషన్లలో డాక్టర్ స్వర్ణ కుమారి వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గా నియమించడం జరిగినది. గత మూడు సంవత్సరాలుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పదవి ఇన్చార్జిలతో కొనసాగించడం జరిగింది. ఇప్పుడు రెగ్యులర్డి డి ఏం & ఏచ్ ఓ గా డాక్టర్ స్వర్ణ కుమారి ని నియమించడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది మరియు ఇంచార్జ్ డి ఏం & ఏచ్ ఓ డాక్టర్ పవిత్ర డాక్టర్ స్వర్ణ కుమారి గారికి స్వాగతం పలికి పూల గుచ్చము శాలువతో సత్కరించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ ని అడిషనల్ కలెక్టర్లను కలిసి పుష్పగుచ్చం అందించడం జరిగినది. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్చం అందించడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
10 నవంబర్ 2025


# జస్టిస్ గవాయి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**ఎమ్మార్పీఎస్ పరిగి మండల ఇన్చార్జ్ రవి మాదిగ.**



**నేటి సాక్షి వికారాబాద్ :** సుప్రీమ్ కోర్టు సీజేఐ జీస్టిస్ గవాయ్ పైన జరిగిన దాడిని తీవ్రంగా కండిస్తూఎవరైతే దాడికి పాల్పడ్డారో వారిని శిక్షించే వరకు పోరాటం ఆపేదేలేదు అని పేర్కొన్నారు.పరిగి మండల ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం లో చలో ఢిల్లీ నవనంబర్ 17నా విజవంతం చేద్దాం. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగా ఆదేశాల మేరకు నవంబర్ 17న చెలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై సుప్రీంకోర్టులో జరిగినటువంటి దాడిని తీవ్రంగా ఖండిస్తూ సిజెఐ జస్టిస్ గవాయి పైన జరిగిన దాడిని ఎవరైతే చేశారో వారిని కఠినంగా శిక్షించాలని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులతో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరిగి మండల ఇన్చార్జి గుట్ట కింది రవికుమార్ మాదిగ విహెచ్పిఎస్ నియోజకవర్గ ఇన్చార్జి సురేష్ మాదిగ సీనియర్ నాయకులు రత్నం మాదిగ ప్రేమ్ మాదిగ మొగులయ్య మాదిగ రాములు సత్యయ్య జంగయ్య బాబు మాదిగా తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెషర్స్ డే లో భాగంగా పెళ్లి...

**పాత్రికేయుల సమావేశంలో వివరణ ఇచ్చిన ప్రిన్సిపల్, నరసింహ**





**నేటి సాక్షి, కొడిమ్యాల నవంబర్ 10 :** సోమవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి (కొండగట్టు)జె. యన్. టి. హెచ్. ఇంజనీరింగ్ కాలేజీలో ఫ్రెషర్స్ డే లో భాగంగా సమాజ అవగాహన కోసం సీనియర్లు జూనియర్ విద్యార్థులు కలిసి పెళ్లిళ్లకు కానీ పండగలకు కానీ పోయి రావడమే తప్ప ఏ మాత్రం అవగాహన లేదని, విద్యార్థులంతా కలిసి తెలంగాణ సాంప్రదాయ పెళ్లి ఎలా ఉంటుందనే ప్రయత్నంలో తోటి ఏ విద్యార్థిని ఇబ్బంది పెట్టకుండా విద్యార్థులు మాత్రమే సరదాగా ఇద్దరు అబ్బాయిలతో పెళ్లి అవగాహన కార్యక్రమం చేసుకున్నారు. అని పాత్రికేయుల సమావేశంలో విద్యార్థులు సీనియర్లు జూనియర్లు కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కూడా మొదటి , రెండవ సంవత్సరం విద్యార్థులు ఇంటరాక్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారని, ఇందులో భాగంగానే కొన్ని కాలక్షేప కార్యక్రమాలు చేయడం జరిగింది, సోషల్ మీడియాలో వచ్చినటువంటి వీడియోను గనక గమనించినట్లయితే విద్యార్థులు ఎక్కడ కూడా ర్యాగింగ్ చేస్తున్నట్లుగా కానీ, వారు బాధతో ఉన్నట్లుగా కానీ కనిపించలేదు. ఇది ఫ్రెషర్స్ డే జరిగే సమయంలో చేసినటువంటి కాలక్షేప కార్యక్రమాలు కాబట్టి, దీనిని ర్యాగింగ్ కు అంటగట్ట వద్దని ప్రిన్సిపల్ కోరడం జరిగింది.అంతకు ముందు మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులతో మాట్లాడినప్పుడు, విద్యార్థులు స్వచ్ఛందంగా, మనస్ఫూర్తిగా ఇంటరాక్షన్లో పల్గొంన్నామని, రెండవ సంవత్సరం విద్యార్థులు రాగింగ్ చేసినట్టుగా గాని, ఒత్తిడి చేసినట్లుగా విద్యార్థులు ఎవరు కంప్లైంట్ చేయలేదని తెలిపారు. భావితరాలకు మార్గదర్శకంగా నిలువాలంటే, సరద కైనా ఇలాంటి ఆక్టివిటీస్ చేయవద్దని విద్యార్థులకు ప్రిన్సిపల్ సూచించ్చి. మంచి ప్రవర్తనతో, క్రమ శిక్షణతో కళాశాల కు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని విద్యార్థులకు తెలియచేశారు.సోషల్ మీడియాలో వచ్చినటు వంటి వాటిని వీడియోలను ప్రిన్సిపాల్ ఖండించ్చి. ఇలాంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా చూస్తామని విద్యార్థులకు తగిన రక్షణ కల్పిస్తామని ప్రిన్సిపల్ నరసింహ, తెలియజేశారు.

# మాజీ సర్పంచ్ సేవారత్న జాతీయ అవార్డుకు ఎంపిక

- **రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం కమ్మెట గ్రామ మాజీ సర్పంచ్ పట్లోళ్ల హనుమంత్ రెడ్డి సేవారత్న జాతీయ అవార్డుకు ఎంపిక....**
- **ప్రజాసేవకు ఫలితం దక్కింది**



**నేటి సాక్షి ప్రతినిధి (సుధాకర్ గౌడ్ )నవంబర్ 10. చేవెళ్ల న్యూస్ :** రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం క క మ్మెట గ్రామ మాజీ సర్పంచ్ పట్లోళ్ల హనుమంత్ రెడ్డి సేవరత్న జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. గ్రామ సర్పంచ్ గా, గ్రామంలో అనేక సేవ, అభివృద్ధి కార్యక్రమాలు చేసినందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నగరంలోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో పట్లోళ్ల హనుమంత్ రెడ్డి అవార్డు ఎంపిక పత్రాన్ని అందు కున్నారు. కాగా డిసెంబర్ నెలలో తిరుపతిలో జరిగే ఆల్ ఆలిండియా బహుజన రైట్స్ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ లో సేవారత్న జాతీయ అవార్డు అందుకుంటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కమ్మెట మాజీ సర్పంచ్ అందేపురం పెంటయ్య టిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్చార్జి "అందెశ్రీ" కి ఘన నివాళులు

# అందెశ్రీ మృతి కళాకారుల లోకానికి తీరనిలోటు



- **అమరవీరుల స్థూపం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ**

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ కళాకారుడు, కవి, రచయిత అందెశ్రీ మృతి కళాకారుల లోకానికి తీరనిలోటని సామాజికవేత్త డా. జాడి రాజు, సామాజికవేత్త ప్రభాకర్, కళాకారుడు కిరణ్ కుమార్, దారం మల్లేష్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్ నాయక్ రామయ్య లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రానికి గీతాంజలి అందించిన గొప్ప నాయకుడు అంటే శ్రీ అని వారి సేవను కొనియాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ ఉధృతంగా కొనసాగడానికి అందెశ్రీ పాటలు ఉద్యమకారులను ఆకట్టుకొని ఉద్యమం వైపు ఆకర్షితుల చేశాయని అన్నారు. అందెశ్రీ ఆశయాలను సాధించాలని పలువురు కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో తన గానం ద్వారా ఉద్యమకారులను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం వైవు నడిపించారని తెలిపారు. అనంతరం అమరవీరుల స్థూపం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామయ్య, కొండల్, మురళి యాదవ్, జయరాజు, వేణు, సత్యనారాయణ, నాగిళ్ళ కొండల్, తదితరులు పాల్గొన్నారు.గోనే కరుణాకర్ రెడ్డి ఎం సురేందర్ గౌడ్ అప్పారెడ్డిగూడెం బాలకృష్ణ వెంకటాపురం ఆంజనేయులు గౌడ్ అచ్చిని రామచంద్రయ్య రావులపల్లి వెంకటేష్ సిహెచ్ సంపత్ కుమార్ గుప్తా బహుజన సాహిత్య అకాండమీ సభ్యులు కడమంచి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ సర్పంచ్ అవార్డుకు ఎంపిక....

**రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం కమ్మెట గ్రామ తాజా మాజీ తలారి తులసిరాజు ఉత్తమ సర్పంచ్ గా అవార్డుకు ఎంపిక....**



**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ముదేలి )నవంబర్ 10. చేవెళ్ల న్యూస్ :** రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం కమ్మెట గ్రామ తాజా మాజీ సర్పంచ్ తలారి తులసి రాజు ఉత్తమ సర్పంచ్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ఎంపిక పత్రాన్ని హైదరాబాదులో అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తలారి తులసి రాజు మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినందుకు ఈ అవార్డు తమకు లభించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అందిపురం పెంటయ్య, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గోనే కరుణాకర్ రెడ్డి, ఏ. సురేందర్ రెడ్డి, ఏ. బాలకృష్ణ, వెంకటాపురం ఆంజనేయులు గౌడ్, అచ్చని రామచంద్రయ్య, రావులపల్లి వెంకటేష్, సిహెచ్. సంపత్ కుమార్, బహుజన సాహిత్య సాహిత్య అకాడమీ రాష్ట్ర అవార్డుల కమిటీ సభ్యులు కడమంచి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కవి డాక్టర్ శ్రీ అందేశ్రీ మరణం పట్ల తీవ్ర సంతాపం

**మాజీ వైస్ ఎంపీపీ న్యాత స్వప్న సుధాకర్**



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపీపీ న్యాత స్వప్న సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి అక్షర యోధుడైన సహిత లోకానికి తీరనిలోటు అన్నారు. జయ జయహే తెలంగాణ జనని జయకేతనం జయంతో ఆయన చిరస్థాయిగా ప్రజల గుండెలపై నిలిచి ఉంటారని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాన-ుభూతి తెలుపుతున్నట్లు తెలిపారు

# తెలుగుదేశం పార్టీలోనే కష్టపడిన కార్యకర్తకు గుర్తింపు


**ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి ,పరిశ్రమల అభివృద్ధి కమిటీ సభ్యులుగా ఎన్ మురళీమోహన్.**



**నేటి సాక్షి తిరుపతి(బాదూరు బాల) రామచంద్రాపురం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య స్థాయి పరిశ్రమల అభివృద్ధి కమిటీ సభ్యులుగా రామచంద్రపురం మండలం కమ్మపల్లికి చెందిన చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం టిడిపి అధికార ప్రతినిధి చిన్న బాబు (మురళీమోహన్) ను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మురళీమోహన్ (చినబాబు) అందించిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నియామకాన్ని చేపట్టిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎన్ మురళీమోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోనే కష్టపడిన కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందన్నడానికి నాకు ఈ పదవి దక్కడమే నిదర్శనం అన్నారు. నాకు ఈ పదవి ఇప్పించినందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి మంత్రి నారా లోకేష్, స్థానిక శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మురళీమోహన్ నియామకం పట్ల మండల కూటమి పార్టీల నాయకులు, పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# వాసంశెట్టి నరసింహయ్యకు నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే

**నేటి సాక్షి పాలేరు , నవంబర్ 10:** కూసుమంచి మండలం పెరికసింగారం గ్రామం



మాజీ సర్పంచ్ వాసంశెట్టి నరసింహయ్య పార్థీవ దేహానికి పాలేరు మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి , సంభానీ చంద్ర శేఖర్ సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. మండల పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య ,మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ , జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న, మాజీ సర్పంచ్ లు బానోత్ కిషన్ నాయక్,రాయవరపు స్వాతి-రమేష్, కుంభం రామ - కిరణ్ రెడ్డి, సోషల్ మీడియా వడ్త్యా బాలకృష్ణ,ఎస్సీ సెల్ గోపే రాము, గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి బాలకృష్ణ,వడ్త్యా సైదులు,బకతట్ల ఉప్పయ్య బులికొండ వెంకన్న, మక్కపల్లి రామకృష్ణ,యాకుబ్ పాషా,నరసయ్య బారి రమేష్,బులికొండ శ్రీకాంత్, రెడ్డిమల్ల సంమంత్ రావు, జగిత్యా నాయక్, వడ్త్యా రాజేష్, ఉదయ్ తదితరులు ఉన్నారు..

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## గంజాయి వ్యతిరేక కమిటీ సమావేశాన్ని జయప్రదం చెయ్యండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 10 :** రేపు మంగళవారం నాడు సిపిఐ కార్యాలయంలో నిర్వహించబోతున్న అఖిల పక్షాల, బస్తి కమిటీ ల సమావేశాన్ని జయప్రదం చెయ్యాల్సిందిగా నేడు జగతగిరిగుట్ట లో గుట్ట ఇన్స్పెక్టర్ వెంకటేష్ ,కార్పొరేటర్ జగన్ ,కాంగ్రెస్ నాయకులు సాయి పంతులకు,జగతగిరిగుట్ట బస్తి పెద్దలకు,మైసమ్మ నగర్ ఏ,బి బ్లాక్ శ్రీనివాస్ నగర్,లెనిన్ నగర్ మక్దుమ్ నగర్ బస్తి పెద్దలకు ఆహ్వాన పత్రిక కరపత్రాన్ని ఇచ్చి సమావేశనికి హాజరు కావాల్సిందిగా కోరడం జరిగింది. ఈ సందర్భంగా అందరు మాట్లాడుతూ మంచి కార్యక్రమామని ఇలాంటి సమావేశాలను నిర్వహించడం శుభపరిణామని కావున అందరం హాజరై సమావేశాన్ని జయప్రదం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, ఏఐటీయూసీ అధ్యక్షులు హరినాథ్,ప్రజానాట్యమండలి బాబు,పార్టీ నాయకులు వెంకటేష్,జంబూ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి 65 దరఖాస్తులు



**నేటి సాక్షి వికారాబాద్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.

సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## "అందెశ్రీ" కి ఘన నివాళులు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి తెలంగాణ కళాకారుడు, కవి, రచయిత అందెశ్రీ మృతి కళాకారుల లోకానికి తీరనిలోటని తెలంగాణ రాష్ట్రానికి గీతాంజలి అందించిన గొప్ప నాయకుడు అంటే శ్రీ అని వారి సేవను కొనియాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ ఉధృతంగా కొనసాగడానికి అందెశ్రీ పాటలు ఉద్యమకారులను ఆకట్టుకొని ఉద్యమం వైపు ఆకర్షితుల చేశాయని అన్నారు. అందెశ్రీ ఆశయాలను సాధించాలని పలువురు కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో తన గానం ద్వారా ఉద్యమకారులను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం వైపు నడిపించారని తెలిపారు. అనంతరం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

## కత్తిపోట్ల కలకలం..!

**తల్లీ-కొడుకులకు తీవ్ర గాయాలు**

**నేటి సాక్షి మహబూబా మహబూబాబా ద్ (భూక్యా రవి) నవంబర్ 10 :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కొమ్ములవంచ గ్రామంలో కత్తిపోట్ల ఘటన కలకలం రేపింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ా అదే గ్రామానికి చెందిన బూరుగండ్ల రవి మరియు పారునంది అర్జున్ మధ్య పాత కక్షల కారణంగా ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో రవి, అర్జున్‌పై కత్తితో దాడి చేశాడు.అర్జున్‌ను పొడుస్తుండగా అడ్డుకోవడానికి వచ్చిన తల్లి సునీతను కూడా రవి కత్తితో చేయి దగ్గర పొడిచాడు.దీంతో తల్లీ%-%కొడుకులు ఇద్దరూ తీవ్ర గాయాలతో నర్సింహులపేట పోలీస్ స్టేషన్‌కు చేరి ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్‌ఐ సురేష్, వెంటనే 108 అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి బాధితులను జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు.గ్రామస్తుల కథనం ప్రకారం, ఈ కత్తిపోట్లకు వ్యక్తిగత పాతకక్షలే ప్రధాన కారణమని చెబుతున్నారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## జర్నలిస్టుల హక్కుల సాధనకు సమిష్టిగా పోరాడుదాం

- టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి -బెజ్జంకి సంపూర్ణ చారి



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జర్నలిస్టుల హక్కుల సాధనకు సమిష్టిగా పోరాడుదామని టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి పిలుపునిచ్చారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల టియుడబ్ల్యూజే ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొని జిల్లాలో జర్నలిస్టుల సమస్యలు ప్రస్తావించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ప్రెస్ అకాడమి ఛైర్మెన్ నూతన అక్రిడేషన్ కార్డుల విధివిధానాలు రూపొందించి ఫైల్ మంత్రి వద్ద పెండింగ్ లో ఉందన్నారు. ఈ నెలాఖరులోగా అక్రిడేషన్ కార్డులను ఇవ్వకపోతే రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు జిల్లాలో ఉద్యమాలు చెపడదామని, ఇందుకు గాను కార్యవర్గ సభ్యులు భారీ సంఖ్యలో జర్నలిస్టులు తరలివచ్చి నిరసన కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలన్నారు. అలాగే నూతన సభ్యత్వాలపై దృషి సారించాలని సూచించారు. కమిటీ ఆమోదం మేరకు వచ్చే నెలలో జర్నలిస్టుల కుటుంబాలకు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని వివరించారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన జాతీయ కౌన్సిల్ సభ్యులు రంగారావు, జిల్లా ఉపాధ్యక్షుడు లోక రమణా రెడ్డిలకు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాల చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, అల్లే రాము, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్ర శేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, కార్యవర్గ సభ్యులు బాశెట్టి హరీష్, మనోజ్, లక్ష్మణ్, లక్ష్మీ నరసయ్య, శ్రీకాంత్, జమీర్ అలీ, శమ్ము తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో.. సర్వర్ డౌన్..



**క్రయ విక్రయ దారులకు ఇబ్బందులు**

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 10 :** కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సర్వర్ డౌన్ , డాక్యుమెంట్ రైటర్లను లోపలికి అనుమతించకపోవడం వల్ల క్రయవిక్రయదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డాక్యుమెంట్లు ఎక్కడ సమర్పించాలి, ఏ కౌంటర్‌లో పనులు జరుగుతాయి అన్న స్పష్టత లేక ప్రజలు అయోమయానికి గురయ్యారు. సాంకేతిక సమస్యల కారణంగా స్లాట్ బుకింగ్ చేసినవారి సమయం ముగిసి, స్లాట్లు రద్దయ్యాయి. దూర ప్రాంతాల నుండి లక్షల రూపాయలు వెచ్చించి, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకుని వచ్చిన వారు తిరిగి వెళ్లే పరిస్థితి ఏర్పడింది. "ప్రతి సారి ఇలా వస్తూ పోతూ మాకు ఆర్థిక భారం, సమయ నష్టం జరుగుతోంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి" అని క్రయవిక్రయదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కార్యాలయంలో సిబ్బంది తక్కువగా ఉండటంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది సంఖ్యను పెంచకుండా ప్రజలను ఇక్కట్లు పడేలా చేస్తున్నారు. డాక్యుమెంట్ రైటర్లకు తిరిగి పని అనుమతులు (లైసెన్స్) ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పార్కింగ్ సదుపాయం లేక కార్యాలయం బయట వాహనాలు నిలిపేస్తే ట్రాఫిక్ పోలీసులు జరిమానాలు విధిస్తున్నారు. రూ.100 పని కోసం వస్తే రూ.1,000 చలానా పడుతోంది. ఇది ప్రజలపై అదనపు భారమని వాపోతున్నారు .క్రయ విక్రయదారుల డిమాండ్లు సర్వర్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి కార్యాలయంలో సిబ్బందిని పెంచాలి డాక్యుమెంట్ రైటర్లకు లైసెన్స్ ఇచ్చిన చో పని సవ్యంగా జరుగుతుంది పార్కింగ్ సదుపాయం అందుబాటులోకి తేవాలి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## నిరూప యోగంగా వైకుంఠ దామం

- ప్రభుత్వము లక్షలు వెచ్చించి నిర్మించిన వైకుంఠ దామం నిరూప యోగంగా మారింది
- సమగ్రమైన విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటాం
- తహసిల్దార్ శ్రీనివాస చారి




**నేటి సాక్షి మెదక్ జిల్లా.కొల్చారం, ( భూమయ్య) :** కొల్చారం మండలంలోని రంగంపేట గ్రామ శివారులోవైకుంఠ దామం నిర్మించడం కోసం ప్రభుత్వం లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసింది. స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతోఆవుసు లోని కుంట లో వైకుంఠ దామం నిర్మించారు. ఈ నిర్మించిన వైకుంఠ దామం వినియోగంలోనికి రాక వృధాగా మారింది. కొద్దిపాటి వర్షానికి నీరు చేరుతుంది. గ్రామంలో సేకరించిన చెత్తను వైకుంఠధామములో డంపు చేయు చున్నారు. ఆవుసులోని కుంట శిఖంలో వైకుంఠధామం నిర్మిస్తుంటే రెవెన్యూ పంచాయతీరాజ్ అధికారులు ఏం చేశారంటూ గ్రామస్తులు అంటున్నారు. శి ఖంలో నిర్మించిన వైకుంఠధామంకు లక్షల రూపాయలతో నిర్మించిన వైకుంఠ దామం నిరుపయోగంగా మారింద ని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని గ్రా మస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

**మండల తాసిల్దార్ శ్రీనివాసచారి వివరణ...**

రంగంపేట గ్రామంలో ఆవుసు లోని కుంట శిఖం లో వైకుంఠధామం నిర్మించారని అందులో గ్రామంలో సేకరించిన చెత్తను వైకుంఠధామం లో డంపు చేయుచున్నారని గ్రామస్తులు కొంతమంది ఆరోపణ చేయడం జరిగిందని తాసిల్దార్ శ్రీనివాసచారి తెలిపారు. సమగ్రమైన విచారణ జరిపించి తగు చర్య తీసుకుంటామని తహసిల్దార్ శ్రీనివాసచారి తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పలాయి శ్రీనివాస్**

**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి నవంబర్ 10 :** నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ,ఏపీఎం సుధాకర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ఐకెపి సెంటర్ సిద్ధంగా ఉందని అన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ రేణుకా దేవి, ఏ డి ఏ వెంకటరెడ్డి, ఎమ్మార్వో ముప్పు కృష్ణ, ఎంపీడీవో శుభనివాస్, ఏవో బన్నా రజిత, నల్లబెల్లి ఎస్సై, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రమేష్, కత్తి కిరణ్, వయనాల అశోక్, చర్ల శివారెడ్డి, మునీందర్, చిట్యాల ఉపేందర్ రెడ్డి, వెంకన్న, అజ్మీర, తిరుపతి, వడ్లూరు రమేష్, కోగుల కుమారస్వామి, కాసం మధు, నల్లగొండ సుధాకర్, గ్రామ రైతులు హమాలీ సభ్యులు మహిళా సంఘం సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.